5633

చందా సం॥ కు రు. 3—0—0. విడిసంచిక రు. 1—0—

సంపుటము 2 | [illegible] | సంచిక 3



ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

(Journal of the Telugu Academy.)

ప్రధానవ్యాసములు.

[illegible]

విషయసూచిక.

ప్రతిబింబములు.

ఆంధ్రసాహిత్య[illegible]యము.

—*ఆంధ్రభారతప్రయోగానుక్రమణిక*—

పరిషత్సభ్యులలో విపులాంధ్రవిజ్ఞానులగు విద్వాంసు లొక్కొక్క[illegible] పర్వముగా నాంధ్రభారతమునందలి ప్రయోగము లన్నియుఁ గరతలామలకముగఁ దెలియునట్లు భారతప్రయోగానుక్రమణిక [illegible] రచింపవలసినట్లు నిర్ణయమయి యా పని జరుగుచున్నది. ఆ యా పర్వములను పండితులు ప్రస్తుతమా పనిఁ జేయుచున్నారు.

—*[illegible]*—

నానా[illegible] [illegible] [illegible] [illegible] ప్రాంతభాషాపదము లన్నియు [illegible] సంగ్రహముగా [illegible] చేర్పఁబడియుండలేదు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] జేయుచున్నారు. [illegible] [illegible] [illegible].

—*[illegible]*—

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]యున్నారు. [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]యుచున్నారు.

—*[illegible]*—

[illegible] [illegible] నామాంతరములు [illegible] యనుగ్రంథ మొకటియు, [illegible] [illegible] [illegible]యు, [illegible] [illegible] [illegible] మొకటియు [illegible] [illegible] [illegible] ముద్రితములు [illegible]రగుచున్నవి.

పరిషత్పత్త్రికా పాఠకోత్తములారా !

2 సంపుటము 2 సంచిక చిట్టచివర నాపద్యములలో


(1) "అష్టభాషలకు" అను సీసములో గీతి తక్కఁ దక్కినది ; శూన్యశతకమునుండి యనువదింపఁబడినదని యెఱుఁగవలయు ననియు,

(2) "స్మయమాన" అను మత్తేభవృత్తములో 3 పాదములో "హయావాలస్థితం బెంచి" అనునది "హృదయాశ్మంతస్థితం బెంచి" యని దిద్దవలయు ననియుఁ బ్రార్థించుచున్నాఁడ.

ఇట్లు విద్వద్విధేయుఁడు
దివాకర్ల తిరుపతిశాస్త్రి,
శతావధాని

శ్రీ.

శ్లేషకవిత్వము.



* శ్లో॥ "వాగర్థా వివ సంపృక్తౌ॥ వాగర్థ ప్రతిపత్తయే
జగతః పితరౌ వందే। పార్వతీపరమేశ్వరౌ"—రఘువంశము.

సారస్వతప్రక్రియ బహువిధంబుల విరాజిల్లుచున్నది. అందులో శ్లేషకవిత్వ మొక్కటి. కవిత్వ మనునది చిత్రకళలలోనిది. చిత్రకళలు హృదయానందైకప్రధానములు. కావుననే కళలను బాశ్చాత్యు లుపయోగకరకళ లనియుఁ (Useful arts) జిత్రకళలనియు (Fine arts) రెండు విధముల విభజించి కవిత్వము నుపయోగకరకళలలోఁ బరిగణింపక చిత్రకళలలోఁ జేర్చియుండిరి. మనవారును గవిత్వమును గళలలో నగ్గడించియుండిరి. మనవారును గావ్యము "సుఖవిశేషకృత్త"ని చెప్పిరి— "కావ్యంరసాదిమద్వాక్యం శ్రుతం సుఖవిశేషకృత్" అని యలంకార సూత్రకారుఁడు వ్రాసియున్నాఁడు.

హృదయ మెప్పుడును సామాన్యవిషయములతోఁ దృప్తినందియుండునది కాదు. ఏదో యొకవైలక్షణ్య మున్నతావును అది సదా కోరుచుండును. "రాముఁడు రావణునిఁ జంపెను" అనువాక్యముకంటె "రాముఁడు రావణుని యమసదనమునకు నతిథినిగాఁ బంపెను." అనువాక్యమును గాంచినప్పుడు హృదయము హెచ్చుగా నంతోషించును. న్యాయముచే విషయమును దెలిసికొనుటకుఁ గావలసినభావము నిచ్చునందర్భములో రెండవవాక్యముకంటె మొదటివాక్యమే సరిగను సులభముగను భావమును స్ఫురింపఁజేయునదియై యున్నది. రెండవవాక్య మన్ననో సులభముగాఁ దక్కువ పదములతోఁ దేలవలసినభావము నెక్కుడుమాటలతోఁ జిక్కుమార్గమునఁ దెలుపునదియై యున్నది. అయినను లోకులు మొదటివాక్యముకంటె రెండవవాక్యమును గనినప్పుడే

---

* ఇందు "పార్వతీపరమేశ్వరౌ" అని యుండుటచేఁ బ్రాజ్ఞులు పార్వతీపరమేశ్వరుల (ఉమామహేశుల) పరముగాను, పార్వతీప, రమేశ్వరుల (శివకేశవుల) పరముగాను రెండర్థములు చేయుచున్నారు. పలువురు వ్యాఖ్యాతలే యిట్లు రెండర్థములు వ్రాసి యున్నారు.

హెచ్చుగా సంతోషింతురు. ఏమన హృదయము సదా వైలక్షణ్యము నభిలషించునది కావుననే. ఆ వైలక్షణ్యమునకే యలంకార మని పేరు. కావుననే బెయిను దొర యిట్లు వ్రాసియున్నారు.

"A figure of speech is a deviation from the plain or ordinary mode of speaking, with a view to greater effect"—Bain.

అలంకారయుక్తము లగువాక్యములే కవిత్వ మనిపించుకొనును గాని కేవల భావసౌష్ఠవమును మాత్ర మిచ్చువాక్యములు కవిత్వము కానేరదని ప్రాచీనులు వచింతురు.

తొల్లి భోజుఁడు కవిత్వము నాదరించువాఁడై దానిం జెప్పువారల బహువిధముల బహూకరించుచు వచ్చుచుండెను. ఆ హేతువుచే నప్పటివారలకెల్లరకును గవిత్వమునం దభిలాష వొడమెను. ఒకనాఁ డనాఘ్రాతకవితాగంధు లిద్దఱు కవిత్వమును జెప్పి భోజుని మెప్పించి తగుపారితోషికము నందనెంచి పద్యలక్షణముం జూచికొని పద్యమును వ్రాయఁ బ్రయత్నించి ప్రయత్నించి కొంతకాలమున కెట్లెట్లో క్రిందికిఁగా నిద్దఱుం గలసి రెండుపాదములను విరచించిరి. ఒకఁడు "భోజనం దేహి రాజేంద్ర" అను పాదముం జేయ రెండవవాఁడు "ఘృతసూప సమన్వితమ్" అని రెండవ పాదముం బూరించె. కావున "భోజనం దేహి రాజేంద్ర। ఘృతసూప సమన్వితమ్" అను రెండుపాదములు తేలినవి. తక్కిన రెండుపాదములును గుదురక వారు శ్రమపడుచుండఁగా దైవవశమునఁ గవికుల సార్వభౌముండగు కాళిదాసుఁ డాకడకు వచ్చి వారిపాల్లం గని కరుణించి, "మాహిషంచ శరచ్చంద్ర చంద్రికాధవళం దధి" అని పూర్తి చేసి తక్కిన రెండుపాదములను వారి కిచ్చెను. ఆ హేతువుచే శ్లోక మీక్రిందిరీతిని బూర్తి యైనది.

"శ్లో॥ భోజనం దేహి రాజేంద్ర ఘృతసూప సమన్వితమ్।
మాహిషంచ శరచ్చంద్ర చంద్రికాధవళం దధి"

ఈ శ్లోకమును బట్టుకొని పోయి వారు రాజునొద్దఁ జదువఁగా విని యానందించి మొదటి రెండుపాదములను విడిచి తక్కిన రెండుపాదములకును నక్షరలక్షలిచ్చెనఁట. ఛందస్సు నాల్గుపాదములందును సరిగ నుండినను భావము నాల్గుపాదములందును సరిగ నుండినను గవిత్వము మాత్రము తుదిరెండుపాదములందు మాత్రమే కలదని దీనిభావము. కావలసిన విషయమును జూచుకొనిన మొదటి రెండుపాదములందునే హెచ్చుగాఁ గలదు. పప్పు నేయి గలభోజన మొసంగు మని మొదటి రెండుపాద

ముల భావము. నేడె చెరుగుగుకాడ నని తక్కిన రెండుపాదముల భావము. వలయు కోరికిని దెలుపుటలో మొదటి రెండుపాదములే మెచ్చుకొనందగినవి. ఏమన:—(1) పప్పు (2) నేయి యుగల (3) భోజనము నిమ్మను భావము వానియందున్నది. తక్కిన రెండుపాదములు నొక్క పెరుగు కొఱకై వినియోగింపఁబడినవి. కాళిదాసుని కవిత్వమే వారికి సాయము కాకుండిన వారు మూఁడవపాదమును పెరుగను నాలుగవ దానియందు స్వామిశిఖండ్లను గోరికొని యుందురేమో. కాళిదాసుఁ డట్లుచేయక యొక్క పెరుగునకై పెద్దవాక్యసంబంధమును జూపియున్నాఁడు. తక్కువమాటలలో నెక్కువ విషయము పట్టి సులభబోధ్యముగా నున్న మొదటి రెండుపాదములును వ్యర్థములై పోయినవి. ఎక్కువమాటలలోఁ దక్కువవిషయమును దాంభికరీతి నొనరించిన వానికి బహూకారము వచ్చినది. దీనివలనఁ దేటతెల్లముగ భావమును దెలుపుటయే కవిత్వముపని కాదనియుఁ జమత్కారముగా భావమును వ్యక్తీకరించుట కవిత్వలక్షణ మనియుఁ దేలుచున్నది. అనఁగా కవిత్వ మలంకారయుక్తమై విలక్షణముగా నుండ వలయును గాని సులభముగా భావమును బోధించుట ప్రధానముగా నుండఁగూడదని తేలుచున్నది. కావుననే ప్రాచీనులు "అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్య" మ్మని చెప్పి యుండిరి. కావ్యలక్షణముం గూర్చి ముచ్చటించు శాస్త్రమునకు "అలంకారశాస్త్ర" మని పేరు వచ్చుటకుఁ గల కారణ మిదియే. "కావ్యం గ్రాహ్య మలంకారాత్" అని వామనుఁడు వ్రాసి యున్నాఁడు.

అట్టి యలంకారములలో శ్లేషయొక్కటి. శ్లేషయనఁగాఁ గూడిక యని యర్థము. ఒక్కచో బహుభావములకూడికయం దిది సాధకము. ఒక్కమాటతో బహ్వర్థములు సాధించునది శ్లేష. ("అనేకార్థ శబ్దవిన్యాసశ్శ్లేషః") కావున నయ్యది పాండిత్యకసాధ్యము. లోకు లప్పటిను జాతిఫత్వమును హెచ్చుగా మెచ్చుకొనుచుందురు. కాన శ్లేషయం దభిరుచి యాదినుండియు నన్నిదేశములందును గలదు. శ్లేష యుక్తిని సూచించు నని పాశ్చాత్య విద్వాంసులును దలంచుచున్నారు. కొన్నియూహల నీ క్రింద నిచ్చుచున్నాఁడను.

" This playing on words may be attributed to many causes or motives as either to an Exuberant activity of mind as in the higher Comedy of Shakespeare generally –" Coleridge.

'In a certain degree, play of words is the appropriate and most natural form of the comic in detail, as also it is unquestionably the most original vehicle of wit"

శ్లేషకవిత్వము.

దీనిం బట్టిచూడ శ్లేషప్రౌఢతను దెల్పునని యన్ని దేశములవారును నంగీ
చి రని గ్రహించుకొనవచ్చును. పైనిఁ జెప్పఁబడిన రీతిగ నిది ప్రౌఢులందు సహ
ఁగఁ బుట్టినదియై యున్నది.

కాలాదికము.

ఇఁకలోకు లెంతకాలమునుండి దీనిని వాడుచున్నారో కనుఁగొందము. లోక
ం గల వాఙ్మయములో వేదములు మిక్కిలి పురాతనములు. అట్టి వేదములందు
యర్థశ్లేషలును శబ్దశ్లేషలును గూడఁ గాన్పించు చున్నవి.

వేదములందర్థశ్లేషకుదాహరణము.

"శ్లో. కోహగ్గ్స్యా మిత్యబ్రవీత్ ఏతత్ ప్రదాయేతి।
ఏతత్ స్యా ఇత్యబ్రవీత్ యదేతద్బ్రవీషీతి॥"

ఇది బ్రహ్మకును నింద్రునకును జరిగిన సంవాదము. ఇందు "కః" అను శబ్దము
ంపఁబడినది. "కః" అన "ఎవఁడు" అని యొక యర్థము. బ్రహ్మ యని యొక
యర్థము. (మారుతే, వేధసి, బ్రధ్నే, పుంసి కః అని నిఘంటువు.)

ఇంద్రుఁడు బ్రహ్మను తనకు సర్వాధికారముల నొసంగవలసిన దని కోరు
ఁగా వారల కిద్దఱకును నీప్రసంగము జరిగినది.

"కోహగ్గ్స్యామిత్యబ్రవీత్। ఏతత్ ప్రదాయేతి॥"

ఈవాక్యములు బ్రహ్మభావముం దెలుపునవి. ఇది నీకిచ్చి నేనేమి కావలసినది?
దీని భావము.

"ఏతత్ స్యా ఇత్యబ్రవీత్। యదేతద్బ్రవీషీతి॥"

ఇవి యింద్రుని భావముం దెల్పునవి. "నీవేది పలికితివో యదియే కావల
'దని దీనిభావము. బ్రహ్మ కశబ్దవాచ్యుఁడు గాన "కోహగ్గ్స్యా" మని బ్రహ్మ
కఁగా నింద్రుఁడు "కః"యే కావలసిన దని చమత్కరించినాఁడు. ఇది యర్థశ్లేష.

వేదములందు శబ్దశ్లేషకుదాహరణము.

"తేషాం త్వయాసనేనప్రశ్వసితవ్యమ్" అని వేదము ఘోషించుచున్నది.
ఏ రెండర్థములు కలవు. తేషాం త్వయాసనే, నప్రశ్వసితవ్యమ్మనునది యొక్కటి.
తేషాం త్వయాసనేన, ప్రశ్వసితవ్యమ్మనునది యొక్కటి.

సూత్రములందు.

వేదకాలము తరువాతిది సూత్రకాలము. సూత్రకాలములందును శ్లేషలు కలవు.

వ్యాకరణసూత్రములలో.

"విప్రతిషేధేపరం కార్య"మ్మని యొకపాణినీయసూత్రము కలదు. దీనికి (1) "విప్రతిషేధే, పరం కార్య"మ్మనియు (2) "విప్రతిషేధే అపరం కార్య"మ్మనియు రెండర్థములు మహాభాష్యమునందే కాన్పించుచున్నవి.

పురాణేతిహాసములందు.

సూత్రములతరువాతివి పురాణేతిహాసములు. వీనియందును శ్లేషలు కలవు.

ఆదికావ్యమగు రామాయణమున.

"శ్లో. మానిషాద ప్రతిష్ఠాంత్వమగమశ్శాశ్వతీస్సమాః ।
యత్ క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్॥" 1

"శ్లో. రామం దశరథం విద్ధి మాంవిద్ధి జనకాత్మజాం ।
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథా సుఖమ్"॥ 2

మున్నగు శ్లోకములకుఁ బండితు లనేకార్థములను దెలుపుచుందురు. కొందఱవి కవితలంచినవి కావన సాహసింపవచ్చును. కాని కవి యుద్దేశపూర్వకముగ శ్లేషను వాడినాఁ డని చెప్పందగిన తావులును గలవు. ఒక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

"శ్లో. స్మృత్వా వియోగజం దుఃఖం త్యజన్నేహం ప్రియేజనే ।
అతిస్నేహపరిష్వంగా ద్వర్తి రార్ద్రాపి దహ్యతే॥"

ఇందు "స్నేహ" శబ్దము శ్లేషింపఁబడెనది. స్నేహమనఁ జము రనియుఁ జెలిమి యనియు రెండర్థములు కలవు. రెండిట నీపద మిచ్చటఁ గవిచే వాడఁబడినది.

శాస్త్రములందు.

శాస్త్రములందును శ్లేషలు గలవు. వైద్యశాస్త్రమగు రోలంబరాజీయము నుండి యీక్రింది శ్లోకము నుదాహరించుచున్నాఁడను.

---

(1) నిషాద = బోయవాఁడా, యత్ = ఏకారణముచేత, కామమోహితమ్ = కామక్రీడ యందుఁగల, క్రౌంచమిథునాత్ = క్రౌంచపక్షులజోటినుండి, ఏకం = మగపిట్టను, అవధీః = చంపితివో, (ఆకారణమున) శాశ్వతీస్సమాః = చాలవత్సరములు, ప్రతిష్ఠాం = ఉనికిని, త్వం = నీవు, మాగమః = పొందకుము, అని యొకయర్థము. (2) మానిషాద = లక్ష్మిని ధరించినవాఁడా, అనఁగా రామా, యత్ = ఏకారణముచేత, కామమోహితం = కామియైయుండు, క్రౌంచమిథునాదేకం = రాక్షసదంపతులలో మగవానిని, అనఁగా రావణుని, అవధీః = చంపితివో (ఆకారణముచేత) త్వం = నీవు, శాశ్వతీస్సమాః = బహువత్సరములు, ప్రతిష్ఠామగమః = ప్రతిష్ఠను బొందుమా. అని రెండవ యర్థము.

(2) రామం దశరథంవిద్ధి = రాముని దశరథునిఁగా భావించుమో మ్మని యొకయర్థము. దశరథుఁడు చనిపోయినవాఁడుగా నెంచుమో మ్మని యొకయర్థము. ఈయర్థము లంతటను వ్రాయఁబడియె యున్నవి కావున నిచట విడువఁబడినవి.

"శ్లో॥ నఖముఖ లాలనసుఖదా సామానామా నితంబవిస్తారా।
స్నేహకనకరసగంధైః గచ్ఛతి పూర్వాపరావశం యాతి॥"

సామ యన గజ్జి. ఇందుఁ బామ వామతో ననఁగా స్త్రీతోఁ బోల్పఁబడినది. గ్రంథకర్త సామను సరసముగా స్త్రీతోఁ బోల్చుచు నిందు నారోగలక్షణములను నది నివారించుమార్గమును గూడఁ దెల్పియున్నాఁడు. ఎట్లన:—

సామయు వామయు నఖముఖలాలన సుఖదలు. నఖముఖలాలనమున ననఁగాఁ గొనగోళ్లతో గోఁకికొనిన సుఖమిచ్చునది సామ. నఖలాలన ముఖలాలనాదులచేత ననఁగా నఖక్షతాదులచేత సుఖము నిచ్చునది వామ [స్త్రీ]. ఉభయులు నితంబవిస్తారలు. (నితంబములయందు విస్తరించునది సామ, విస్తారము లగునితంబములు కలది వామ.) స్నేహ, కనక, రస, గంధములు (చమురు, ఉమ్మెత్త, పాదరసము, గంధకము) వీనిచేఁ బామ పోవును (గచ్ఛతి). వామ యీస్నేహ, కనక, రస, గంధములచేతనే (చెలిమి, బంగారు, రసములు గంధములు మున్నగువానిచే) వశ మగును (వశంయాతి.)

కావ్యములందు.

వేదాదులందె శ్లేష లున్నపుడు కావ్యములం దవి యుండునా యను సందేహముతోనే యవసరము లేదు. అయినను దాని వ్యాప్తి యెంతవఱకుఁ గలదో తెలుపుట ప్రస్తుతము మనకని గాన మిక్కిలి పౌఢులగు మహాకవులు వ్రాసిన కావ్యరత్నములనుండి కొన్నియుదాహరణములఁ దీసికొందము.

కాళిదాసుకవితలో.

హిందూదేశపు షేక్సుపియరగు కాళిదాసు కవిత్వములోను శ్లేషలు కలవు. రఘు వంశమునుండి యొక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

"శ్లో॥ నిర్విష్ట విషయస్నేహస్స దశాంత ముపేయివాన్।
ఆసీదాసన్న నిర్వాణః ప్రదీపార్చిరివోషసి॥"

ఇది దశరథుని నిర్వాణమును వర్ణించుశ్లోకము. ప్రాతఃకాలమున నాఱిపోవ దీపమువలెనే దశరథుఁడు దశాంతమునందె నని దీనిభావము. ఇందు దీపపరముగా నొకయర్థమును దశరథపరముగా నొకయర్థమును గలవు. ఎట్లన:—

అన్నిదశలు ననుభవించిన దశరథుఁడును నిర్విష్టవిషయస్నేహుఁడే. ప్రాతఃకాలమువఱకును వెలింగి యాఱిపోవుదీపమును నిర్విష్ట విషయస్నేహము కలదియే.

ఈవాక్యమున కనుభవింపఁబడినవిషయానురాగము గలవాఁడని దశరథపర మగు నర్థము. విషయ మన మూఁకు డను నర్థమును గలదు. స్నేహశబ్దార్థము లిదివఱకే వ్రాయఁబడి యున్నవి. అనుభవింపఁబడిన యనఁగాఁ బీల్చివేయఁబడిన మూఁకుడు లోని చమురు కలది యని దీపపర మగునర్థము. "దశాంత ముపేయివాన్" అనఁగా బాల్య యౌవన వార్ధకాది దశల యంతమును బొందె నని దశరథపర మగునర్థము. దశ యన వత్తి యను నర్థము గలదు, గాన వత్తియొక్క యంతముం బొందిన దని దీపపర మగునర్థము. "ఆసన్ననిర్వాణః" అనఁగా సమీపించిన ముక్తిగలవాఁ డని దశరథపర మగునర్థము. నిర్వాణశబ్దమునకు దీపము నిప్పులోనగునవి చల్లాఱిపోవుట యనునర్థమును గలదు గాన, జల్లాఱిపోవుట సమీపమునఁ గలది యని దీపపర మగు నర్థము. ఇటీవలి కావ్యములందు శ్లేషలు మెండుగాఁ గలవు.

నాటకములందు.

కావ్యములలో నాటకములు రమ్యములును బ్రౌఢములునై యున్నవి. ఇట్టి నాటకములందుఁగూడ శ్లేషలు కాన్పించుచున్నవి. కవిరాజశేఖరుఁ డగు కాళిదాసుని కవితనుండి యొక యుదాహరణము నిచ్చుచున్నాఁడను. విక్రమోర్వశీయమునుండి,

శ్లో॥ "సర్వక్షితిభృతాంనాథ దృష్టా సర్వాంగసుందరీ।
రామా రమ్యేవనాంతేస్మిన్ మయావిరహితాత్వయా॥"

ఇది తప్పిపోయిన యూర్వశిని బురూరవుఁడు వెదకు సందర్భములోనిది. ఈమెను వెదకి వెదకి విరహముచే వివేకము చెడి యెదుటఁ గాన్పించిన పర్వతముం గని నీవూర్వశిం గంటివా యని ప్రశ్నింపఁ జొచ్చె. ఇవి పర్వతముకడఁ బలికిన పలుకులు గాన మరలనాపలుకులే ప్రతిధ్వని యిచ్చె. ఆప్రతిధ్వనిని బర్వతము తనకిచ్చిన సమాధానముగాఁబురూరవుఁ డెంచుకొనియె. కానఁ బ్రశ్నపరముగా నొకయర్థమును సమాధానపరముగా నొకయర్థమును నిందుఁ గలవు. ఎట్లన:—

సర్వక్షితిభృతాంనాథ=పర్వతరాజమా. (క్షితిభృత్తనఁ బర్వతము) మయా విరహితా=నాచే నెడఁబాటునందిన, సర్వాంగసుందరీ=సమస్తాంగములయందును సౌందర్యముగల, రామా=కాంత, రమ్యే=మనోహరమగు, అస్మిన్ వనాంతే=ఈవనమధ్యమందు, త్వయా=నీచేతను, దృష్టా (కిం)=చూడఁబడినదా? అని ప్రశ్న. ఇదియే ప్రతిధ్వనిలో సమాధానమైనది. ఎట్లన=సర్వక్షితిభృతాంనాథ=సమస్త ప్రభుతల్లజుఁడా (ఇట క్షితిభృత్తనరాజు) త్వయావిరహితా=నీచే నెడఁబాయఁబడిన, సర్వాంగసుం

దరీరామా=సమస్తావయవ సౌందర్యముగల కాంత, రమ్యా=మనోహరమగు, అస్మిన్ వనాంతే=ఈ వనమధ్యమందు, మయా=నాచేతను, దృష్టా=చూడఁబడినది.

"తత్రైవ ప్రతిశబ్దం కరోతి (సహర్షం) కథం యథాక్రమం దృష్టేత్యాహ" అని గ్రంథమునందున్న వాక్యములంబట్టి కవి శ్లేషింప నెంచినట్లు స్పష్ట మగుచున్నది.

బహునాటకములందు శ్లేషలు మెండుగాఁ గాన్పించుచున్నవి.

ప్రాస్తావిక గ్రంథములందు.

నీతులు మున్నగువానిని బోధించు ప్రాస్తావిక గ్రంథములందుఁ గూడ శ్లేషలు మెండుగా శోభిల్లుచున్నవి. శివరాజ నీయమునుండి యొక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

"శ్లో. దుష్టభృత్యో దుపానచ్చ ప్రాప్తోపి స్నేహసత్క్రియామ్ ।
స్వామినః పదభంగాయ స్వకాఠిన్యేన కల్పతే"

దుష్టభృత్యుఁడును దుష్టోపానహమును (చెప్పులు) స్నేహసత్క్రియ కలిగినప్పటికి స్వకాఠిన్యముచేఁ దమ్ము నవలంబించిన వానికిఁ బదభంగము కలిగించును. అని దీని భావము. స్నేహసత్క్రియ యనఁ జనవుతోఁగూడిన సత్కారము, అని భృత్యపరమగునర్థము. చమురు పెట్టఁబడుట యని చెప్పుల పరమగునర్థము. పదభంగమన స్థానభంగమని భృత్యపర మగునర్థము. పాదములహాని యని చెప్పుల పరమగునర్థము.

సర్వశ్లేష.

శ్లేషగల కావ్యములు పుట్టుటయేగాక కావ్యమునం దంతటను శ్లేషప్రధానముగాఁ గల గ్రంథములుకూడఁ బుట్టినవి. రాఘవ పాండవీయము, రాఘవ నైషధీయము మున్నగునవి యుదాహరణములు.

అదిగాక యనులోమ విలోమకావ్యములు కూడఁ బుట్టి యున్నవి. వీనియందుఁ బద్య మొకపెడనుండి చదివిన నొక యర్థమును నింక నొక పెడనుండి చదివిన నొక యర్థమును గలుగుచుండును. రామకృష్ణ విలోమకావ్యము, హరిశ్చంద్ర నలోపాఖ్యానము మున్నగునవి యుదాహరణములు. ఇట్టి చమత్కృతులు పాశ్చాత్యులందును గలవు. వానిని వారు అనగ్రామ్సు(Anagrams) అందురు.

ఈ విధముగా గీర్వాణ వాణియందు శ్లేషకవిత్వము బీజాంకురన్యాయముగాఁ బెరిఁగినది. వేదకాలమునఁ గతిపయపదములందు మాత్రమే ప్రకాశించి సూత్రకాల

మున వాక్యములలోనికిం దిగి పురాణకాలమున శ్లోకముల వ్యాపించి కావ్యకాలమున మొదటఁ గొన్ని ఘట్టముల నలమికొని పిమ్మట గ్రంథములనే లోఁగొనినది. తుదకు ద్వ్యర్థులుఁ దర్థ్యర్థులుఁ జతురర్థులు వ్యాపించినవి.

ఆంధ్రవాఙ్మయమున.

ఇఁక నాంధ్రవాఙ్మయమును విమర్శింతము. తెలుంగనునది కవిశిఖామణియగు మాదయ్యగారి మల్లన చెప్పినట్లుగా "సరసనసంస్కృత పుష్పగుచ్ఛప్రభూత మగు నెత్తావి," కావునఁ బైదాని రీతినే యిదియు నున్నది. అందు వేదము మొదటిదైన నిందుఁ బంచమవేదము మొదటిది. ఈపంచమ వేదమునందు వాగనుశాసనుఁడును శ్లేషను గౌరవించి యున్నాఁడు. ఒక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

"వ. కరిమకరనికరకరాఘాత జాతవాతోద్ధూత తుంగతరంగాగ్రసముచ్ఛలజ్జలకణాసారచ్ఛటాచ్ఛాదితగగనతలం బైనదాని నుద్యానవనంబునుం బోలె బహువిద్రుమలతాలంకృతం బైనదాని నాటకప్రయోగంబునుం బోలె ఘనరసపాత్ర శోభిత రంగరమ్యంబైనదాని గానంబునుంబోలె నహీమకరభరితంబైనదాని మఱియు."

తిక్కన కవిత్వములో.

"వ. చని వివేకరహితు హృదయంబునుంబోలె దమోదూషితంబును, విదగ్ధవనితాప్రేమంబునుంబోలె దుర్నిరూపంబును, ఘోరాటవీభాగంబునుంబోలె నిర్మనుష్యంబును, గుపురుషలక్ష్మీవిలాసంబునుంబోలె ననుపయోగ్యంబును, ననభ్యస్తశాస్త్రంబునుంబోలె దుర్గమంబును, స్వప్నలబ్ధపదార్థంబునుంబోలె నదృష్టిగోచరంబును, విషముకావ్యంబునుంబోలె నస్పష్టాలంకారంబును, బాలిశురాజ్యంబునుంబోలె జారచోరహృద్యంబును నైన యానర్తనాగారంబు ముఖభాగస్థలంబు సేరి"— విరాటపర్వము.

తెలుఁగు కావ్యము లన్నియుఁ జాలభాగము శ్లేషలతో నిండియున్నవి. మిక్కిలి ప్రౌఢులగు నాచనసోముఁడు, శ్రీనాథుఁడు, రామరాజభూషణుఁడు, పింగళి సూరన, పెద్దన మున్నగువారు విశేషముగా శ్లేషకవిత్వము చెప్పియుండిరి. సూరనాది ప్రౌఢకవులు శ్లేషను గౌరవించుట యన సామాన్యముగాఁ జూడఁ దగినది కాదు. సరసకవివరుఁడగు సూరన శ్లేషకు మిక్కిలి ప్రసిద్ధి కెక్కినాఁడు.

ఇంతయేల. ఇది సంస్కృతమున నెట్లభివృద్ధిఁ జెందినదో యట్లె యిందును గ్రమక్రమాభివృద్ధి నందినది. ఇందును శ్లేష విశేషముగాఁ గల కావ్యములు (వసుచరి

(త్రాదులు), ద్వ్యర్థికావ్యములు (హరిశ్చంద్రనలోపాఖ్యానము, రాఘవపాండవీయము మున్నగునవి), త్ర్యర్థికావ్యములు (రాఘవయాదవపాండవీయము), చతురర్థికావ్యములు (నలయాదవరాఘవపాండవీయము) బయలువెడలినవి. అనులోమవిలోమ కావ్యములు మాత్రము పుట్టలేదు. అది యొక్క సంస్కృతభాషకే సాధ్యముకాని యితరభాషకు సాధ్యము కాదు. కావ్యము నంతను ననులోమ విలోమ పద్ధతిమీఁద వ్రాయలేకపోయినను గొందఱు కవులు కొన్నిపద్దెములను విరచించి యున్నారు.

శుద్ధాంధ్రంబున.

శుద్ధాంధ్రంబుననుఁ శ్లేషచేఁ బ్రాయికముగా నలంకరింపఁ బడిన కావ్యములు గలవు. రసికజనమనోరంజనాదు లుదాహరణములు. ద్వ్యర్థికావ్యములును బుట్టినవి. ధర్మన్న వ్రాసిన హరిశ్చంద్ర నలోపాఖ్యానము.

ఇంగ్లీషులో.

ఇంక మనకుఁ బ్రస్తుతము రాజభాషయై యున్న యింగ్లీషుంగూర్చి ముచ్చటించుకొందము. ఇంగ్లీషునందును నొకశబ్దముచే రెండర్థములు తెలుపుట కలదు. అట్టి తెలుపుటలను మనకవులవలెనె యింగ్లీషు కవులును నలంకారములలోఁ జేర్చి యుంచిరి. వారి యలంకారములలో "పారనుమేషియా" "పన్" అనునవి యొకవిధముగా శ్లేషాలంకారములై యున్నవి. ఇవి శ్లేషాభాసములు. మనలో నున్నరీతిశ్లేష వారిలో లేదు. ఏరీతిది కలదో దానిని గూర్చియే ముచ్చటించుకొందము. మనలో వేదమునందువలెనే పాశ్చాత్యులభాషలలో మొదట బైబిలుభాషలో శ్లేష కాన్పించుచున్నది. ఈవిషయమై సెంచరీ డిక్షనరిలో నిట్లు వ్రాయఁబడి యున్నది:—

"It is very common in the original languages of the Bible especially in the old testament."

దీనిని మిల్టను లోనుగాఁగల కవులెల్లరు వాడియుండిరి. పాశ్చాత్యకాళిదాసుండగు షేక్సుపియరు మహాకవి కవిత్వ మంతయు శ్లేషతో నిండి యున్నది. ఈతఁడు తననాటకములలో శ్లేషను హెచ్చుగా వాడియున్నాఁడు. సంతోషముతో ముగియు నాటకములందును దుఃఖముతో ముగియు నాటకములందును గూడ శ్లేషను వాడియున్నాఁడు. పూర్వ కవులెల్ల దీనినిఁ దఱుచుగా వాడిరి. ఈవిషయమై బెయిను దొరవారు తమ యలంకార శాస్త్రమున నిట్లు వ్రాసి యుండిరి:—

" But in our old literature it was quite common. In shakspearian, it was abundant in tragic as well as in comic writing and even Milton occasitionally uses it."

(కాని మనపూర్వగ్రంథములలో నిది సర్వసాధారణమై యున్నది. షేక్సు పియర్ గ్రంథములలో నిది సంతోషములో మఱియు గ్రంథములందును విచార ములో మఱియు గ్రంథములందును గూడ విస్తారముగా నున్నయది. మిల్టనుగూడ దీని నక్కడక్కడ వాడియున్నాఁడు.)

పశ్చిమదేశములం దీశ్లేషాలంకారాభాసము (Pun) అరిస్టోటలు కాలము నుండియు వ్యాప్తిలోనున్నట్లు "అడ్డిసన్" అనునతఁడు వ్రాసియున్నాఁడు. అరిస్టో టలు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 384-322లో నుండెడివాఁడు. గొప్ప విద్వాంసుఁడు. ఈవిషయమై నేషనల్ ఎన్సైక్లోపిడియా (National Encyclopedia) లో నిట్లు వ్రాయఁబడియున్నది:—

" A sketch of the history of puns has been given by Addison in the paper above referred to, inwhich he traces the existance of the practice from the time of Aristotle downward."

పరికించి చూడ అరిస్టోటలు కాలముకంటె ముందె పశ్చిమదేశమున శ్లేషకలదని తెలియవచ్చెడిని. ఆధునికులలో లోకోక్తులు మున్నగువానియందుఁ గూడ నింగ్లీషు వారు తఱచుగా శ్లేషనుపయోగింతురు. కాందోషముపట్టిన యొక యప్పులంగార్చి తన యప్పులవానితో నెుదిరి ఇట్లు పలికెనఁట:—

" It is not my interest to pay the principal. Nor is it my principle to pay the interest.

Interest (ఇంటరెస్టు) అనుపదమునకు వడ్డి యనియు, లాభమనియు రెండర్థ ములు కలవు. Principle (ప్రిన్సిపిల్) అనుపదము ధర్మసూత్రము. దానినే యించుక మార్చి Principal అనిన మూలధనమర్థమగును. ఈ రెండుపదములును నిందుశ్లేషింపఁ బడినవి. (మూలధనమిచ్చిన నాకు లాభములేదు. వడ్డినిచ్చుట నాపనికాదు. అని దీని భావము.)

ఒక మనుజుఁ డెంతకాలము జీవించు ననఁగా " It depends upon the liver" అని సమాధాన మీయఁబడెనఁట. ఇట Liver అనుపదమునకు రెండర్థములు కలవు. దీనికిఁ బిత్తకోశమనియు జీవించువాఁడనియు రెండర్థములు కలవు. కావున మనుజుఁ

డెంతకాలము జీవించునన నయ్యెది "లివరు" ననుసరించియుండుసన, జీవించువాని జీవనపద్ధతి ననుసరించి యుండునని యొక యర్థమును, బిత్తకోశము ననుసరించి యనఁగా శరీరప్రకృతి ననుసరించి యుండునని యొక యర్థమును గలుగుచున్నవి.

గోల్డుస్మిత్తు అను నింగ్లీషు కవి సభలో మాటలాడుటకు జంకుచుండెడువాఁడు. ఈతఁ డొక్కనాఁడు సభలో మాటలాడఁబోయి "I conceive, I conceive, I conceive" (ఐ కన్సీవు, ఐ కన్సీవు, ఐ కన్సీవు) అని మూఁడు మాటలు పలికి తుదకు నేమియుఁ దోఁపక యూరకుండెనఁట. అప్పుడు సమీపమున నున్న జాన్సనను కవి He conceived thrice but brought forth nothing" అనియెనఁట. ఇటఁ గన్సీవు (Concsive) అను పదము శ్లేషింపఁబడినది. కన్సీవన నాలోచించుట యనియుఁ గడుపుతో నుండుట యనియు రెండర్థములు కలవు. అట్లే "బ్రింగుఫోర్తు" అనఁగాఁ బిల్లను గనుట యనియుఁ గలిగించుట యనియు రెండర్థములు కలవు. ఇంగ్లీషు వారికి శ్లేషయందుఁగల యభిరుచిని దెల్పుట కిట్టి యుదాహరణములు వేనవేలు కలవు.

దీనినంతను బట్టి చూచిన శ్లేష యనాదిగా సర్వదేశములందును శ్లాఘింపఁబడుచున్న దనియు సారస్వతప్రక్రియలో నిది యొకటి యనియు దీని నభ్యాసము చేయుటకు పలనుగా దనియు బుద్ధిగలవారి కంటికిని దోఁపకపోదని తలంచెదను.

హుడ్డు దొర వ్రాసిన పద్యములు, థియోడోర్ హుకు వ్రాసినసవలలు మున్నగు గ్రంథములం దిది లెస్సగాఁ గలదు. బర్చి (Birch) అను నతఁడు శ్లేషను గూర్చి మంచివ్యాసము వ్రాసియున్నాఁడు. బర్చిదొర వ్యాసము చాల వివేకయుక్తముగ నున్నదని నేషనల్ ఎన్సైక్లోపీడియాలో నిట్లు వ్రాయఁబడి యున్నది:—

"We may also refer to another very clever paper in the "Guardian" (No. 36) attributed to a writer of the name Birch which contains what is called "A modest apology for punning."

ఇతరభాషలయందు.

ఇతరభాషలందును శ్లేష యలంకారముగాఁ బ్రకాశించుచున్నయది. అఱవమునందును సంస్కృతమునందు నాంధ్రమునందు వలెనె శ్లేషకావ్యములు గలవు. (నము ద్రవిలాసాదు లిందు కుదాహరణములు). మహారాష్ట్రాదులు నిట్టివియే. లాటిను, గ్రీకు మున్నగు భాషలయందుఁ గూడ శ్లేష విశేషముగ శోభించుచున్నదఁట. ఈవిషయమై అడీసను దొర తనవ్యాసములో నిట్లు వ్రాసినాఁడు:—

"Aristotle in the Eleventh chapter of his Book of Rhetoric describes two or three kinds of Puns, which he calls Paragrams, among the Beauties of good writing and produces instances of them out of some of the greatest Authors in the Greek Tongue. Cicero has sprinkled several of his works with Puns."

తురుష్కభాషయందుఁ గూడ నిది యెన్నఁగాఁ గల దని వినవచ్చుచున్నది.

దీనిం బట్టి చూడ శ్లేషాభాసములు గ్రీకుభాషలో అరిస్టాటిలు కాలమునకుఁ బూర్వమునుండియుఁ గలవని తెలియవచ్చుచున్నది.

దీనిఁగూర్చి యిటీవలఁ గలుగుచున్నయనాదరము.

పూర్వు లెవ్వరును దీని ననాదరభావముతోఁ జూచియుండలేదు. సంస్కృతకవులు తాము శ్లేషయందు చక్రవర్తుల మని గర్వముతోఁ జెప్పుకొనిరి. అలంకారశాస్త్రకారు లెల్లరును శ్లేష నొక గుణముగను నలంకారముగను వర్ణించిరి. శ్లేషచే నుజ్జీవింపఁబడిన వసుచరిత్రము ననుసరింపని తెనుఁగుకవు లిప్పటికిని లేరని చెప్పవచ్చును. నూతన విద్యనేర్చి తన్మార్గము నవలంబింప నభిలాషను బొందు నాధునికులుకూడ వసుచరిత్రశ్లేషను బూర్తిగా ననుకరించుచున్నారు. ఇందుకు రసికజనమనోరంజన ముదాహరణము. ఇయ్యది వసుచరిత్రము యొక్క వికారమే కాని మఱియొకటి కాదు. "పింగళి సూరన కవివరు శ్లేష...నీకె కలదా" అని కవులు శ్లేష నొక్క విశేషముగా వ్రాసికొనిరి. కవులుగాని కావ్యములుగాని శ్లేషను నిందించుట లేదు. ఇది పూర్వులపద్ధతి.

ఆధునికులలోఁ గొందఱు శ్లేషపై నకారణవైరమును బూనుచున్నారు. నూతనవిద్యాలేశమంటిన వారికిఁ గొందఱకిటీవల శ్లేషయందు నరుచి కలుగుచున్నది. అది శ్లేషయొక్క దోషము కాదు. ఇప్పటి పాశ్చాత్యులు కొందఱు శ్లేషయం దనాదరభావము కలవారై యుండుటచే మనవారికిని ననాదరభావము కలుగుచున్నది. అంతకంటెఁ గారణము వేఱొండు లేదు. పాశ్చాత్యుల కిటీవల దీనియం దరుచి కలిగిన దని సెంచరీ డిక్షనరీలో నిట్లు చెప్పఁబడి యున్నది:—

"Modern taste excludes puns from serious writing and speaking"

(ఘనభావ ప్రకటనార్థమై వ్రాయు వ్రాఁతల నుండియుఁ బలుకు పలుకుల నుండియు శ్లేషను దప్పించుట కిప్పటివారి కభిరుచి కలదు.)

సిడ్నీస్మిత్తుకూడ శ్లేషను నిరసించియున్నాఁడు. అడిసనుకూడ నట్లే చేసినాఁడు.

పాశ్చాత్యులకుఁ గల యిట్టియూహను బుచ్చుకొని మనవారును గొందఱిప్పు డిప్పుడు శ్లేషపై ధ్వజమెత్తుచున్నారు. కాని పాశ్చాత్యుల కట్టిభావము కలుగుటకుఁ గలకారణ మేమో యది యాలోచించుకొనరైరి. ఇది కడుశోచనీయము.

పాశ్చాత్యులు నిరసించుటకుఁ గలకారణము.

ఒక్కొక్క భాషయందొక విషయమున నున్నసౌష్ఠవము వేఱొక దానియం దుండదు. సమాసఘటనమునకు సంస్కృత మక్కఱకు వచ్చినట్లు మఱే యేయితర భాషయును నక్కఱకురాదు. గానమునకుఁ దెనుఁగు ముఖ్యము. మాటలాడుటకు హిందీసొంపుగ నుండును. అట్లె సంస్కృతమున శ్లేష వచ్చినట్లుగ నితర భాషల యందురాదు. ఇంగ్లీషున బొత్తిగారాదు. ఏమన:—(1) ఆభాషయందు నానార్థములు గలపదములు మిక్కిలి తక్కువ. కానవారి శ్లేషలు చాలభాగము సరియైనవి కావు. "సన్" అను నుచ్చారణము గల పదమును వారు శ్లేషింతురు. ఆశ్లేష పుత్త్రుఁడనియు సూర్యుఁ డనియు నర్థము వచ్చుటకై వాడెదరు గాని పుత్త్రుఁ డన్నప్పు డాపదమునందున్న వర్ణక్రమము వేఱు (Son). సూర్యుఁ డన్నపుడు వేఱు (Sun). కావున విమర్శించి చూచిన శ్లేషయుండనేరదు. జీవుఁడు, చెప్పులట్టయును నర్థద్వయమునకై "సోల్" అను పదమును వాడుదురుగాని జీవుఁ డన్నప్పుడున్న (Soul) వర్ణక్రమము చెప్పట్ట (Sole) యున్నప్పుడు లేదు. ఇట్టి వనేకములు కలవు. వారు ధ్వనిని మాత్రమే ప్రధానము చేసికొని శ్లేషింతురు. మనభాషలం దట్లు కాదు. నానార్థములు గలపదము లనేకము లున్నవి. కాన శ్లేష మనభాషలలో శోభించినట్లు వారిభాషలలో శోభింపదు. (2) మఱియు మనభాషలందుఁ బదమునకును బదమునకును సంధియుండుటచే జక్కని శ్లేషలు కుదురును (మంజులాస్యలనినట్లు). ఇంగ్లీషునందు సంధిలేకుండుటచే నిట్టిశ్లేషలు పుట్టవు. (3) మనభాషలలో సమాసములు కలవు. అందుమూలముగాఁ జక్కని శ్లేషలు పుట్టును (క్షితిభృత్తనినట్లు). ఇంగ్లీషునందు సమాసములు లేకపోవుటచే నిట్టివి పుట్టవు. కాఁబట్టి భావౌన్నత్యమును వ్యక్తీకరించుటకు నింగ్లీషులోని శ్లేష తగియుండదు. మూఁడునంతులు వక్రోక్తికి శ్లేష యాభాషయందు వినియోగించుదురు; తదితరమునకుఁ బనికిరాదు. కావుననే Pun (శ్లేష) అనఁగా హాస్యోక్తి యని వీరునిఘంటువులలో వ్రాసికొనియున్నారు.

"An expression in which two different applications of a word present an odd or ludicrous idea"— Webster.

వారిలో శ్లేష హేళనమునకు వాడంబడును గాన ఘనభావమును దెల్పునపుడు (In serious writing and speaking) దానిని వాడఁగూడ దని వారు నిశ్చయించుకొనిరి. పన్ అనునది విషయమును గ్రిందుపఱచుట కక్కఱకు వచ్చునది యని వారితలంపు. మనలో నట్లుకాదు. భావముయొక్క యౌన్నత్యమును దెల్పుటకును శ్లేష యక్కఱకు వచ్చును. కావుననే శాస్త్రములందుఁగూడ నిది కాన్పించుచున్నది. మనలో శ్లేష ప్రత్యేకముగా నొక్కయలంకారమై యుండుటయే గాక యితరాలంకారముల ననేకముల నిది ప్రకాశింపఁజేయునదియై యున్నది. ఇంగ్లీషులో వక్రోక్తికి మాత్రమే యిది యక్కఱకు వచ్చును గాని మనలో నుల్లేఖాలంకారము, సహోక్తి, వక్రోక్తి, విరోధాలంకారము, వ్యతిరేకాలంకారము, ఉపమాలంకారము మున్నగునవి శ్లేషచేఁ బోషింపఁబడునవియై యున్నవి. కావునఁ బాశ్చాత్యులను జూచి మనము శ్లేషను నిందించుట శోచనీయము. వారైనను నిందింపలేదు. వారిలో నున్నతభావముం దెల్పు శ్లేషలులేవు కావున నట్టితావున శ్లేషపనికిరాదనుకొనిరి. మనవారి మేధావు లున్ననో దానిపై విరోధము పూనిరి. శ్లేషకలదు గాన వసుచరిత్ర నింద్య మని యిప్పటి నవమేధావుల తలంపు! శ్లేష ఘనమైనది కాదని తలకింపు! పాశ్చాత్యులలో బర్చి మున్నగు పండితులు శ్లేషను జక్కఁగఁ గాపాడిరని యిదివఱకు వ్రాసియే యుంటిని. మనభాషలో శ్లేష యుత్తమ భావ గౌరవమునుగూడఁ దెల్పునది కావుననే శ్లేషకు నిర్భరశత్రువులైన నవనాగరికులుకూడఁ దమ వ్రాఁతలందుఁ దెలిసియో తెలియకయో భావౌన్నత్యమును దెల్పుటకై శ్లేషను వాడుకొనియుండిరి. మ॥ రా॥ రా॥ వెన్నేటి రామచంద్రరావు పంతులుగారు శ్లేషను జాల నిరసించిరి గాని వీరు తమ మనువసుచరిత్రవిచనావిమర్శనమున మొదటనే శ్లేషచేఁ దమ భావగభీరతను వెల్లడించిరి. విమర్శనసముద్రమును దాము ధీవరుల సాహాయ్యముచే దాఁట నుద్యమించుచున్నామని వ్రాసికొనిరి. *ఇట ధీవరులనఁ బల్లెవాండ్రనియు విద్వాంసులనియు భావద్వయము కలుగుచున్నది. ఇది భావగభీరతను (Serious Writing) దెలుపునది కాదా? శ్రీరావుబహాదురు కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమ రాజశేఖరచరిత్రమునకు మొదటనే యొక ఘట్టము నంతను శ్లేషచే నలంకరిం

*ఏతన్మననీయకావ్యరత్నాకరముల విమర్శకు దొరకొనుట గంభీర తమంబగు నంభోధి లోఁతుఁ దెలియఁ దివురుటవట్టిద యైనను, అబాల్యముగ ధీవరులతోడి వాసం గలిగిన చెలిమి కలిమి......నించుక దరియనగుఁ బురికొల్పినది.

చిరి. ఇదియు భావవిశేషమును దెలుపుటకే వ్రాయఁబడినది కాని హాస్యము కొఱకుఁ గాదు. కావున మనలో భావగభీరతను దెల్పుటకు శ్లేషను జక్కఁగ వాడవచ్చునని దీనివలనఁ దెలియవచ్చుచున్నది. మనభాషలం దున్నట్టిశ్లేష యింగ్లీషులో లేకపోవుట దానిలోపముగాని మనలోపముగాదు.

కళాసందర్భములో.

శ్లేష చమత్కారము గలది, రసికజనానందకర మైనది, లోకమున సహజ మైనది యని తెల్పుటకు నొకమార్గము కలదు. కవిత్వమునకు బహువిధముల చిత్ర లేఖనము సోదరకళయై యున్నది. చిత్రలేఖనమును పాశ్చాత్యపండితులు మూక కవిత్వమని పలికియున్నారు. మనవారును నిట్టి భావమునే తెలిపియుండిరి. కానఁ జిత్రలేఖనమున శ్లేషయున్నదో లేదో విమర్శించుకొందము. పరికించిచూడఁ జిత్ర లేఖనమందు శ్లేషలు గాన్పించుచున్నవి. కావ్యములందువలెనే యిందును సంపూర్ణ శ్లేషలు, ఏకదేశశ్లేషలు, అనులోమవిలోమశ్లేషలు, ద్వ్యర్థులుఁ ద్ర్యర్థులుఁ గాన్పించు చున్నయవి. ఈశ్లేషలు మిక్కిలి నాగరికు లగు పాశ్చాత్యులు వ్రాసినచిత్రములందును గానిపించు చున్నవి. ఇందుశ్లేష యనఁగా నొక బొమ్మచే రెండుమూఁడు రూపములు వ్యక్తమగుట యని తెలిసికొనవలయును. శ్లేషయనఁగూడిక యని కదా యర్థము. రెండు చిత్రము లొక్కచో శ్లేషింపఁబడిన నది చిత్రశ్లేష (బొమ్మలశ్లేష) యగును. ఈప్రక్కపటమున సంపూర్ణశ్లేష యీయఁబడినది. (చూడుడు. పటము I) ఇది యింగ్లాండు దీవిని నొక మానవుని నొక చిత్రముచేతనే బోధించుచున్నది. దీని నొక ద్విచక్రికల (Bicycles) విక్రయించువారు తమప్రకటన పత్రికలలోఁ బ్రకటించుకొనిరి. ఇట్టివారు ప్రకటించుట లోకము నాకర్షించుటకే కదా! వీరు లోకుల నందఱి నాకర్షించుటకై శ్లేషగల యీచిత్రపటమును బ్రకటించిరి. వీరు హామక్కు కంపెనీవారు. ఏకదేశ శ్లేష కుదాహరణముగఁ జిత్రపటకారుఁడు సందితలను నేనుఁగుతలను గలపిన పటమును దీసికొనవచ్చును. దానికి హరిహరశ్లేట యని పేరు. అందు నందియొక్కయుఁ గరి యొక్కయు శిరస్సులకడ శ్లేషకలదు. మఱియు ననులోమ విలోమశ్లేషలకును జిత్ర లేఖనములనుండి వేనవేలుదాహరణములు కలవు. పాశ్చాత్యులచే వ్రాయఁబడిన యొక పటమునం దొక ప్రక్కనుండి చూచిన వృద్ధునితలగాను, నింక నొక ప్రక్కనుండి చూచిన బాలునితలగాను గాన్పించును. ఇవియే యనులోమ విలోమములు. మఱి యును బ్రవీణులగు పాశ్చాత్యులు వ్రాయు చిత్రలేఖనములలో విశేషములు చాల

1 వ పటము. (247 పుట)



కలవు. చెన్నపురియందుఁ గల శ్రీవిజయనగరము మహారాజుగారి మందిరమున నొకచిత్ర పటమున్నది. అది ప్రకృతిని (Nature) దెల్పుపటము. అదియొకపెడనుండి చూచిన వసంతకాలమును నింకొక పెడనుండి చూచిన గ్రీష్మకాలమును మఱియొక పెడఁనుం చూచిన శిశిరమును దెల్పుచుండును. ఈవిధముగా మూఁడు కవిత్వములో శ్లేషలుండి యవి జనుల రంజింపఁజేయుచున్నవుడు కవిత్వములో నవి యేలరంజింపఁజేయవు.

అక్షరశ్లేషలు.

అక్షరశ్లేషలు కూడఁ గలవు. అవి ప్రాజ్ఞులగువారి నెల్ల రంజింపఁజేయుచున్నవి. వాని నింగ్లీషున "మానోగ్రామ్సు" (Monograms) అందురు. ఇట్టి శ్లేషలెల్లఁ గోవి దులకు మోదమును గూర్చుచుండఁగాఁ గవిత్వమునందలి శ్లేషలు మాత్రము ప్రాజ్ఞుల కేల యానందముం గూర్పవు?

శ్లేషయొక్క యౌచిత్యము.

లోకము శ్లేషలతో నిండి యున్నది. శ్లేష యానందదాయకమునై యున్నది. సహస్వభావముచే నిది యలంకారముగాఁ దీసికొనఁబడినది. ఈవిషయమై అడిసన్‌దొర గారే యిట్లు వ్రాసిరి:—

"All the writers of Rhetoric have treated of punning with very great respcet, and divided the several kinds of it into hard names, that are reckoned among the figures of speech, and recommended as ornaments in discourse."

శ్లేషలుండవలసినదే గాని యవి యుచితముగా నుండవలెనని కొంద అన వత్తురు. అది సత్యమే. ఔచిత్య మొక్క శ్లేషకే కాదు. సమస్తమునకు నుండఁ దగి నదియే. ఔచిత్యమును దప్పిన సమస్తమును రసవిహీనమై పోవును. ఇంగ్లీషులో శ్లేష యల్పపాత్రములనోటఁ బెట్టఁబడు నని మనవారు కొందఱు తలంచుచున్నారు. అది తప్పు. మహాకవి యగు షేక్సుపియరు మిగుల వైదుష్యము కల హామ్లెట్టు నోట శ్లేషలు పెట్టియున్నాఁడు. షేక్సుపియరు తన వైదుష్యము నంతను హామ్లెట్టు ద్వారముగా వెల్లడించినాఁడనియు హామ్లెట్టే షేక్సుపియర్, షేక్సుపియరే హామ్లె ట్టనియు విమర్శకులు నుడువుచున్నారు. అట్టి ప్రౌఢుఁడగు హామ్లెట్టు నోటఁ దఱు చుగా శ్లేషలు పెట్టఁబడెను గాన శ్లేష నరసులు తృణీకరింపఁ దగినది కాదు.

షేక్స్పియరు మొదట వ్రాసిన గ్రంథములను మాత్రమే శ్లేషను వాడినాఁడనియుఁ దరువాత బాలిశత్వము ముదిరిన పిమ్మట మానినాఁడనియుఁ గొందఱు వచింతురు. అదియు సరికాదు. అతఁడు తుదిని వ్రాసిననాటకములందు నిది కలదు.

శ్లేష యెట్లుండిన శోభించును.

సర్వవాఙ్మయము లందును శ్లేషలు కలవు. వానిని బాలిశులు వ్రాయుచున్నారు. ప్రౌఢులు మెచ్చుకొనుచున్నారు. కావున వాఙ్మయమున శ్లేషయుండఁదగినదియే. కాన వాఙ్మయము నభివృద్ధిచేయఁదలఁచినవారు శ్లేషనే నిందించివేయక యది యెట్లుండిన సరసముగా నుండునో యెట్లుండిన సరసముగా నుండదో తెల్పఁదగి యున్నది గాన నొకింత యావిషయమై కూడ నిందు ముచ్చటించుకొందము.

కవులు కొందఱు శ్లేషలు వ్రాయుటయందలి యభిలాషచే సందర్భములేని శ్లేషలంగూడ వాడుచు వచ్చిరి. అయ్యవి యాదరణీయములు కావు. బాణాదుల శ్లేషలం దిట్టివి కలవు. బాణమార్గము ననుసరించి నన్నయభట్టు, తిక్కన చెప్పిన యీ క్రిందిశ్లేషలు రమ్యమైనవి కావు. సముద్రమును వర్ణించుచు నన్నయభట్టు "నాటకప్రయోగంబునుం బోలె ఘనరసపాత్రశోభితంబై రమ్యంబై" యని వర్ణించె. ఇది సరసమగుశ్లేష కాదు. ఏమన, సముద్రము నాటక ప్రయోగమువలె నున్నదనుటలో సారస్యములేదు. కేవలశబ్దములచేతనే యాపోలిక కలిగినదిగాని నిజమైన పోలిక యింతయు నుండి కాదు. శ్లేషవచ్చుటకయియే సముద్రము నాటకప్రయోగమువలె నున్నదని వర్ణింపఁబడినది. కాన నిది మంచి శ్లేష కాదు. అట్లనే తిక్కన నాట్యశాలను వర్ణించుచు "విషమకావ్యంబునుం బోలె నస్పష్టాలంకారంబును" అని చెప్పినది మంచిశ్లేషకాదు. ఉభయార్థములకును సంబంధమున్నదేదో యది మంచి శ్లేష. ఇందులకుఁ బైఁ జెప్పఁబడిన రఘువంశశ్లోక ముదాహరణముగాఁ దీసికొనవచ్చును.

ఆసన్న నిర్వాణుఁడైన జీవుఁడు (దశరథుఁడు) ఆసన్ననిర్వాణమైన దీపమువలె నున్నాఁడని కవి వర్ణించి యున్నాఁడు. ఇది సర్వవిధముల సరసముగా నున్నది. సాధారణముగా జీవమును దీపముతోడను వెలుఁగుతోడను బోల్చుచుందురు. నరుఁడు మృతినొందిన దీప మాఱిపోయిన దందురు. పల్వురు కవులు దీపముతోఁ బ్రాణమును బోల్చియున్నారు. కాళిదాసునివలెనే కవిరాజసుఁ డిట్లు వర్ణించి యున్నాఁడు:—

"శ్లో॥ క్షీణస్నేహా నిశాంతేషు ముంచత్ స్వాంజనసంహతిం।
ఆత్మనా వ్యక్తరుచిర్యోగీ నిర్వాణం యాతిదీపవత్ ॥"

ఇట్టి యుదాహరణము లనేకములు కలవు.

ఇంగ్లీషు కవులును గ్రిందిరీతిగా దీపముతోఁ బోల్చియున్నారు:—

" To husband out life's taper at the close
And keep the flame from working by repose."-- Goldsmith

" My anxious day to husband near the close and keep lifes' flame "—Goldsmith.

"One life–a little gleam of time between two sterinties"–Carlyle

" I warmed both hands against the fire of life;
It sinks, and I am ready to deport"—Seandor

" Tis the sun set of life gives me mystical lore."—Capmbell.

ఇంగ్లీషులో " A dying lamp " అందురు. చచ్చిపోవు దీపమని దీని యర్థము. జీవుని దీపముతోఁ బోల్చుటచేతనే కదా! దీనింబట్టి దీపముతో జీవమును బోల్చుట లోకులకు సహజ మని తెలియవచ్చుచున్నది. కానఁ గాళిదాసుఁడు దశరథ నిర్వాణమును దీపనిర్వాణముతోఁ బోల్చుచు శ్లేషించుట మిక్కిలి సరసముగా నున్నది. శ్లేష చెప్పడు నిట్లుండవలెను. ప్రతిపదమును దానియుపయోగమును దెలిసికొని తగుకితిని నామకొనిన నయ్యది బాగుగా శోభించును. లేకుండిన హాస్యాస్పద మగును. పద్యమునకుఁ జేయుఁబోవు రెండుమూఁ డర్థములును నాపన్నమున్నతావునఁ దగి యుండిన నాశ్లేష శోభించును. అట్లుకాక యొకటి సందర్భించి యింకొకటి సందర్భశూన్యముగ నుండిన నయ్యది శోభింపదు. ఎట్లన:— పౌత్రీకవితల్లజుం డగు రామరాజ భూషణుఁడు తన వసుచరిత్రములోఁ దిమ్మవిభుని వర్ణించుచు నిట్లు వ్రాసి యుండెః-

"సీ. ధాత్రీశ్వరులుగాని ♦ ధాత్రీశ్వరులుగారు, పురుడు వాగనుభూతి ♦ భూతిగతుల
మానవేంద్రులుగాని ♦ మానవేంద్రులుగారు, పోల్కి నయాభోగ ♦ భోగరుచుల
రాజహంసలుగాని ♦ రాజహంసలుగారు, సరి సత్కళాసార ♦ సారరుచుల
నరపుంగవులుగాని ♦ నరపుంగవులుగారు, తెరమెన్న నరధర్మ ♦ ధర్మభృతుల
జగతి నీమేటి కని నృపుల్ ♦ వాగడ నెగడె, నేబిరుదరాయరాహుత్త ♦ హితవధూభుజంగబిరుదాంక పుంఖిత ♦ సమరవిజయ, కాహళుఁడు తిమ్మవిభుఁడాజి ♦ దోహళుండు."

ఇందు సందర్భము లేనిదేదియును లేదు. తిమ్మవిభుని విద్యను నైశ్వర్యమును దీసికొనిన నతనితో సమానులు భూమిపై నున్న రాజు లెవ్వరును లేరు. ఆబ్రహ్మయు రుద్రుఁడును గావలెను. అని మొదటి పాదముయొక్క భావము. కావున రెండును సందర్భించియే యున్నవి. అట్లనే తక్కిన మూఁడుపాదములును శోభించుచున్నవి. కాని యిట్టి పద్యములనుబట్టి తానును నిట్టి పద్యముల విరచింపనెంచి భానుమతీ పరిణయకారుఁడు పురమునంగల మేడల వర్ణించు సందర్భములో నిట్లు వ్రాసి యున్నాఁడు:-

"సీ. పద్మరాగ ప్రదీ ♦ ప్తంబు లైనవి గాని, పద్మరాగ ప్రదీ ♦ ప్తములు గావు
మంజులహారికదం ♦ బంబు లైనవిగాని, మంజులహారికదం♦బములు గావు
రాజీవనయనచి ♦ త్రంబు లైనవిగాని, రాజీవనయన చి ♦ త్రములు గావు
ఘనపుష్పవిభ్రమా ♦ కంబు లైనవి గాని, ఘనపుష్ప విభ్రమా♦కములుగావు
కనుఁగొనఁగ నద్భుతంబులు♦గాఁగ నిట్లు, విమల కమలాకరంబులై ♦వినుతిఁగాంచె
గాంచనాచల శిఖర ప్ర♦కాశ సహిత, మహిత హేమంబులైనధా♦మంబు లచట."

ఇందు మేడలు మేడలే కాని సరస్సులు కావని తేలుచున్నది. కాన నిందు సందర్భము లేదు. మేడలు సరస్సులు కావని చెప్ప నవసరము లేదు. మేడలు సరస్సులును గావు. అట్లు తలఁచు వెఱ్ఱులు లోకమున లేరు. కవి తన శబ్దచాతురిచే సంబంధమును గలుపునేగాని నిజముగా సంబంధము లేదు. గాన నిందలి శ్లేష విరసము. ఇట్టి శ్లేషలను జెప్పుట ప్రౌఢతకాదు. శబ్దసాదృశ్యముచే సందర్భము లేనివానికి సందర్భమును గలుపుట హాసాదులందు శోభించును. అంతియకాని యితర విషయములలో శోభింపవు.

శ్లేషయొక్క యుపయోగము.

తక్కువమాటలతో సరసముగా నెక్కుడు భావమును గలిగించుటకును, కవికల్పనలను స్వభావసిద్ధముచేసి మెఱుంగు దెచ్చుటకును జాల వినియోగించును. చదువరుల మనంబుల నద్భుతానందములఁ గూర్చును. శ్లేషతక్కువమాటలతో నెక్కుడర్థమును మనోహరముగాఁ జెప్పును గావుననె రామరాజభూషణుఁడు తాను ద్వ్యర్థికావ్యమును వ్రాయుటకుం గల కారణము నిట్లు చక్కఁగాఁ దెల్పియున్నాఁడు:—

"శా" కౌంతేయాగ్రజ యింతచింత మదిలోఁ ♦ గావింపఁగానేల విూ
సంతాపంబు లడంచు నాహరి, హరి♦శ్చంద్రుండు మున్నింతకు

స్వాంతంగుండఁడె, వైరసేనియు విప•ద్వారాశిలోఁ గ్రుంకఁడే
సంతుష్టాత్ములు గారె వారు పిదప • స్సంప్రాప్తసామ్రాజ్యులై.

కం. అనవిని యాయిరువుర కథ|లును దెలుపుము నాకు నఖిలలోకజ్ఞ యన
న్మునిరాజు భానుసమధా|ముని రాజుం జూచి మోదము మది న్బొదలన్.

ఉ. వారిచరిత్రము ల్భువనవర్ణ్యములైనవి వేఱ పేర్కొన
న్నారె జపార్చనా సమయ•సంగతి తప్పుడుఁగాన నిప్పుడో
భూరివివేక యానృపుల•పుణ్యకథల్ బదశక్తి నొంపుగాఁ
గూరిచి తెల్పెదన్ దెలిసికొమ్మని నేర్పదలిర్ప నిట్లనున్."

నిరోష్ఠ్యముగ వ్రాయుటకు దండి చమత్కారము గల కారణమును దెల్పినాఁడు. ద్వ్యర్థికావ్యమును వ్రాయుటకుఁ గల చక్కని కారణమును రామరాజభూషణుఁడు తెల్పినాఁడు. తక్కనవారు గ్రుడ్డివాటగా శ్లేషను దెల్పుకొనిపోయిరి. రామరాజభూషణుఁడు తీసికొనిన కథ శ్లేషయుండిన మిక్కిలి రమ్యముగా నుండునదియై యున్నది. కాన నాతని శ్లేషకవిత్వము సర్వవిధములఁ దగియున్నది. శ్లేషయొక్క యుపయోగాదులును వానికుదాహరణములు నీక్రింద వివరింపఁబడి యున్నవి.

(1) అస్వాభావికముగాఁ గాన్పించు కథల స్వాభావికము చేయుటకు—(వసుచరిత్రము.)

(2) ఒక్కపోల్కి గలకథలఁ జమత్కారముగా నొక్కటఁ దెల్పుటకు—(రాఘవపాండవీయము.)

(3) *శత్రువుల గూఢముగాఁ దిరస్కరించుటకు—(లంకావిజయము, ఖంకర్ణవిహాయనము.)

* తిరస్కరించుటకు శ్లేషవినియోగించునని పాశ్చాత్యులును నుడివిరి. వారివాక్యముల నీక్రింద నిచ్చుచున్నాఁడను.

"Since it is not always permissible to degrade a person or thing by open vituperation or depreciatory adjuncts, some disguise or redeeming ingenuity is sought out, and the forms of wit are well adopted forthe purpose. An anecdote related by Bacon is anapt illustration. Mr. Popham (afterwards, Lord Chief Justice Popham,) when he was Speaker and the House of Commons had sat long and done in effect nothing, coming one day to Queen Elizabeth, she said to him, "Now, Mr. Speaker, what hath passed in the Commons' House"? He answered " If it please your majesty, *seven weeks*," Without this play upon words, the Speaker could not have dared to reproach the House for their proceedings."

(4) విరుద్ధాంశముల నొక్కటిఁ బ్రౌఢముగాఁ దెల్పుటకు—(శృంగార వైరాగ్యముం గూర్చిన శతకము.)

(5) చదువ నింపుగా నుండని విషయముల మనోహరముగాఁ దెల్పుటకు—(లోలంబరాజీయము.)

(6) మనోహరముగా నీతుల మనసున కెక్కించుటకు—(కవిరాక్షసీయము.)

(7) చమత్కారమునకు—(సుమనోభిరంజనాదులు)

మనలో గొప్పవారిం దిరస్కరించుటకుఁ బైనిఁ జూపినరీతి కావ్యములే కలవు.

రసములు.

మనలోని శ్లేషకావ్యములచే నీక్రిందిరసములు వ్యక్తీకరింపఁబడుచున్నవి. పాశ్చాత్యులలో హాస్యము మాత్రమే యుండును.

(1) శృంగారరసమును వెలయించు శ్లేషకావ్యములు— వసుచరిత్రాదులు, అచలాత్మజాపరిణయాదులు.

(2) వీరరసమును ,, ,, రాఘవపాండవీయాదులు.

(3) కరుణారసమును ,, ,, హరిశ్చంద్రనలోపాఖ్యానాదులు.

(4) హాస్యరసమును ,, ,, ఖలకర్ణపిహాయనాదులు.

(5) శాంతరసమును ,, ,, వైరాగ్యమును శృంగారమును గలశతకము.

కవి యూహాలు మిక్కిలి చిత్రములుగా నుండును. ఒకప్పుడు జడపదార్థములను జీవపదార్థములఁ జేయును. జీవపదార్థములను జడపదార్థములఁ జేయును. ఉన్నవానిని లేనివానినిగాఁ జేయును, లేనివాని నున్నవానిం జేయును. కావుననే మనవారు కవిని రెండవబ్రహ్మగా వర్ణించి యున్నారు. ఒక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

"శ్లో. నామరూపాత్మకం విశ్వం దృశ్యతే యదిదం ద్విధా
తత్రాద్యస్య కవిర్వేధా ద్వితీయస్య చతుర్ముఖః."—సభారంజనశతకము.

కవిజ్ఞానము సర్వజ్ఞుని జ్ఞానమును గూడ మించినదని కవులిట్లు వర్ణించిరి:—

"శ్లో. జానాతేయం నచంద్రార్కా-జానతేయం నయోగినః
జానీతేయం నభర్గోపి తజ్జానాతి కవిస్స్వయమ్."—సభారంజనశతకము.

షేక్స్పియరను మహాకవి కవి నిట్లు వర్ణించియున్నాఁడు:—

" The poet's eye in a fine frenzy rolling,
" Doth glance from heaven to earth, from earth to heaven;
" And as imagination bodies forth,
" The froms of things unknown, the poet's pen,
" Turns them to shapes and gives to airy nothing.
" A local habitation and a name."

ఇట్టి చమత్కృతిగల కవియొక్క యద్భుతకల్పనలను స్వభావసిద్ధము చేయుటకు శ్లేష చాల వినియోగించును. ఇందుకు కొక యుదాహరణము నిచ్చుచున్నాఁడను.

కవులు చేతనములేని నదులు పర్వతములు మున్నగువానిని స్త్రీలుగను బురుషులుగను వర్ణించి వానికి భార్యాభర్తృ సంబంధము కలిగించి యున్నారు. మన కవులు నదులను స్త్రీలనుగా వర్ణించియున్నారు. ఇంగ్లీషు కవులు వీనిని బురుషులుగను స్త్రీలుగను కూడ వర్ణించియుండిరి.

" Oh, Tiber! father Tiber!
To whom the Romans pray,
A Roman's life, a Roman's arms.
Take those in charge this day."—Macaulay's Horatius.

ఇట్లు వర్ణించుటలో మనకవులకు శ్లేష చాల సాయ మొసరించినది. ఈ విచిత్ర కల్పన చేయుటలో వసుచరిత్రకారుఁడగు రామరాజభూషణుఁ డందఱను మించినాఁడు. ఈతనిచేతులలో శ్లేష పరిపూర్ణదశ నందినది. ఈతని శ్లేషకావ్యమువంటి శ్లేషకావ్యము లోకములో మఱియొకటి లేదు. ఈతని తరువాతి కవులెల్లఁ బ్రబంధరచనములో నీతని ననుకరించిరి.

చిత్రలేఖకులును వర్ణముల (రంగుల) నాధారము చేసికొని నదుల స్త్రీలఁగా వర్ణింపఁ బాటుపడిరి. కవులును వర్ణముల (అక్షరముల) నాధారము చేసికొని నదుల స్త్రీలనుగా వర్ణింపఁ బాటుపడిరి. కాని తమ యుద్యమములలోఁ గవులు నెగ్గినట్లు చిత్రకారులు తామెంత ప్రౌఢులైనను నెగ్గలేకపోయిరి. ఈయుద్యమములోఁ బూర్తిగా జయము నందిన కవి రామరాజభూషణుఁడు. ఈతని కీజయము నొసంగినది శ్లేష.

ఈతఁడు శుక్తిమతీనదిని స్త్రీగా వర్ణించినాఁడు. ఆవర్ణనము నదీపరముగాఁ దీసికొనిన సరిగ నదీపరమై చదువరుల కన్నులయెదుట నొకనదినిఁ దెచ్చిపెట్టుచున్నది. స్త్రీపరముగాఁ దీసికొన సరిగ స్త్రీపరమై పాఠకులయెదుట స్త్రీని దెచ్చిపెట్టుచున్నది. చూపరకు నదిగాఁ జూచినపుడు నదీలక్షణములే కాన్పించుచున్నవి కాని స్త్రీలక్షణములు కాన్పించుట లేదు. స్త్రీగాఁ జూచినప్పుడు స్త్రీగానె కాన్పించుచున్నది గాని నదిగాఁ గాన్పించుట లేదు. నదిని స్త్రీగా వర్ణించుటలో, వసునిఁగూడుట, గర్భము ధరించుట, పిల్లనుగనుట మున్నగు చేష్టలన్నియు వర్ణింపఁబడి యున్నవి. ఇన్ని విషయములందును గూడ నదీపరమగు నర్థము తీసికొనిన సరిగ నదీపరమగు నర్థమే కలుగుచున్నది. స్త్రీపరమగు నర్థము తీసికొనిన సరిగా స్త్రీపరమే యగుచున్నది. కావున శ్లేషమూలమునఁ గథ యసందర్భముగాఁ గాన్పించుట లేదు. శుక్తిమతీకోలాహలుల శృంగారచేష్టావర్ణనము స్వభావ సిద్ధముగానే కాన్పించుచున్నది. శ్లేష తగిన తావున నేర్పుమీఱ వ్రాసిన నెంతవిశేషము పుట్టునో కనుఁడు.

మనువసుచరిత్రరచనావిమర్శకారులు తమ విమర్శనములో

"ఒకపర్వత మొకనదినిఁ జూచి మోహించి దానిఁ గౌఁగిలించుకొనెనని శృంగారకల్పన సేయునప్పుడు గాని, కవికిఁ గల శబ్దపాండిత్యముఁ జూచి మనము మెచ్చుకోవలసినదే గాని, కావ్య ఫలమగు రసము మన మనోవీథులం గ్రమ్ముకొని తదనురూపావస్థలను మనమనస్సులకుఁ గల్గింపదుగదా?" అని యొక పిచ్చివ్రాఁత వ్రాసిరి! రచన మనుజుఁడు వేయువేషమువంటిది. వేషము రసమును బుట్టింపదేని నాటకరంగమునందుఁ బురుషుఁడు స్త్రీవేషము వేసికొని హావభావముల వ్యక్తీకరించుచున్నపుడు కావ్యఫలమగు రసము మనోవీథులఁ గ్రమ్ముకొని తదనురూపావస్థలను మన మనస్సులకుఁ గలిగింప కుండవలయును. అట్లు కలిగించుట లేదా? కలిగించుచున్నది. కావున నిదియుఁ గల్గించును, గల్గించుచున్నయది.

నవనాగరకులగు రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు వసుచరిత్రమును బాగుగాఁ జదువుకొనిరి. కోలాహలపర్వతము శుక్తిమతినిఁ జూచి మోహించి దానిఁ గౌఁగిలించుకొనెనని శృంగారకల్పన చేయఁబడియున్నదానిం బట్టి వారి మనస్సున రసము పుట్టినది. అది యెట్లు తెలియవచ్చిన దందురేని నాగరకత

నాథుని వెదకి కొనుచు బయలు వెడలి సముద్రుఁడను నాథుని వరించి వానినిఁ దన శాఖారూప బాహువులతోఁ గౌఁగిలించుకొనినట్లు వర్ణించి యుండిరి. వసుచరిత్రము లోని పైవర్ణనము చదివినప్పుడు వీరి మనస్సున రసము పుట్టుటచేతనే కదా మరలఁ దాము దాని ననుకరించిరి. ఆవర్ణన మీాక్రింద నీఁబడినది:—

"శ్రీనాసికాత్ర్యంబకము కడ కమదూరమున నెక్కుడనో పశ్చిమమున నొక్క యున్నత గోత్రమున(1) జననమొంది, ఊర్మికాకంకణాదుల (2) మెఱుంగులు తుఱంగలింపఁ దన జననమునకు స్థానమైన భూభృన్నా (3) పురోభాగముననే పల్లములంబడి జాఱుచు లేచుచుఁ గొంతకాలముండి......పిదప నవ్యక్తమధురస్వరంబులతో ముద్దులు గులుకఁ శరవేగమునఁ (4) బరుగిడుచు, అటుపిమ్మట ఘనతరుల (5) చెంతఁజేరి...... వెలువని [illegible] దేశములగుండఁ బ్రయాణములుచేసి......అంతకంతకుఁ దనగభీరత (6) గానిపింప నాథుని వెదకికొనుచు వచ్చి వచ్చి, యొగిరిని దూరమునుండి విలోకించి గోదావరి రసోత్తరంబుగా (7) ఘోషించుచు పాదమునం (8) బడి శిఖరంబున నధివసించు జనార్దనస్వామి దర్శనము చేసికొని తోడనే యచ్చటనుండి తనశాఖాహస్తములయిన [illegible] చేతులను జాచి సరసత (9) మీాఱ నాథునిం గలియు భాగ్యము గాంచెనో యూహవలెగిరి."

కావున నదిని స్త్రీగా వర్ణించెదవు వానర్ణనము ప్రౌఢముగా నుండునేని రసము పుట్టుననుటకు సందియములేదు. ఈవిషయమై బెయిను దొరగారిట్లు వ్రాసిరి:—

"Thus the powers of nature, as the winds— running streams, have been assimilated, in their operations, to living beings and fancifully endowed with will, purpose and feeling, so as to be recommended to our human sympathies."

కానఁ జదువరుల మనోవీథుల రసము పుట్టునట్లే నదులు పర్వతములు మున్నగునవి నరులచర్యలవంటి చర్యలు కలవిగా వర్ణింపఁ బడునని బెయిను మున్నగు నింగ్లీషు ఆలంకారికులు కూడ నంగీకరించిరని తేలుచున్నది.

(1) పర్వతము, వంశము, (2) తరంగములు, కంకణములు, అలలు, జలబిందువులు, (3) రాజు, పర్వతము, (4) బాణవేగమున నీటి వేగము (5) పెద్దచెట్లు, గొప్పవారలు (6) గాంభీర్యము, లోఁతు (7) జలము, శృంగారాదిరసము. (8) ప్రత్యంతపర్వతము, పాదము. (9) సరసత్వము, రసముతోఁ గూడుకొని యుండుట.

చేతనము నచేతనముగాను నచేతనమును జేతనముగాను నిర్వ్యక్తును మానవుని గాను మానవుని నిర్వ్యక్తునుగాను వర్ణించిన రసమే పుట్టనియెడల రూపకాలంకారము, నుపమాలంకారము మున్నగునవి హాస్యాస్పదములై పోవును. ఇతర నీ యలంకారములు చేతనాచేతనాదుల కభేదతాద్రూప్యాదులను సాదృశ్యాదులను గదా గ్రహించును.

ఇంక వసుచరిత్రకారుఁ డెట్లు జడపదముగా నదిని స్త్రీగా వర్ణించెనో బోధపడుటకై వసుచరిత్రమునుండి యొక్క పద్యము నుదాహరించుచున్నాఁడను:—

"ఉ. వేణి చలింపఁ గంపితనవీన స్తనశ్రీ భుజాగ్ర కంకణ
శ్రేణి నటింప లోలనఘకీలితకాంచిగుణాంశుకాంతి వి
న్నాణము చూప హంసకగణాంచలరవంబులు మీఱ సైకత
శ్రోణి నివర్తితాబ్జముఖశోభితయై చనుసంభ్రమించుచున్."

ఇందు సందర్భములను సరిగను స్వభావసిద్ధముగను వచ్చియున్నవి. పూర్తి గ్రంథమంతయుఁ జూచుకొనవలయును.

ఇంకఁ జిత్రకారశేఖరుండగు రాజారవివర్మ యనను గంగావతరణమును లిఖించుటలో గంగను స్త్రీగాఁ జిత్రించబోయి తేలిపోయినాఁడు. ఆయన సీతాచిత్రపటములో గంగలో నడుము వఱకు స్త్రీ యున్నటు లున్నది. కాని నదియే స్త్రీగా నున్నటుల లేదు. తీర్థమునకుఁ దీర్థముఁ బ్రసాదమునకుఁ బ్రసాదమునైనను. నది వేఱుగను స్త్రీ వేఱుగను గాన్పించుచున్నది. కాన రవివర్మ తేలిపోయె ననక తప్పదు. (చూ. పటము 2)

పై దాని నంతను బట్టిచూచినఁ బాశ్చాత్యులకువారు నేర్పుమీఱ నుచితస్థలముల శ్లేషను వాడిన నది యతిమనోహరముగా నుండి లోకము నానందమున ముంచునని తేలుచున్నది.

రామరాజభూషణుఁడు ప్రకృతియందుఁ గల యొక విచిత్రమును వర్ణింప నుద్యమించినాఁడు. అది యేదియన:—కోలాహలపర్వతము నంటి శుక్తిమతీనది ప్రవహించుచున్నది. ఈ ప్రవాహవేగముచేఁ గొంతకాలమునకుఁ గోలాహలగిరి కొంతయొఱఁగి శుక్తిమతిపైఁ బడినది. అపుడును శుక్తిమతిని మోహించి దానిపైఁ బడుటగా నిందుఁ గవి చాలమనోహరముగ వర్ణించినాఁడు. దీనినే పాశ్చాత్యులు మంచి కల్పన (Imagination) మందురు.

౨ వ పటము. (౨౫ పుట)



మనలో శ్లేషపైఁగల నిందలు రామరాజభూషణుని కవిత్వమునం దసూయ కలవారిచేఁ గల్పింపఁబడిన పుక్కిటి పురాణములు. అవి సూచింపఁ దగినవి కావు. పాశ్చాత్యులలోని యాక్షేపములును యుక్తిసహములు కావు. వారి శ్లేషలు నిజమైనవి కావనియు, వట్టి శ్లేషాభాసము లనియు నిజముగనే వ్రాసియున్నాను. ఆశ్లేషాభాసముల నధిక్షేపించుటలోఁ గూడ విమర్శకులు తేలిపోయిరి. ఎట్లనఁ:—

లోకములో జ్ఞానదేవతయొక్క యవతారమూర్తు లని చెప్పందగిన వివేకనిధులు (పాశ్చాత్యులలోనుఁ గూడ) శ్లేషను హెచ్చుగా వాడిరి. అంతటి జ్ఞానులు గౌరవించిన దాని నిందించు టెట్లని ప్రశ్న వేసికొని యడిసనుదొర యిట్లు సమాధానము చెప్పియున్నాఁడు.

" After this short history of punning, one wonld wonder how it should be so entirely banished out of the Learned world, as it is at present, especially since it had found a place in the writings of the most ancient Polite Authors. To account for this, we must consider that the first race of Authors who were the great Heroes in writing, were destitute of all Rules & Arts of criticism ; and for that reason, though they excel later writers in Greatness of Genius, they fall short of them in Accuracy and Correction. The Moderns cannot reach their Beauties but can avoid their Imperfections. "

దీనిఁబట్టి పశ్చిమదేశము శ్లేషను వాడని యిప్పటికవుల కంటె శ్లేషనువాడిన పూర్వకవులు మిక్కిలి ఘనమగు మేధగలవారని అడిసనుదొర యంగీకరించినట్లు తేలుచున్నది. కాని మిక్కిలి ప్రాజ్ఞులగు పూర్వులు విమర్శశాస్త్రమెఱుంగనివా రగుటచే వారు శ్లేషను వాడిరఁట! ఇప్పటివారు విమర్శశాస్త్రజ్ఞులఁట! అందుమూలముచే శ్లేషను వాడరఁట! ఇది గొప్పవింత. ఏమన, విమర్శనములకు ధర్మము లెచ్చటి నుండి వచ్చినవి. పూర్వకాలపు మహాకవులు వ్రాసిన వ్రాఁతలను బట్టియే కదా! అదిగాక యలంకారశాస్త్రము లన్నియు శ్లేషను గౌరవించినవని అడిసనుదొరవారే వ్రాసియున్నారు. అలంకారశాస్త్రకారు లెల్లరు మంచి విమర్శ జ్ఞానముకలవారు కారా? అట్లు కాకుండిన వారు శాస్త్రము నెట్లు నిర్మింపఁ గలిగిరి? మఱియును పశ్చిమ దేశపు విమర్శకులలో అరిస్టాటలు ముఖ్యుఁడును సుప్రసిద్ధుఁడునై యున్నాఁడు గదా! అట్టి విమర్శకుఁడు గూడ శ్లేషను బహువిధముల నాదరించి యున్నాఁడే. దానికిఁ

గారణ మేమి? అదిగాక యాధునికులలోఁ గూడ బర్కి మున్నగు విమర్శకులు శ్లేషను గాపాడుచున్నారే. దీనిగతి యేమి? అదిగాక షేక్స్పియరు మున్నగు మహాజ్ఞానులు విమర్శ జ్ఞానము లేనివా రనుటయుఁ దప్పే. గొప్పవారికి మాత్రము ప్రమాదములు లేవా యందురేని నొకరిద్దఱకైనఁ బ్రమాద మగును గాని లోకమునం గల ప్రాజ్ఞు లెల్లరును వాడిన నది ప్రమాద మగునా? అదిగాక విమర్శకులు గౌరవించినపుడు ప్రమాదమెట్లు కాఁగలదు? విమర్శకులలోని భిన్నాభిప్రాయములు గలవుగాన విమర్శ జ్ఞానలోపముచే శ్లేషలు బయలు వెడలిననఁ గూడదు. ఇప్పటి విమర్శకుల కొక విపరీతభావము కలిగిన దనవలెను. వీరిది విపరీత భావమననేల యందురేనిఁ, బ్రాజ్ఞుల హృదయ క్షేత్రములయందు శ్లేషసహజముగాఁ బుట్టునని అడిసను గారయే యీ క్రిందిరీతి నంగీకరించినాఁడు:—

" It is indeed impossible to kill a weed which the soil has a natural disposition to produce. The seeds of punning are in the Mind of all Men and though they may be subdued by Reason, Reflection and good sense, they will be very apt to shoot up in the greatest genius that is not broken and cultivated by the rules of Art."

దీనిని బట్టి శ్లేషయందలి యభిరుచి మనుజునందు సహజముగా నుండునని అడిసను గా రంగీకరించుచున్నట్లు స్పష్టమగుచున్నది. ఇఁక వీరు చేసిన ప్రయత్నమేమి? దానిని బలవంతముగాఁ దీసిపాఱవేయుట. ఇది మహాసాహసము. ఏమన. సమస్త దేశములందలి ప్రాజ్ఞులగు కవులును శ్లేషను గౌరవించిరి. మఱియు నలంకారశాస్త్రములను వ్రాసిన విమర్శకాగ్రణులును దీనిని గౌరవముతోఁ జూచిరి. కట్టి దానిని వట్టి కలు పనవచ్చునా? కవిహృదయక్షేత్రములందుఁ గలువు పుట్టినను విమర్శకాగ్రణులు దాని ననుభవింతురా? ఎంతమంచి క్షేత్రమందైనఁ గలువు పుట్టినఁ బుట్ట వచ్చును గాని దానిని బ్రాజ్ఞు లనుభవించుచున్నారా? లేదు. ఇట, అరిస్టోటలు మున్నగాఁగల విమర్శకాగ్రణు లెల్లరును శ్లేషను మెచ్చి దాని ననుభవించిరి, గాన దానిని గలు పనఁ దగదు. కొందఱకు దానియందు రుచిలేక పోవచ్చును. అంతమాత్రముచే నది కలువు కానేరదు. వరియన్నము భుజించువానికి గోధుమలు రుచింపక పోవుఁగాక. అంతమాత్రముచే నయ్యవి కలుపగునా! అట్లనే గోధుమలు తినువానికి వరియన్నము రుచింపక పోవచ్చును. దాన వరి కలుపగునా! కాదు. కాన శ్లేష

యందు రుచిలేనివారు దానిని స్వీకరింపకుందురుగాక. అది యనవసర మనియు నీచ మనియుఁ దలంచుట తప్పు.

ఇంకను బచ్చిక మున్నగు కలుపు ధాన్యాదులు పండు క్షేత్రములనుండి తొలఁగింపఁబడుఁగాక. మనస్సులకు వికాసముం గలిగించు నుద్యానములనుండి కూడ బొత్తిగాఁ దీసివేయఁబడునా? పచ్చిక పల్లెంత లోచన లోభనీయములుగా నుండునో యుద్యానములందు వానినెట్లు పెంచుదురో ప్రాజ్ఞులెల్ల రెఱింగిన విషయమేకదా! కానఁ గుక్షింభరిత్వ విషయములలో శ్లేషలు కలుపే కావచ్చును. మనోమోదమును గూర్చు కళలవిషయములో నయ్యవి యుచితరీతి నుండఁ దగినవియే గాని వేఱుకాదు. కావుననే మిక్కిలి ప్రాజ్ఞులగు కవులు సమస్తదేశములందు వానిని మిక్కిలి ఘనతతోఁ జూచిరి. పశ్చిమమునం దొకకొందఱకు రుచింపకుండిన కారణమున శ్లేష నశింపవలసినది కాదు. కాన నాంధ్రలోకముచేఁ బోషితములగు శ్లేషకావ్యములు ప్రోత్సహింపఁబడుఁగాక! నీరసశ్లేష నిరసింపఁబడుఁగాక!! వసుచరిత్రమువంటి గ్రంథరాజము లనేకములు పుట్టుగాక.

ఓం తత్సత్.

కాశీభట్ట - బ్రహ్మయ్య.

ఉత్తరలేఖ.

తురుష్క భాషలలోని శ్లేష:—ఈభాషలందుఁ బరిచయముగల తురుష్కమిత్రులొక్కరు చెప్పిన దానిని బట్టి యాభాషలందుఁ గల శ్లేషలఁగూర్చి యీక్రింది యంశములను వ్రాయుచున్నాను.

అరబ్బి, పారసి, ఉరుదు భాషాలాక్షణికు లెల్లరును గూడ శ్లేష నొక్కప్రధానాలంకారముగాఁ జెప్పియున్నారు. మహమ్మదీయులు శ్లేషలేని కవిత్వముకంటె శ్లేషగల కవిత్వమునే హెచ్చుగా మెచ్చుకొందురు. తురుష్కుల పండితపరిషత్తునకు "ముషాయెరా" యని పేరు. మహమ్మదీయ ప్రభుత్వకాలమునందుఁ గవులెల్లరు నీసభలకుఁ బోయి తమ తమ కవిత్వ ప్రభావమును జూపుచుచుండెడువారు. ఆపరిషత్తులందు శ్లేషకవిత్వమే ప్రథమబహుమానార్హ మగుచుండెను. ద్వ్యర్థిప్రబంధ

ములు లేవు కాని కావ్యములందుఁ బెక్కురు కవులు శ్లేషనే సాహిత్యమగునంతవఱకు గౌరవించుచు వచ్చిరి.

(1) చహార్ చమన్
(2) ఖజీనతుల్ వులూమ్.
(3) మెయారుల్ బలాగత్
(4) రిసాలయేసైఫీ.

ముస్నగు లక్షణ గ్రంథములందు సశ్లేష కవిత్వమునకు "సున్నతె అయేహాం" అనియు "జూమానీ" అనియు నామములు గలవైయున్నవి. దీనియందు విశేష గౌరవమున్నట్లు "సున్నతే" అను పదమే తెలుపుచున్నది. శ్లేషకొక యుదాహరణ మీక్రింద నీయబడియున్నది.

పద్యము. "బగబేలక్ లిఖాహైబూ లనే
కె సోనేసే ముజాఫర్ కు ఖతర్ హై"

(బూలనే యను కవి బంగారు సేఠ్తో చెప్పుచుండును "సోనేసే" అనఁగా (1) నిద్రవలన (2) బంగారమువలన) హాని యున్నది. (అని వ్రాయుచున్నాఁడు.) అని దీని తాత్పర్యము. అనఁగా నాకెని బోవునప్పుడు నిద్రించినను ధనము వెంటఁగొని పోయినను హాని యున్నదని భావము. ఇందు "సోనేసే" అను పదము శ్లేషింపఁబడినది. 'సోనేసే' నిద్రవలన అని యొక యర్థమును బంగారమువలన నని మఱియొక యర్థమును గలవు. ఇట్టి యుదాహరణములు వేనవేలు గలవు.

అనులోమప్రతిలోమకవిత్వము గూడ నిందుఁ గలదు. అది చాలదను. ముస్నగు లక్షణగ్రంథములందు "ముఖలూబెముస్తవి" అని చెప్పఁబడి యున్నది.

పైదానివలనఁ బురుష్కాభాషలందుఁ గూడ శ్లేష విశేష గౌరవమునందు చున్నట్లు తెలియవచ్చుచున్నది.

నాయుదాహరించిన వేదవాక్యమునుగూర్చి.

వేదమునందు శ్లేషకలదనుటకై నేనొక వేదవాక్యము నుదాహరించి యున్నాఁడను. ఆవేదవాక్యమునకు నాచెప్పిన యర్థము కలదో లేదో యని యొకరు సందేహించిరంట. ఆహేతువుచే నావాక్యమునకు మాధవవిద్యారణ్య స్వాములవారు వ్రాసిన భాష్యము నీక్రింద నిచ్చుచున్నాఁడను.

"తత్తేజఉద్దిశ్య ఇంద్రస్సనం ప్రజాపతి మబ్రవీత్ । హేప్రజాపతే ఏతత్తేజో మహ్యంప్రయచ్ఛ । అథాహంతేజస్వీసన్నేతేషాం దేవానామధిపతిర్భవిష్యామీతి । తతఃప్రజాపతి రిదమబ్రవీత్, ఏతత్తేజస్తుభ్యం ప్రదాయ కోహంస్యాం? అహమహంమాం కోవాగణయే దిత్యభిప్రాయః । అథేంద్రఃప్రజాపతిం ప్రత్యబ్రవీత్ । కోహమిత్యత్ర "క" ఇత్యనేనశబ్దేన యదేతద్బ్రవీషీత్యేతదేవత్వం । అత్రయదేతదింద్రేణోక్తం తదేతద్వ్యక్తం । క ఇత్యేతస్య ప్రజాపతినామత్వాత్ । అత్రకింశబ్దః కశబ్దశ్చేతి మకారాంతాకారాన్తౌ ద్వౌశబ్దౌ తయోరుభయోరపి పుంలింగైక వచనం । క ఇత్యేకం రూపంవాబ్రూతే అకారాంతస్తు ప్రజాపతివాచకః । తత్ర మకారాంత మభిప్రేత్య ప్రజాపతిః ప్రాయుఙ్క్త । తేజోబలాదేవ ప్రాణినామపి గౌరవం । తస్మింస్తుభ్యం దత్తేసతి ప్రజాపతిత్వ గౌరవస్య గతత్వాత్ నామాహంస్యామితి ప్రజాపతిరబ్రవీత్ । నకోహంస్యామితి ప్రజాపతిత్వమేవ పశ్యతీత్యాక్షేపః । ఇంద్రస్తు శబ్దద్వయసాధారణ్యమాశ్రిత్య ప్రజాపతిరహంస్యామితి । యదేతద్బ్రూషే తదేతత్స్యాః ప్రజాపతిరేవ భవేత్యర్థః । నహితేజో నిమిత్తం తవప్రజాపతిత్వం ప్రజాజనకత్వం తేజసో అనుపాదానత్వాత్ । యతో అతేజసో పి ప్రజాస్రష్టత్వాత్ తత్తు స్వాభావికం । అతస్తేజసి దత్తే తవస్వభావో నాపగచ్ఛతీత్యబ్రవీత్ ।"

ఇందు శబ్దద్వయసాధారణ్యముచేత శ్లేష యుద్దేశింపఁబడినట్లు స్పష్టమగుచున్నది. నేను జెప్పిన యర్థమే యీవేదవాక్యమునకుఁ గలదని తెలియనచ్చుచున్నది.

కాశీభట్ల - బ్రహ్మయ్య.

ప్రాఁ దె నుఁ గుఁ గ మ్మ. *



సిరిఁదాల్చు తేఁటఁగోఁ జిన్నిచూపుల్లఁజూచు తెనుఁగుఁ జదువులరచ్చ తీర్పరులార!

గ్రిందనుగై వ్రాలు సేసిననేనయ్యా! యణఁకువ మెఱయుచు, నాయొప్ప కొలఁదిఁ, దెనుఁగుఁ జదువుల కొఱిచి, జానుమిగులంగఁ, దొలి తెనుఁగు నుడుల, తేట తెల్లగను, విన్నపమొక్కండు వినుపింతు మిమ్ము. మోడ్చియు నిరుచేయి, మోఁకరిలఁబడియు, నెఱఁగియుఁ గై వారమొనరంగఁజేసి, తద్దయువేఁడుదు. నాలింపుఁడయ్య మీరపోలెను నేనుఁ బ్రాఁబొత్తములు సాలఁజదువులేన; యొకింత సవివితినేని, మీఁ బోలెను నేనుఁ బ్రాఁబల్కులను వ్రాయనేరనయితిన తామఁగోర్చి మొన్నదును. మీఁకు బోలెన నాకు వ్రాయంగఁగాదేని, మీజట్టులకు మాఱువల్కంగఁగాన, యని మీవ గశీఁదిగాఁ గట్టడి సేసితిరంట; ముదినేవినియుఁ నయల్లినాడఁ; నాకేను మీవోడ నెనఁ తూఁగుదునే? మీవేడ? నేనేడ? జగజెట్టులరంట! నాయెఱిఁగినవి గొన్ని ప్రాఁబల్కు లేర్చి, యింబుగానిందిసితిఁ గూడిదప్పనయ. యట్లయ్యు, నేదేని, దప్పు మొగపడిఁ మన్నింపుఁడని మిమ్ముమఱి పిల్లివేఁడ; వేఁడంగ నేటికి? నేంటి కేని, నావ్రేల్లు నులివెట్టి నానాల్కనరికట్టి, మోఁచేతఁ వ్రాయు, ముక్కునఁబల్కు మన్నఁ, నన్నంగ నాచొప్పు సేయ నోపుదునే? నిచ్చలు మిముఁబోలె మాటలాడెదను; మాటలాడిన పగిది వ్రాలు వ్రాయఁ గనేర్తు నించుక నేనుఁ బెక్కండ్ర మాడ్కి. సట్లు వ్రాయుగఁ బంపవ్రాయనునాను బాపురే! మీవలెమరగాఁఖ లెక్కించుకులు క్రొక్కంగనతఁగులుకొనె? పసుచు లేచుచు బాపమెలికలఁ దారినడుచుచు నవి నుఁడీ తెన్నయని చూపి, యొజ్జలు మిమ్మొద్దిగఱపి దానిన మకగిమొత్తుడు మీరలొల్ల రొండెద్ది. మాటపాటల నారితేఱిన వారు దొమ్మ్ర నవధానుటెంద జేఁగలరు. బుఱ్ఱగోనేలపై వారు వాఱుదురు; వీరు వింత వింతగ జననీ బెకబెకమంచు నార్తురు, మాటలు దలక్రిందు సేసి; బళిబళియని యొల్ల వార్తురు మెచ్చి. యేరికిఁ దెలియదయా చదువుతీరు. దాఁనయెఱుంగర తమమాటతెన్ను. వి యట్టిది యొకటి గొండాకనేర్చి, కొలువులోఁ గొనియాడ నియ్య సేయుదురే? య

---

* ఇక్కమ్మనుడులను వాయిచ్చమై సేనుగూర్చితి, నానాల్కకనువగునట్టు; చదువరి వీనలింపెడునట్టు. పద్దెంబు లివియని పేర్కొన్న సేను; బద్దెంబు లనిపల్క ప్రాఁబడిఁ బరికించి కిడని దూరఁగ దగదేరికేని. గద్దెపూర్వనకు సైకట్టడిలేద. గద్దెయకాదీని గడియింపనురదో? చుక్కలంగుఱుతులు నాసేన్నట్లు చదువంగ నొవఁగూరుపొంటెమనిచితిని; దప్పేని బెద్దలవి యణఁకయ చదువుండ.

పడమినిఁ జేసి తడఁబడుదు మొక్కొ, తడబడ నల్వురును నగరేయని వెఱచి మిన్నకుందురుగాక, తెగుదురె యేరు? విద్దెయనునది నెఱిగ నలవడవలయు; నేర్పు సక్కఁగ మెఱయ నోపఁగ వలయుఁ. గాని నాడోడకె వెలి వుచ్చి పఱప? దువ్వాల నేవుల లొట్టెనుఁగులను మావుల నెలుఁగుఁ గ్రోఁతులఁ బెంచి, వానిని డగ్గఱి యొడయండ్రు ద్రిక్కనేరాడఁగాఁ జేయు వారలయ్య? వేఁగి నాటికి నేని, వేఁగికాటికి నేని, వేటరా వేఁటవో నేరి కగునయ్య? రాయలకసుఁ గాక, తెండ్లకగుఁగాక. మీ మెచ్చు తెనుఁగది గను గరిడిబిడ్డ. మొదలేనిఁ దుది యేని మొగపడ దరయఁ; ద్రోవ దెన్నులు నేను నేర్పర్పలేరు; నిచ్చలు సాదన సేసి నన కాక, యొసఁగూడ దేరికినిఁ దరిదాఁక వలను; బ్రదికెను బ్రొద్దెల్లఁ జాలదది నేర్వ. నొజ్జల తఱచుగాఁ బొరపమువుండ్రు; ననుఁబోని వారల మాటేటికయ్య? మీరచ్చ గండలయాన, నవడని సాము సలిపెద; దాన దోనఁ గొదవెనేనిఁ దోసపు నాయది కాద; నను రేచు వార దెప్పునఁ దమపాలు దగుఁ దార కుడువ. సిగ్గరి నేనియు సిగ్గఱి, నేను దెగియించితిని; దాని దోసముగ రోయఁదగు నేని నది నాదు తప్పనఁగఁ జెల్లుఁ.

తెనుఁగు నాటను గలరు తొల్లింటి పెద్దలు నేలవమ్మ్యాలు నా నాపాఱువారు. పాఱుల ప్రానుదులు దయ్యాలనుదుల. నాడునాఁటికి నవి నాటను మొఱఁగె; మొఱఁగినట్టి పెద్దలు వొత్తమ్ములోనఁ దొల్లిఁటినుడువు గిచ్చి చదివెదరు. దెన్నాటి కాఁపులఁ గలియఁ బాఱులకు నలవడిన దానాఁటి తెనుఁగు పలుకు. దయ్యాల మినుకులు, పడ నాట్లనుడులు దెన్నాట్ల నుడిగమి నల్లనఁ జేరఁ, బొలి తెనుఁగు బాఁపల బాసయ్యెఁ గావలయుఁ. బెద్దలవగుట నాపాఱుల బాసకలయంపి మిసిఁగొని, కాఁపులు దనియ, దొడ్డదై నాటను మెప్పొందెఁ దాను. తొంటి పెద్దలు దారెవ్వరైరివో, తమనాట తెల్లమా తెనుఁగు మాటలను బాఁపల ప్రాఁబలుకు లవి కొన్ని గూర్చి, పద్దెములుగా నల్లి కమ్మపై గివ్వఁ, దెనుగుఁ బొత్తముఁ జనువు వొడసూప నయ్యెఁ. బాఱులు దక్కంగ దయ్యాల బాస నొడ్డులు సమవంగ దొన వొంటుఁగానఁ గాఁపుల బాసతో నొగి దీనిఁ బాదివి కలువుడు, (గాఁపులి దాలుట కతనఁ, బ్రామిన్కు లయ్యును మయి లంది, యవియు, గాఁపు మాటల మయివడి నొప్పనాఁగ) నిడుములు మఱి పొఱయ వనెడు నమ్మిగను బాఁపలు దమప్రాఁత కబ్బములలోని ప్రాదియ్యముల కతలు నేర్పమైఁ దిగిచి, తెనుఁగుఁ గాఁపులకునుఁ బున్నెమ్ము పొంపెఁ దెనుఁగునఁ బద్దెంబు లల్లి వినుపించి, తేలి

యని సుదతులను దెలియంగఁ జెప్పి, యెఱిగించి రిట్లుగాఁ బెద్దయు మేలు దెనుఁగుఁ గాఁపులకు నాగురువు లిట్టిరి. గాఁపులకున యన నేల? బాసకును వారు దీపాలు కై సేత దీర్చిరి గాదె? నన్నయఁ దిక్కనింగేతనఁ బోట్టి తొలికయిత కాఁపెల్ల రానాఁటఁ గోలెఁ దారునుఁ, దమవార లొండొరులతోడ నిచ్చలెయ్యది నుడులు నొడివెదు వారలా నుడులఁ గయితంబు గూర్చుచు, నదియుఁ గమ్మగాఁ దనరెఁ గావలయుఁ జూరె. వారి కూర్పులు నూడఁ దోఁచును గాదె చాలఁగాఁ గాఁపులయ మాటచొప్పు? వారి పిదపటి వారలంత కంతకును గయితమ్ము గారడి బిడ్డగాఁ జద్ది, కయితంబు బానను గలవిలలు సేసి, సింగారమునకునై సిగ్గు డిగఁద్రావి, రోఁతయించుక లేక పాడిగసి మిడిలి, బూతులు, అంకులు వొందించి చొన్పి, లంజెలమై జిగి మెఱమెచ్చి గూర్చి, రాజుల రెడ్లను బెల్లించి పుచ్చి, కూర్మియు నెయ్యమ్ముగలవట్లు తోఁతేర వేనవేల్ బొంకులు బొల్లి పాడియును నిచ్చకమ్ములు సెప్పి తమ కరువుఁగూడు గొనుటకు నొండెను గానుకు నొండెఁ దమకయిత కన్నెల వారికిఁ దార్చి, గాసవెలందిని వెలయాలి జేసి, వెలయాలి మటుమాయ యూకెకు మరపి, మిఱుమిట్లు గొల్పఁగా గద్దెకెక్కించి, నేలకు సానిగా దాని నెలకొల్ప; అంకులాడియ మేటినాఁడెమగు మిస్సయని యుచ్చనిల్లని సంపొఱు గొల్పఁ, దొంటిగాన వెలంది గటకటా క్రుల్లి తెవులు గదింన చివుకులంజెయయి క్రుళ్లెఁ.* క్రెళ్లినఁ, సోఁకుడు దవిలినవాంఁడు వీనుఁగు నెక్కొల్పి మెఱుఁగులు వ్రాసి, దానిఁ గౌఁగిటఁ జేర్చి ముద్దాడుచుండ్రు. చవిగ్రోలనడి యూసఁ బంటను నొక్కెద రెండిసవాతెఱ; దొండపండట! రిమ్మెత్తినట్టులు నాకుచుఁ గుడుచుచు రిత్తచవులకు మెచ్చి యూఱ్చుచుందు రెల్ల వెంటకు గొఱలింతయు కేనియు లేక, యెల్లెడ నెప్పుడుఁ గూర్చి సమ్మదియఁ గ్రేడించుచుఁ బరయ్య క్రేఁగంటనేఁ. బూనుడి తెనుఁగుల నెఱిలేని నడత! తనయూరు మొఱటని వెంగళి తేడాకఁడు లంజెనుఁ జేపట్టి తనసాని సేసి; పాటలు, నదువులు, నాఁడెమ్ము, సొబగు, గఱపించి, యెన్నియో మెఱుఁగులు దిద్ది, తానింద్రుఁ డది రంభయని పాట పాడించి, తన కోర్కెలీడేరెనని క్రుల్లుచుండ, నామెడ్డమయినకి లిబ్బికాండ్రందు బెక్కండ్రు రేమఱి, తెల్విదక్కి, తమ పూండ్రురును మొఱటు లని తారు వగచి, కల్లమిసుముల వాడలంజెలనుఁ జేరి, మొఱటుఁదనమును దలఁగి నాఁడెమ్ము గ్రోలఁ గడఁగుదురయ్యారె యాయబ్బకాండ్రు! పెద్ద లిచొప్పున లంజెను నాఁడెంపు గాణగా నెన్నుచు, మగనాలి

* మ - రా - శ్రీ, జయంతి రామయ్య పంతులు గారి

దగడే, యెబ్బెరా సిది యని యేవగింప, నట్టిపెద్దల నడయ మేల్పాడిగాఁ దలచి పజలదియ కొనియాడ నయ్యెఁ గావలయు.

అట్లుండెనది; నిజము దలపోయుఁడయ్య. మగనాలు మొఱటయిన మగనాలు గదె కాన్పు కొలము పెంపొనఁ గూర్చు కొడుకుఁ గూఁతు? నాఁడెమ్ము గలదయిన పంటుకత్తియు సంతు గోర రయ్యెడుసుగా, బాఁపలేని. మగనాలు మొఱటట్టె! యూకెలో నేటిమొఱటొక్కొ? మగనాలి తనమదియ మొఱటె? మాలతో త్తేనియు మగనాలకావలచు; మెచ్చదు లంజెలమైబొల్లి మెఱుఁగు. తొడి, కట్టి, పూసిన లంజెఁ బెండ్లముగఁ జేవట్టనోడును జెంచువాఁడేని. నాఁడెమది యేటిది? లంజెలన కాని మొలకెత్తి యది గనల కొపదొక్కొ? మగనాలి తనమున నాఁడెమ్ములేదె? మగనాలి పోఁడిమి, మగనాలిసిగ్గు, మగనాలిసారణ, మిసిమియు, సొరు, మగనాలిపేరిమి, మగనాలిపొత్తు, మగనాలినాజంపు మరియాదసొంపు, మగనాలి నిక్కంపుఁ బరువును, బెట్టు, నివియెల్లఁ గొఱగాని వని యూగడారి, మనువు తీరెల్లను బ్రతుకు తెన్నెల్లఁ గుసలంగఁ ద్రోచుకెల్ల గొనియాడి? మన తెన్నబాసయ కాదె మగనాలు? మొఱటేని మిన్నయేమునులదానః. మొఱటేనిఁ దప్పేమనయదియ కాదె? మొఱటు మొఱటనిదాని దెగడుటయు కాని యేమి పెద్దిరిమెఱుఁగులు దానికయ్య? మరియాద దానికి గఱవంగఁగా కేమి? వాడివదినియు పాటి నేర దయ్యెడిదె? లంజెకును మరియాద నొక్కొన్నదొక్కొ! మగనాలి యిచ్చమై దిరుగునొక్కొ! మగనాలి నడతకు లంజియ నడతకుఁ గల వాసిగసలేని యొఱుకవాంఛ్ర సన్నువు తలఁపునన యిప్పాటులెల్లఁ బాటిల్లె మననాటఁ గను విచ్చిచుండు. నేటు సేయుంగను నొవుదు రేని, ముంగల వెనుకల నరసి కనుఁడు. యిచ్చమైఁదిరిగిన, నిలువాసు మగనాలు సాజంపుమేరలు మీర దెన్నమను. బొల్లిమరియాదల నడ్డెల నేమెత్తి లంజియ గదె దాటు మేర లెల్ల! లంజెల నాడెమ్ము సక్కటిగా పఱలు నాటను మనుపెల యీచఁబోదె? యెయ్యేని నాటను మగనాంధ్ర సాజపుంజొప్పు సక్కటిగాఁగ దిద్దిమెత్తు రానాట నాఁడెమై పజలమనుదలయుఁ బెంపునుఁ బేరొంది కడుఁదనరుఁగాదె!

అలుగకుఁడు నాతోడఁ గలయూవు నేను విన్నవింతును వినుఁడు చెవి యొడ్డి మీరు. తొంటిపెద్దలబాస సాజంపుబాస. సొంపుమై నింపుమైఁ జదువనౌనఁగూడు. వారలబడిఁ దవిలి, చక్కఁగాఁ బోక, వెత్తివెంగళి వెడఁగు బట్టుల వెరవు నలవఱ్చికొని,

పెద్దకయితగాండ్రంచు, బెద్దలు నెక్కొండ్రు వెక్కొండ్లు వ్రాని పెక్కుబానలు నదివి, పెక్కుఁబొత్తములఁ జివికిన మాటలఁ గొగిఁ బ్రోవుసేసి, పదనుగాఁ దడిపియుఁ బిసికియు రుబ్బి, సంధులాదేశాలు నాగమమ్ములును, ఈలును, నెఱసున్న లరసున్నలునిది యన్నియు నేర్పుమైఁ గలియంగఁదంచి, పంగినయాముద్ద సన్నెపై నూఱి, యుక్కుగుం డులపోలె నుంటలు సేసి, వానినిఁ గసీయూఱ నెండనుఁ బెట్టి, యేరుపిడకలు దెచ్చి యెఱ్ఱ గా నేర్చి, పదిలముగఁ బెట్టియను గుడికలనుదాఁచి, తారును, దమతోడఁ జదివెడువారు వండుల తీపాఁ బఱపఁగొఱికి, చవిలేని నయ్యును, నమలుచుందురు. ప్రాఁతగిల్లిన కొలఁదిఁ గప్పు గల్లుల కవిగట్టి వమ్మైను: వాని నేఁడేరి కేని నమలంగ నలవి గా దెంత గొఱికినను. ఇట్టివియ మీవలయు మిముబోంటివారలయుఁ గను మెచ్చి కొనియాడు నెక్కొన్న నుడులు. నెలకొన్నవియయేని, నుక్కులయేనిఁ జెవకొట్టలయేని నెల్లప్రా ద్దున్నె? యుక్కేలిఁ దినునట్టి త్రుప్పునకు నెఱ్ఱ! నేనేలిఁ దినునట్టి ప్రువ్వుసూరె! మిముఁబోని వారి కవియితమయినయ్యై; మిముఁబోని వారలు నెక్కొండ్రుగాండ్రె? నను వంటివారలెల్లయ నుడులను. మీరుఁబోలెను మాకు మెసవఁగాదు; గడిరెడు నేవలు; గడువులో నజుగక, తెగులు నాటిల్లును; గాన యితకొరి.

అట్లుండెనఁ? వినుఁడు నా విన్నపది యొకఁ. మూఁడుకాళ్లుల తసరుఁ దాఁబట్టినట్టి కుందేటుకనుమాడ్కిఁ బంతమ్ము పట్టిచి, కీడు మేలరయుఁడు గినుక దక్కి. బాసన్న దే ప్రొద్దు, నాలుకమీఁద నాడుచుఁ బాడుచు నలసను గాదె? ప్రాఁతకమ్మలఁ గ్రుయ్యు బాసయ బాసె? యేనాటినేనియును నున్నయీసుద్ది! మసనాట నీమాట సెల్లెఁగాక. పజలనాలుకఁ బొఱఁగి, ప్రాఁబొత్తములయందు యునికి గలిగిన యట్టి నుడుల వెల్ల నుసురు బొఱఁగిన మెందు డొక్కలు గావె? పొత్తములన్నియుఁ బ్రోవెత్తి యేర్చినఁ, గ్రొందెనుఁగు నావఁజ. పసగల్లి పచ్చగా మిసమిసలాడుచు నివురించి విరియునుఁ, గాచును, పండు; విత్తులు వెదచల్లి కొలము పెంపొనఁ గూర్చుఁ దాన మాఱి. యుసురును, బసయును గల యట్టి వెల్లను మాఱకుండఁగఁ బోవకుండఁగాద. "దేశభాష" యు "మాతృభాష" యటంచుఁ బొగడెదరూరక బూతులు వోలె. మీ మెచ్చు ప్రాఁదెనుఁగ "దేశభాష"? మీమెచ్చు ప్రాఁదెనుఁగ "మాతృభాష"? యేదేశమున వారు మీమెచ్చు తెనుఁగును నోటను బల్కువార రసిచెప్పుఁడ. ఎద్యాని "దేశము"నఁ బజలు నుడువనిది "దేశభాష" యటంచు

చేర్పఁబడునె? ప్రాఁతకమ్మల నుడులు వావనికి నుగ్గుతోనే "మాత"యనుఁ బోయుఁ గని యెఱుగ మయ్యా. మాటన్నఁ, బలుకన్న, నుడియన్న, నేమి? సదువన్నఁ, బాటన్న, బాసన్న, నేమి? నాకు మీతలఁపులు దెలియదు నులివు; మీ వాత వెలలి నా వీనుల కెక్కుఁ. జేతులగివ్వంగఁ గన్నులనపడునది బాసయె! యది బాసజాడ గాక. యెవ్వని నాటను నెవ్వనిఁ బెద్ద లెవ్వని చొప్పున మాటలాడెదరు, నలుగురికి నానాట నదియ చొప్పగును. బిడ్డలింటింటను దలిదండ్రులాడు మాటల నేర్తురు గూడి యుండుటను. దల్లియుఁ దండ్రియు మొఱకులయి రేని, బిడ్డలమాటలును మొఱకుల యగును. పెద్దల బిడ్డలతోఁ గూడి యాడు పిన్నల బిడ్డలును మేల్నుడియ నేర్తురు. పెద్దలతోఁ గలసి పనులు సేయుచును, బిన్నలు నేర్తురు వారలయ నుడుల నొండొండ్ల తలఁపులు నొండొండ్లు నెఱుఁగంగ నిదియ యెల్లెడ మేటి పాడి గాదె! పలుఁగొలములను బుట్టు బిడ్డలు బడులలోఁ బెద్దల నుడి నేర్చి యలవఱచుకొనరె? బడులలో నొజ్జలు పెద్దలతోఁ గూడి మెలఁగుదు, వారల యాడు బాస గఱతురు; నేర్తురును గఱపంగ నొండ్లకు. బావలు గానింపు, వెజలు గానింపు; వసివు మెఱుఁగులు గల్గు పెద్దలబాస వీరు వారును నాకొ యెల్లరికి దెలియుఁ, గావున కేవియు మాలలకేనిఁ. బెద్దలనుడులగుట మెత్తు రెల్లరును; వలతురు నేర్వంగ నెల్లరు వానిఁ; జుల్కఁగా నేర్వంగ నోవుదు రెల్ల, సాజంపు వరునను, వీనులవినియు, నోటను బలుకుటయుఁ బల్కుపల్కు. యిదియ కదె యెల్లెడలఁ బాడి బాసలకు? నిట్లుగాఁ బిన్నలు సన్నలెల్లరును బొందుగాఁ బెద్దల నుడుల నుడువంగఁ, బొందుగాఁ బెద్దలనుడుల వ్రాయంగ; నోటి మాటలును, సేతి వ్రాలును, గన్నుల చదువులు, నొక్కటియయి సమకూడియుండు; మఱి యేమి గల దయ్యా మనకుఁ జెప్ప? విద్దె యెల్లెడ నామికొని యెసఁగు మెసఁగు. నిదియ నుడి పెఱనాళ్లఁ బాడి సదువులకు. వినరొకో యీమాట మీర లెన్నడును? బడియొజ్జ నాలుక వలికిన పలుకులు సెవి మెచ్చి నరియనఁ, గండ్లు దప్పనఁగఁ గన్నులు బానకుఁ బెడనెల లొక్కొ? యీ తెనుఁగు నాటను ననువంటి వార యేపఁ జూచిన నుందు రొజ్జలనుపేరఁ. (బొట్టకూటికనుండు, తప్పేమి దాన?) వీర కదె వేనవేల్ విల్లలచేత బడులలోఁ జదువులు సదివించుచుంట? మీ మెచ్చు ప్రాఁదెనుఁగు నేర్వంగనగునె యీయయ్యవాండ్రకు నేరికి నేని? (నొక రిద్దఱుండ్రువో నేర్చినవారు; గడనయె వారలీ మొత్తమ్ములోన?) మన తెనుఁగు వారట్టి యిన్నాళ్లు "ఒచ్చ"లయ్యును, నూర్వురకైన మండ్రయేనిఁ దమపేరు

వ్రాయంగ నేర రయ్యెదరు. అక్కరాల్ నేర్చిన వారిలో నేని, వేయింటఁగాదువో, పది వేలలోనఁ బ్రాఁదెనుఁగుఁ జదువఁగలఁ డొకఁడేని యున్నె? ప్రాఁదెను గొడనేన్ బలుక వినరాదు; ప్రాఁదెనుఁగు నేర్పువారరిది నాఁట; బ్రాఁదెనుఁగుఁ బొత్తములు నదువంగ నేనియు నలవిగా దెల్లరకు నక్కరాల్ తామి. నట్లయ్యెఁ, బ్రాఁదెనుఁగ! ప్రాఁదెనుఁగ! ప్రాఁదెనుఁగ! వలయుఁగా కొంపెద్ది నలనదంద్రీరు. మీమాట లేటివో యించు కేని యు నాకుఁ దెలియంగ రాదయ్యె పఠించి చూడ. నిక్కమ్ము సెప్పెదను వినుఁడోపి మీరు; నన్ను నలుగక, నాకుఁ దప్పు సైపుఁడు. నేలవేల్పులు నాఁడె యెఱుఁగు బాసలలోన చూడంగ సాఁబాలు సగపులే, యీనాఁటి మాటేనియుఁ గటువంగ నోప నీ వఘానినంచును దయ్యాలపాట వ్రాఁతది గదియుట్టుఁ బాడఁగ నేర్చుకొట్టిము సిగ్గతి కాలమిడ కేని వేదము గమ్మెందు నిన్వ్వమని వారి. నిచ్చినదాని పైఁ గై వ్రాలు సేయనేరము నేరఁడ మనపాలుఁ బెద్ద! సీనారె పెఱవారల నీది వినసువారు? ఎలబాఁపలు పెద్దలని పాడుకొంట? ఎల తెనుఁగులు మిన్నని పొగడుకొంట? ఎల బొంకులు నల్కి పిక్కి సెల్గుటలు? ఎల రిత్తలు సెప్పి విఱ్ఱవీగుటలు? బలెబలె! మన తెనుఁగు వారార్యులోటు! బలెబలె! మన తెనుఁగు వారాంధ్రులోటు! బలెబలె! యాంధ్రులు నార్యులోటు! అయ్యయో! తెనుఁగది యార్యుల బాస! అయ్యయో! తెనుఁగ యాంధ్రుల బాస! పెఱవార లెల్లరు హూణులు మ్లేచ్ఛులు, యవనులు, తురకలు, మాల వారట్టె! చూడుఁడి తెనుఁగులు! చూడుఁడీ బాఁపలు! గనుపిచ్చి గలయంగ నరికొనుఁడు. నుడులను బట్టి యార్ మానిసి కొలముల నేర్పరించినఁ గేని మన తెనుఁగు వారిఁ గోయలతోడను నెఱుకుల తోడఁ దగఁగూర్చి మఱి చెప్పవలయుఁ జూడి. యాంధ్రుల మ్లేచ్ఛులని యార్యుల పేర్కొనఁ దెనుఁగు వాంధ్రులయేని, మ్లేచ్ఛులు కారె? హూణులు నాఁగ మీ సెగ్గించువారు, మ్లేచ్ఛులు నాఁగ మీ యగడారువారు, యవనులు నాఁగ మీ పదరెడువారు మన నేల సానికి మగల కారె? వీఁకేల యిఁక మనకుఁ, బ్రమ్మిలంగనేల? బలిమిమైఁ గలిమిమై మఱునాఁడు నాఁటికిఁ జెంపొంది పలునాళ్లు గండంద్రుగా రె! హూణుల కానిండు, మ్లేచ్ఛుల కానిండు, నేలమ్మ మగలను నేఁ బుట్టువులు దముఁ గన్నతండ్రిగాఁ దలపంగవలయు; వెన్నునివలె వారిఁ గొల్చుటయు పాడి. యట్లుగావుటఁ జేసి తెగడంగఁగాదు. వీరేడ? వారేడ? దోమ యేనికల! యేయూరికే తెరవేటి యొద్ది? మన చొప్పు దాతల పేరుల జెప్పి, మనమాడిక్కఁ దాతల చెయ్వులఁ జెప్పి, పేద

బింకమ్ములో మిటిమిట్టి పడరు. దను చేయు పనులచే దాతలపేరు కెక్కొంది తెల యంగఁ జేయువారు. దతియును దెన్నను దమ్మును గొరులను జొప్పు దప్పక యరసి మెలగువారు. దమయును తెలివారి బ్రదుకు మేలుగు పొందెు సదనున కనువగు మయివడి నరసి, క్రొత్తతెనులఁ దెంపు సమకూర్చుకొందురు. గంటాల మొకపాడి, యెంత మేటిది యైన, నన్నిటఁ గూర్చు నడకు నొక్కొప్పు? పలుకాండలను బట్టి మా పెడుఁ బజనడ. వనయ మాటలు నెటియు పూజకన్న? నడవోలె నుడియును మాటలఁ జేసి, క్రొన్నుడియ మేలుగా నిచ్చి నుడివెదరు; క్రొన్నుడియ మేలుగా వ్రాసి చదివెదరు. వారి వగనములోఁ జదువనివానిఁ గంటిలో నలుసట్లేఁ దని యేవగించి, నామ ముచ్చునఁ జూపి పిలయ సేరుఁ; బసిగొన నట్టిని జీకర వేరును. గొడగవాఁడేనియుఁ, గటిక వాఁడేని, వ్రాయ వ్రాయుఁగ నేర్చుఁ; జదువంగ నేర్చు. శానిన మేనియు, బాపనమేనిఁ, జేయుంగఁ గాదుకో యేయుంటనేనిఁ జదువను వ్రాయను నేరని వింత. వారు పీరనేల, మించుమించుగను జదువని మగువయుఁ జదువని మగఁడు గానంగ నమ్ముల గమనము. మనయట్ల వారలు సదువులు రాని కూలి, కాల్గడిగి నీరు వ్రావుదురు? మనయట్ల వారలు సదువులు రాని వెడగుల నెత్తిపై దిమ్మించుకొందురా? మా నట్ల వారలు సదివిన మగనాండ్ర నగి, యాడిపోసికొని కేవలమ్మెచే యే దెసఁగుల కుద్ది బీరముల లోను, డంబుదాబుల లోను, డాటోట్లలోను, పనులు, పెన్నుల, నికు లోను? ...ాలు ...కనేని మిన్నకుండు దను: కొరమాలి కోటడము పాడ గానేల? నెనుపు వారలలోన నిద్దఱ కొకఁడేనిఁ జదువకుండినఁ బోను మొఱటు సేరు. మన తెన్గువారిలోఁ బాన్గింపరయ్యా? నూర్వురకు ముప్పురి! వారిలో నేనిఁ దదువులరాదిది. వ్రాఁబల్కు సుడి కనుఁగనేది; గఱవంగఁ బట్టపండితుఁడు.

మనలోన మిన్నలు నోటకుఁ బల్కిన పలుకులు మొఱటనుట మన పిచ్చి గాదె? వారాను మాటల నున మారెనయ కాదె? వారాను మాటలు మనకు వ్రాయంగఁ గాదు నాకేమ వి గుఁ గాలు లాక్కొ? తొలుదొల్తఁ దెన్నాటి కావుల పలుకులఁ గయితమ్ము గూర్చుచుఁ బాడిగిన యవును మొఱటులో కాక యవి సొక్కంపు నుడులో! యది మీకుఁ దోఁచదె? తలపోయుఁ డేల యీ ఱతాఱ తలంపుల బీఱువారు? బాఁపలు మున్నుగా మాటలు పుట్టించి కమ్మపై గిన్వాగాఁ దెనుఁగయ్యె నయ్యె? బాఁపల కంటెను ముందరఁ గావులు నల్కారె వ్రాఁతలు తెనుఁగు నుడులు?

దొంటిపెద్దల కట్టి యరమర లున్నె? తొంటికావుల పలుకఁ గొనియాడ రైరె? యేనాఁటిపెద్దలనుడుల నానాఁడు మేలుగ నెన్నుటయు పాడి యెల్లెడల? నీనాఁటి తెనుగులలోనందుఁ బెద్దలు గడువింత గదురంగఁ దమనుడులుఁ దార మొఱటని పూనిక వట్టి రట్టె! తమ బాస లెస్సయ యనుచుఁ, గడుఁగిన్క నదియేమొ కీడుగా మదిఁ జిత్తగించి కయ్యమ్మునకుఁ గాలుద్రవ్వుచున్నారు! నగుదునో, వగతునో, యోయమ్మచెల్ల! పేరోలగమ్మున రాజులు ప్రెగడలు మాటాడు మాటలును మొఱటు లగునె? రచ్చతిన్నియలలో నంగళ్లలోను దీర్పరుల మాటలును మొఱటుల యగునె? "బారత"కత నదివి విప్పి వినుపించు నాయయ్య మాటలును మొఱటు లనఁ జన్నె? ప్రోలిపెద్దల మాట లవి మొఱటు లౌనొక్కొ? బడియొజ్జమాటలును మొఱటు లయ్యె? మీరు నుడివెడు నుడుల మొఱటులయ్యె, తెనుఁగుఁ జదువుల రచ్చఁ దీర్పరులరె? యన్నిట మిన్నలు, నుడిన యదె మొఱటు! వా యోడు; నాఁగాదు; నాన గదురు! సరె, పెద్ద లెల్లర మాటలు మొరకేని, రచ్చగండల ముతకనుడి యాడు నంత నానగండల యేని, మఱి వంత యేల? పొట్టగోసిన నొక్కయక్కరము లేని మొఱటుఁ దెనుఁగులు, (గాఁవులు, వాఱులెల్ల) వాని నేర్వంగఁ దప్పేమి సెప్పరయ్య? వలవదందురు సేటు వాటిల్లి నట్లు? యేటి దీ పిచ్చి? మీనుడివెడునవి దక్క యే నాఁడొ చచ్చినవారి నుడుల మేలంచుఁ దలఁతురు! సచ్చినవారిన మేల్మిన్నలు లేని, బ్రామిన్కలన గివ్వారయ్యేద రే లవిగావె గదు మేలు? ప్రాఁదెనుఁగుఁ బొత్తములు దద్దయు నగ్గింత్రు; ప్రాఁదెనుఁగు బొత్తములఁ జదు వెల్లనున్నె? ప్రాఁదెనుఁగు నుడి పెద్ద మొత్తురు; దలఁపులెల్లను దానఁ దెలుప వలనె? క్రొత్తకోడలు వోలె నరగలి గొనరె లెస్సగ నలవడని బాస నుడువంగ? నడుగడుగునకు మాట దడఁబడఁ బలుకుట గలు గల సనిగల నేమక ప్రేఁచి, ప్రేఁవుల్లు నమలంగఁదొడరుట గాదె? ప్రాబాస వ్రాయు టది యేటి కెడు రీత. ప్రాబాస వెలలింపఁ బ్రానుడు లేదు: నీరు వెలలిన మొసడి నేపియ వట్టు. చెట్టుఁ దొఱఁగిసఁ బూలు గంపులేవవు; వానఁ దేనె యివుర నీగ సొరదు సూరె; నుడులాడ, నోరూరకుండినవాఁడు, నీళులింకిన మడువు మీలట్ల నుడులు. నిచ్చమైఁ బొత్తూర రేలు గ్రుమ్మఱఁగఁ బ్రాతూర నను వగు నట్టులగునె? చిన్ననాఁటను గోలె మెలఁగెడు నింటిలోఁ గనుమూసికొని యేని వడిఁ దిరుగువచ్చు; నడిరేయి నేనియు, నడఁగూడు నలుగడల; నలవోకయును బోలె, నరవాయిగొనక,

పనులెల్లఁ జక్కఁగాఁ బచరింప వచ్చుఁ. బనివోలె నుడియును నలవడక యగపడద; యగపడక కడగండ్లు మెండుగాఁ గూరుఁ. గడగండ్లమారులు గడగండ్లు వలసిన నెల్లరు వలతురె వానిఁ జెవుఁడ? వలచిరయేనియుఁ గడవంగ లావె? యోపువారల యేని నీర లిసుమునన జిడ్డుఁ, గండ్లుల నొలిచి తడియుఁ దివ్వ, నానుఁ డాపో బమ్మి యేపారుఁడయ్యా. ప్రాఁదెనుఁగు వలతురేన్ నేర్పుఁ డ డ్డిద్ది? మీకింబుగా జదివి కొంద్రుగాక ; యెల్లర నరికట్టి యదియ చదివింత్రె? నేలను దొర్లుచుఁ గాసి ప్రయ గలకుఁ బోవంగ నియ్యయేన్ బొందు ; గడ్డేది? వెఱల నంకిలివెట్టి, "యురలక పోఁగాదు ; పాగబండి నెక్కినన్ బున్నెమ్ము లేద ; పెద్దలనడ పెడు"నని బెట్టిదంపుఁగట్టడి సేయుమని తేనిఁ గొనకొల్పుఁదగు నయ్య? యెల్లరు నోపరయ్యెదరు. దొలుతను బడులలో నొజ్జలు నేఁటివి సదువులు సవిసూపి కొండకలకు నేఁడు నాటను బజ బ్రదుకు మందలకు వలయు చదు వించుకయుఁ గఱపంగ నెగ్గ? కఱవుచే బసిగొని చానున్నవారికిఁ గూటి నీళ్లించుక వోయఁ గీడె? "ఎంగిలి; వలవదు. కాఁడి గా దాన. బాఁపల పోలెను వలయును మెసఁగఁ. బ్రాలకుఁగా మీరు ఱానేల దునఁగ దొరఁ కొనుఁ డింతకుఁ బండు; మీరుఁ గుడుతురు; వార్చుఁడ"ని పట్టునఱచుదురె? నేర్పు గలరరు ; మీకుఁగాఁ బట్టుఁగాక ; దాన నతఁగుల పసి యాఱునయ్య? కొలఁదియె వారికిఁ గడలిని ద్రచ్చి చవిఁ డిగిచి క్రోలంగ దయ్యాలపగిదిఁ? గోల్మోసడులకు నున్కి పట్టవు నుడువును జొత్తెంచి నీళ్లాడ నెల్లర కగునె? తెనుఁగులలోనందుఁ జదువుఁ గడునెద్దడి గావుటఁ, బ్రాఁదెనుఁగు వలను గాద. యేలిక లిప్పుడు దయసేసి యూరూర బడు లుంచి యెల్లరకుఁ జదువుఁ గూడిడఁగ నున్నవారఁట; మీకుఁ బ్రాఁదెనుఁగు బెడ్డ లాకూటిలో నైవఁ బాఁడియె? యకట? యూవంతయును లేద వంత యూ దెన మీకు. మాలలు వలఁపులెమీ చదువు గఱవఁ? బ్రాబాసఁ దగులఁ బడ నేరకేన్ లావే? ప్రాఁదెనుఁగు నమువంగ కొందఱు గలరేపఁ, బ్రాఁదెనుఁగు వ్రాయంగ నేరికగునయ్య? యిప్పటి యేల్బడి చొప్పును బట్టి, మనుసల యెల్లను వ్రాఁతనయ్యెడును. వ్రాయను జదువను నేరని వాఁడు సేయఁజాలఁడ యెట్టి పనియేని నేఁడు. ప్రాఁదెనుఁగు దొల్లిఁటి పెద్దల మాటనిఁ, గ్రొందెనుఁగు నీనాఁటి పద్దలమాట. యెప్పటిమాటలున యవుడ తెల్లముగఁ దెలియును. దెల్వికివలయు నమ్మాట యెల్లరకు నలవడిన మాట గావలయు. పెఱయవి యిప్పనికి వెరవు లేవు. వలయునది దెలివు గా కులి వాన? నుడులకెల్ల నులివు బొంది; దెల్వి సుఁడియుసుఱ. యులివు సెవి గ్రువ్వగాఁ దలఁ దూఱుఁదెల్వి. వుత్తెనిందుగఁ దెల్వి వొంగారకున్నఁ జెవికి విందుగ వాత నుడి వెడలునొక్కొ? ప్రామిన్కు లేనియుఁ గ్రొమ్మి

న్కాలేనిఁ, దేటగాఁ దలఁపులు దెలియరాకున్నఁ, బసలేనిమాటలు వదివేలవేల? డబ డబ - దుబదుబ - బడబడలు గావె? తెనుఁగు నాటను జదువు వెంపొందకుండఁ గీ డెంత మూడెనోచుండి కనువిచ్చి. తెనుఁగునాటను బాస దికమకలాడి పాడయ్యె! బాసతోఁ జదువును బ్రదుకుఁ! గడుఁగీడుగా దోఁకొ చిత్తగింపఁ?

ప్రాఁతల మేలంద్రు పెద్దలు పల్కేరు; మాటమాత్రమ; యేమనొల్లరు వాని; నూరువల్లెలవారుఁ బెద్దలు విన్నలు, నెల్లరుఁ గ్రొత్తల కోరుచుండెదరు. పూడ్చిన పాతులు ద్రవ్వి వెలివుచ్చ నలవియె యెల్లరకుఁ? బుచ్చినన్, వెగట! ప్రాఁతనాణెములు పెద్దల పేర్సెప్పి యమవస నేరు నీ, దీవింత్రె పార్లు? ప్రాఁతదుగ్గాణులు సాతునకీఁగ నుప్పుగల్లేనియు దొరకొనఁబడునె? ప్రాఁతత్రోవల నేఁడు గాసికిఁ బోఁజన్నె, కాల్నడనేని యుఁ గమ్మిబండ్లనుఁ? ప్రాఁత తేపలఁ గడలిఁ గడవంగఁ జొత్త్రె? పొగబండి పొగయోడ నేఁడుజ్జగింత్రె? ప్రాఁతపాత్రాలలోఁ జేకొన్న ప్రోలుల తొల్లింటి వాసియు వన్నెయుఁ జెన్ను నేఁడు సూడఁగఁగాంత్రె యరసియు నేఁడు? ప్రాఁతకొత్తలఁ బనులఁ గొలిచియుఁ దూచి కోమట్లు బేరంబు సేయఁ గన్రె? ప్రాఁతాలఁ జెక్కిన యక్కరాలిపుడు సక్కంగఁ గాదువో చదువంగనేని; వానిన నేఁడునున్ గివ్వఁబూనుదురె? తొంటిబిరుదులు నేఁడు వలతురె దొరలు? బంట్రౌతులని వారిఁ గొనియాడఁ దగునె? జగనొబ్బగండడన నేఁడు గులుకు? నెవఁడిప్పు డోయంచు బల్కుసుంకరియన, దళవాయి యనగను, జంగిలి యనఁ? వెట్టరె మొగమునఁ జప్పటులటు సీరఁ? దొంటి యట్లిప్పుడు సాని యందురె తల్లిఁ? దొంటిబాఁపల పగిదిఁ జియ్య దినఁ దగునె? తొంటిపాడినిఁ బట్టి తనయాలి నొడ్లకుఁ బున్నెమ్ముపొంటె నిపు డెరవీఁగఁ దగునె? పాపలు లేరని యేరేని యిపుడు బాఁపలకడ కంచి పుత్తురె యాంద్ర? తొంటిపోఁడిమిఁ గూడుఁ గుడుములుఁ గుడుతురె? ప్రాఁతమైవడిఁ దొడఁ బూయఁ జన్నె? ప్రాఁతమడువుల నిపుడు నీళ్లాడఁ దగునె? ప్రాఁచినీళుల నేరు గ్రోలరు సూరె! తొంటిపెద్దలు వోలె నేఁడు సీరలు దాల్త్రె నెత్తిపై, నొడలిపైఁ, దోలు, నారలును, గత్తళాలరికట్లు వావడాలు? ప్రాఁదొడవు వలతురె గోతులీనాఁడు? తొంటియట్టుల పోటుబంటులు నేఁడు నుండసురియలు గొని పోరెదరయ్యె? పగవారు మన నాటిపయిఁ దాఁకు దేరఁ దెనుఁగు బంటులు లేచి తెగియించి నేఁడు విండులకోలలయు గుదెలయుఁ దోడఁ బగవారి బారినిఁ బడకుండఁ జేసి చెట్టకు దొఱగించి, సేగి గూరకయ, నేర్తురె చెప్పుఁడ నేలఁ గాఁపాడ? ముంగల వెనుకలఁ జూడంగ నేర్పుగలరని మీమెచ్చు ప్రాఁబార్ల పాడిఁ దవిలి తగవులు నేఁడుఁ దీర్పంగఁ దగునె? ప్రానుడులు గఱచిన పాఱుని మనుమలు వలుకరయి రది యేల ప్రామినుకు లిపుడు? దొంటిపెద్దలు గొల్చు వేల్పుల నేఁటి పెద్దలు గొల్వంగఁ గానంగరాద. కువలిన గుడు

లలోఁ గూడని పనులు బాఁపల సల్పుదురు పాడియ తక్క. యేరుగడముల నల్లవో దచ్చి కడల ! వీననుఁ బొమ్మలు గ్రైసేసి గొల్వర. తారకాణింపంగ నిది యొండ చాలుఁ బ్రాఁతల యెడఁ గల గుటి యెంత వట్టొ ! ప్రామిన్కు వల్కని దుగపుట్టుకయుఁ జిచ్చు నిచ్చువేల్పని గేస్తుఁ జెమదురన్న పాడి యెల్లెడఁ దోఁచుఁ బ్రాఁబొత్తములఁగాక, యేరేనిఁ బాటింత్రె యాపాడి నేఁడు ? వేల్పులటెంకులు, వేల్పులకొల్వు, వేల్పుల బాసయు, వేల్పులయాన, బాపల బాసయు, బాపలపాడి, తొంటి పెద్దలబైసి, యివి యెల్ల మాసి వరియు, నించుకేనియు నుఱనిపార్లబ్టెఁ, పెలుకుఱు చీప్రొద్దు, గుదగుదలాడుచు, బురపురఁ బొక్కుచు, జాలిఁ గూయిడుచు, బడలు సొలఁగఁ బడి వనరుచు నుండ్రఁట! కట కటా ! యేలొకో యరయుఁడయ్య ! "తెన్నాటి కాఁపుల ప్రాఁదెన్గు ముత్తవ్వ ముదిసియుఁ జివికియుఁ బరిసెఁ గాన నెండు డొక్కను బూడ్చియుఁకఁ దన్పఁదగు దాని; నెల్లరు వలయుఁ గ్రొమ్ముద్దియఁ గొల్వ"నని తూఁటలనిరఁట చెవి సూఁడఁగాను! బెద్దయుం బ్రొద్దయ్యెఁ; బెద్దముత్తయిడువ. వాలాయమున కింతవగఁగుంద నేల ? పలుకు ముత్తవ లెల్ల రనఁటులు వోలెఁ బిల్లలఁ గన లావు కాకువోరె ?

తెనుఁగు నాటను గల పెక్కూరువల్లెలు వేరులు మాఱియుఁ దనరు నిపుడు. దొంటి పేరులు గొన్ని రాగి పట్టాల, ఱాలపైఁ గానంగ నయ్యెడుఁ గాదె ? ప్రాఁత యక్కరములు సదువంగ నేర్చిన యయ్యలు సెప్పంగ వాని నేర్చి, యిపుడు వేర్కొన్నచోఁ దెలియఁ బడునె యా యూళ్లవారికేఁ ? బొత్తములనున్న యిప్పటి పేళ్లవి గ్రొత్తవి గావునఁ దప్పని వానిని ద్రోచిపుచ్చి, ప్రాఁత పేరులు నేర్చి మగుడ నచ్చొత్తి, బడులఁ బిడ్డలచేతఁ జదివింపమేలె ? యొకయూరి గామిడికిఁ గమ్మొండు నిచ్చి, కమ్మపైఁ బ్రానుడియ వ్రాసి యంపెదరె? "యంచెల" వారది యంచిపుచ్చుదురె ? లెంక నొక్కనిఁ జీరి, ప్రాఁత పేరది సెప్పి, యొక యూరికేగంగఁ బనుచుదు, వాఁడు "నేనెఱుఁగ నదియేటి దేడనున్న"నఁడె ? క్రొన్నుడి ముతకని నేఁటిపేర్వెలుక మీనాల్క యీకొనమి, మొదల మేల్ నుడియ పల్కి, వెంబడి మీరు పని సక్క నెఱవేఱ్ఱఁ గ్రొన్నుడియుఁ దెల్లముగ వ్రాక్రువ్వవలయుఁ ; బ్రానుడి పద్దెంబు మున్నుగాఁ జదివి, పదపడిఁ దేటగాఁ గ్రొందెల్గు వల్కనయ్య వారట్టుల; మేలు సూరె! సుంకరు 'లంచెల' యెకి మీఁడు, రచ్చతీర్పర్లుఁ, గాపర్లు, బడియయ్యవాండ్రు సుద్దిగా నూళుల ప్రాఁతపేరులను నేర్వంగఁ గట్టడి సేయుమని ఱేని వేఁడంగ వలయును జండి తడయకయ. ప్రాఁబొత్తములు మీకు దొరకొన్నవటె గొన్ని. యందుల ప్రానుడులు మన మెఱుగనవి యున్ననవియును దివిచి ప్రో

వెత్తి, బడులఁ బిల్లలచే ముందుఁ జదివింప నురును! నానికిఁ గానొకఁడు గట్టడి సేయుండ దొరలకు మీరలు సెప్పి పుచ్చి. ప్రాఁత పట్టాలలోఁ గొన్నిటియందు నూళులెల్లలతోడ నేర్పడి యున్నవెన్నియో; యవి యిపుడు దెలియంగఁగాద. యట్టి యందొక కొన్ని నల్లిండ్లుగాఁ జేసి యొడయరు మనరచ్చఁగ, వాని నేమి సేతుము రిత్తపేరులు నట్టి? ప్రాఁత పొత్తములందు మందుల ప్రమాకులఁ బేర్లున్న వానిని బేర్కొని మనము బోయ వానిని జీరి వానిఁ దెమ్మన్నఁ దేరంగ నగునె? తేఁ, దెలియఁ జన్నె? ప్రాఁతపురాణాలఁ బేర్కొన్న నాడులు, ప్రోలులు, వీడులు సరి పోల్పనగునె? ప్రాఁజిత్తరువుఁ బట్టి చెన్న పురి నిపుడు వీదులు, నిండులు, నంగళులు, బడులు, రచ్చలు, సావళ్లఁ గొలువు కూటములు నరసి క్రుమ్మర నగునె కాఁపులయట్ల? తొంటి పడగలనెత్తఁ దొంటి పజలట్ల పోరికిఁ బఱతెంత్రె నేటి పజలు? దొంటి యట్టుల నేఁడుఁ జిందమ్ములొత్త మాఱొత్తుదురె యేరు నుద్దిగాఁ బోరఁ? దొంటియట్లిప్పుడుఁ గై వారములు సేయ, నగరె యెల్లరు నన్ను వెఱ్ఱివెడఁగనుచు? బాసలు నిట్టివ, ప్రాఁతలుఁ గ్రొత్తలుఁ; జేతి గీఁతలు, నోటిపలుకులు నుండి; సైగల. యవి వేనికై యమరి చెల్లు నాగుట్టు ముందరఁ దెలియ రాకున్న, రిత్త సైగలఁ గోర్కులుప్పతిలునె? ప్రాఁతపురాణాల నేఁటి పజ బ్రదుకు గానంగ రాదవు గడముట్ట నెల్లఁ; గ్రొన్నుడు లీరలు గొఱగాని వంద్రు; ప్రాఁబొత్తముల వలయు నుడులెల్ల లేవ; నేఁటి బ్రతుకును జెప్ప నుడులెవ్వి సెల్లుఁ? బ్రాఁత పొత్తములలోఁ లేనివి యయ్యొనేన్ గ్రొత్తలు గూడునని యీకొంటి రేని, నేరు గొలఁదులు సెపుఁడ ప్రానుడి ప్రోవు గెలగించి వలయు నుడి ద్రవ్వితివ్వ? బడులలో బిడ్డలునుఁ బ్రానుడి ప్రోవులు వరికించి రోసి మఱి మొగపడకున్నన నేఁటి మాటలు గివ్వవలయు నంద్రె? బాపురె! బమ్మకేనలవియె యటు సేయఁ? జదువర్ల నూర్వురఁ జాలించి మీరలు ప్రాఁబొత్తముల నుడులు వెడలవైపింప నపి నేర్చి బాసాడఁగలఁడె యల నలువ? వేయేఁడు లగుదెంచె నన్నయ యేగి. నన్నయనుడులెల్ల మాఱకయ యున్నె? ఈ కమ్ములో నున్న వెన్నియో మాటలు నన్నయనుడులేనిఁ దెలియంగఁ బడునె యిప్పు డీ రాజేంద్రవరమున వారు? మీరు వోలెనుఁ గాద యెల్లరవి నేర్వఁ. బ్రానుడి నేరని వారితో మీరు మనఁబోవక పోవరాద కాదె? పెఱవారి నిచ్చలు మాటాడు నుడుల నాడకుండగఁ బోవకుండ నగునె? వారాఁగవలఁతులు వారు మాఱక యుండ నే రాఁగి కట్టుదు రెల్లర నాల్కలీతోఁవు మీకెపుడుఁ దోఁప దొక్క! నుడి మాఱునని మీరు నొగిలెద రేల? మీరు మాఱక ఱాలువోలె నుండెద రె?

ఇంకను వినుఁ డయ్యా విన్నవించెదను మార్పులు దెనుఁగుల మనుదలలోను. మనికిపట్టులు దొంటి యట్టివి గావు. కొఱముట్లు గ్రొత్తల యేడఁ జూచినను. బ్రోయాలు గుండలుఁ గట్టెయుగపలును గైఁబట్టనోడను గూడు వండఁగను. నెల్లి కొయ్యలఁ దెచ్చి నిప్పొదవఁజేసి ప్రోయిని గుంపటినిఁ జిచ్చు వెట్టిదరె? ఇంటను వెలపల రేవు దొడంగి క్రొత్తల కడె కందు మత్తమిలు దనుకఁ? గాఁవుల పనులివుడు బాఁపలు సేయఁ గాఁపులు నడతురు బాఁపల యట్లు. క్రింది కొలమున వారు పల్వురు నేఁడు గొలువులఁ బెద్దలయి కుదురు కొనఁగఁ, బడులలోఁ జదువులు సెప్పుచునుండ, రచ్చలఁ దగవులు దిద్దుచునుండ, బాఁపలు వారల యండఁ జేరెదరు. తొలి నేల దయ్యాల గుఱుకొని చేసిన కట్టడి మివులంగ నడచినయట్టి కాఁపుల బాఁపల నంకలియ నునిచి వారిచే దండువుఁ గొనఁగ వలదె? కటకటా మాటలు మాఱిన కతనన కడలేని వంతను గుందెడు మీకు గుండెలు వ్రక్కలు గాకుండఁ బోకుండ నగు టెట్టులయ్యా, మీకట్టెదుటఁ దెల్లె వేల్పులు బాఁపలు సేసిన బైసి? యిమ్మెయిఁ బ్రాఁతలు వరిపరి తెఱఁగుల నెన్నియో మాఱియు మాసియుండంగ, నాప్రాఁతలకుఁ బేర్లుగానున్న ప్రానుడులు నవియును మాఱియు మాసియుఁ బోయెః. బ్రాఁత నరకుల పోవ, నరకుల పేరు మఱచుట వింతేటి? యిది వింతగాక: నీ మ) వాలాయమని యెఱుగ రాని వలనొండె వెడఁ గొండె నరయుఁడయ్యా. అలగ ౩ తొలిపట్టి యేపిని దోకొని మింటికి నేఁగువాఁ డాలితోడఁ దమ్ములుఁ గూలుఁడు, నుఱకయ వారల డొక్కలు డిగవిడువ, వేల్పులదొరయుఁ బాడియె నావుడు, జముబిడ్డ నాఁడె మిక్కిలి మను కుక్క వారి డొక్కలకని? పాడివలనన పుట్టి, పాడికి నెలవయి, పాడిఁ షడనఁ బేరు గ్రువ్వఁబడియు, మిన్నేటి మగనికి ముని మనుమఁడయి వెలిఁగి నొండొల్లపట్టిచేఁ బాడి గఱచి, పాడి గనఁజాలఁ డొకొ? కని నలుపఁ డొక్కొ లందుఁ గల

ప్రాఁత చదువులు గొన్ని వెక్కెండ్లు వ్రాచి పాతుడు వడవారలు పోయి యున్న. గుద్దళ్లు గొని మీరు నేఁడు బ్రొక్కలు సేసి యెలుకల మెట్ట రించితి నవ్వి, తడవి, దొరకొన్న యెమ్ములు గొన్ని వెలివుచ్చి, యిదిగో తొల్లిఁటి బాస ను నిలఁది నా నాకె యుసురంది తకతక నేల నాటాడి యెల్లర నాల్కల నెక్కి నెక్కొ? ప్రాఁతనుడులకు నున్న పస యెన్నఁడున్నేని? యుడుగరయ్యా దరింక ప్రాఁతలఁ వెదుక గన ప్రాఁత పల్కుల దూఱఁ, గినియెదరె యేరు? నేఁటి మాటలఁ దెగడ, నో వాదవుఁ నాఁడు ప్రానుడి నగ్గింపఁ నుబ్బుదురె యేరు? నేఁటి మాటల మెచ్చ నాదట పుట్టుఁ. బ్రాను

నెఱిఁగించి వుత్తురె యేరుఁ బనులు సక్కఁగఁ గాఁగఁగోరు వారు? ప్రానుఁగుల గిత్తురె కయిక్కోళ్ల నివుడు తీర్పఁగల యొకఁబళ్లు కమ్మఁగయు మీఁద? చెవులు గదిరిన యట్టి గాదిలి పట్టి సానున్న యవు డొక్కమంచులవాఁడు ప్రాఁబల్కులను నుందు నను యిడు చొప్పఁ జెప్పంగఁ దల్లికి నెటులుండు వగవుఁ, డే నెయ్యునేనియు నొప్పనుఁ బక్కఁగాఁ చెలి యంగ నలతురేఁ, దేటగాన తెలిసెడి యన్నుఁడియ నలయుఁ గాదె? యొద్దులతో మీకుఁ బనిలేని నాఁడు మీకు నలచిన యట్ల చేయుంగఁ జనును. బోఁడులు దక్కఁగ నేరట్టి రుంద్రె? నేఁడుగాఁ బుట్టెనె యీపాటి నేఁడు? వాఁగాయమే తీరు నుడువుదు రెల్లరు వరికించి తెలియుఁడు రిత్తవంతేల? నివ్వెఱ గొంచిన నార్తురే ప్రానుడి? నాలితో నెవ్వంపు ప్రాఁబల్కులాడుఁ గాఁగిటఁ దాఁబట్టి ముద్దాడు నాఁడు? నెయ్యంపు నెచ్చెలులు గూడి యున్నెడలఁ బ్రాఁబల్కులాడంగ మురిసె మొదవెకునె? యుల్లమున మొల్లముగ వేడ్కవై కొనునె? యలయు నెడ డయ్యునెడ నాఁకొన్న మెడల నొచ్చునెడఁ గినియు నెడ జాలి గొన్నెడలఁ బ్రాఁబల్కు డనకుఁ దా వెడలి రానునే? యెగ్గు సేసిన పగఱ నెడ లేక పీకమైఁ జొచ్చునఁ బబ్బుచు నుగ్గడించుచును, వెల్వడవె నిక్కంపుఁ గ్రొంజెనుఁగు నుడులు, గన్నుల రాలు మిసెడు నెర నెనయట్లు, తోలుఁ బొఱంగిన చిల్వ రాయని తోఁకఁ ద్రొక్కఁగ వెసనూర్చు చిలువ నావలట్ల? యలసునెడఁ డనియునెడ వేడ్కగొన్న డలఁ గులుకునెడ, ముఱియునెడ నుబ్బియున్నెడల వెలి నొలుకు వాతను సాజంపు నుడుల; క్రొమ్మెఱుఁగుఁ దీపలప; యెద కొలిమి నేరు తళతళ మనుపయిఁడి పలుకులు; కూర్మివెల్లువ యల లవి; గ్రొవ్విరి తావులు; పలుకుల సాని దా వీణియ గోట మీటినఁ జెలఁగెడు ...ాంత వోలె హారవు మొల్లముగాఁగఁ జేయునుడులు; వంటనూఁదఁగ దగు; వాయుటు సెలంచు; లేనగవు లేమ వాతెఱ దొండ పండ్ల. యిటువంటి సాజంపు మాటపనపి నే; ప్రాఁబల్కులను గుండు ఱాలనుఁ గప్పి, మీతలఁపు నొడ్లకు నెఱిఁగించి పున్నయనుఁగుట కన్నను మిన్నకుండుటయ మేలని తోఁచదె వగవఁగ మీకు?

స్వపుమైఁ జూడుఁడు: మిమ్ము నరికట్టి, నిచ్చలు మీనుడువు నుడువులవి విడిచి ...ఁబల్కులన కాని పలుకంగఁ గాద, ప్రాఁబల్కులన కాని చెవి సొన్పఁ గాద; ... నవెట్టిన, మీరు రెన్నాళ్లీ యాపగిది సేయుదును, వినువాదవకున్నె? ...నె? దీపారు తెలితెల్గుఁ బల్కులు పలుకంగ నేనాఁడు గాంతు మొక్కొ? ...తోఁపు... మానాల్క సాజంపు సొంపునఁ దలఁపులఁ దెలుపను వలను గనునె? యా మీరు ... బిడ్డయు నెయ్యునియుఁ దోడ నిచ్చమై మేమెపుడు ముద్దులు గులుక నరమర

లేకుండ మాటాడఁ గలుగు? వీనుల విందుగా మఱియెన్నఁడున్నేనిఁ జిన్నారి పొన్నారి నేఁటి తెలితెల్గు వినఁగఁ గాంతుమొ లేదొ," యని కుంగి కుంది, యాచెట్ట కట్టడి ద్రెవ్వఁ ద్రోఁద్రోవఁ గడఁగుదు. రంతియ కాదు; మగుడ నేరును నటుల వెడఁగుఁ గట్టళ్ళఁ జేయవలవ దని చెప్పుదర మీరు. గాదు వో, బయిసుక వట్టి మీరదియు మెత్తుమందురుగాక; మందురె మీరు పిన్నవెద్దలు నాక, పాప్లు గాఁపులు నాక, యెల్లర కట్టివి లగ్గ; వలయునని? దయ్యాలయును తెంప్ల ప్రాఁడెంకు లివుసు మేటు లయి సొబగులయి యుండెనేనిఁ, దగునె మన కెల్లరకు నిచ్చమై మనఁగ? యరిసెలు వడియాలు బెస్సలు గానిండు; దగునె నిచ్చలు బిడ్డలవి యారగింప? వంకాయ వ్రేఁచిన చిఱి కందిప్రప్పు నచ్చిన పెద్దలు దినరట్టె పో, నిలిచిన పెద్దలు బోసేయుచుండఁగ, నిచ్చలు వానిసె నేమమ్ము వట్టి యేరుజ్జగింతురు దొసగొందు ననుచు? నేమమ్ము నందఱ కనువైన మాద్రి నుండని నాఁ డేరు వాటింతురయ్య? "లచ్చ" కొక్కరు లేర ప్రాఁబాసమేర మీఱక కట్టుమై నడచు వారు.

'నన్నియ గట్టిన కట్లు ద్రెంపెదరె? చదువు సానిని బోడిగావింత్రె' యంచు డెప్పెద రీరలు నిజమును ఱక. ప్రాఁతకట్లవి గొన్ని వెద్దయుం బ్రొద్దొడుఁ, గ్రొత్త పోగులు లేమిఁ, బ్రిదిలెఁ దామ. యిఁకఁ గొన్ని సిక్కువడఁ ద్రెళ్ళంగఁ ణీకిరి తెలియమిఁ బెద్దల; యేమి సెప్పఁ? బ్రాఁద్రోవ వారాడ్పఁ బాటించరైరి. మీకుఁ జిక్కయినవి మీరు వెఱికితిరేని, మాకుఁ జిక్కయినవి మేమూడ్తుమయ్య. బాసకట్లెల్లను బంటి కాట్లకులోఁగి, నాల్కదెబ్బలు వడియు నుమ్మిఁదడిసి, చివికితునకలుగావె వుటుకు మనచు? గ్రొందెనుఁగు నెల్లరకుఁ దెలియఁగాదట్టె! యూరూరినుడులవి వేఱువేఱట్టె! యట్లేని, వేనవేల్ దెనుఁగు లెల్లెడలఁ ద్రిమ్మఱుచుండు వారెటుల నొండొండ్ల నెఱిఁగికొని పనులను నవరించువారో? చుట్టలు నెయ్యరులు వెక్కుల్లలందుఁ గల వారు సెప్పంగ నాలించితయ్య. కొలువునకుఁ బలుచోట్లఁ గ్రుమ్మఱు వారలు సెప్పంగఁ జెవులార నే వినితి నయ్య. నేనును గొందఱఁ బెఱచోట్ల తెనుఁగులఁ బల్కరించితి నించుమించుగ నెల్లెడఁ బెద్దలెల్లరు నొక్క చొప్పు నుడివెదర. యించుక యెడమున్నదని యొప్పికొన్నఁ, బెఱబాసవలె నెఱుఁగరామి లేద. కబ్బములన కల్లు ప్రాఁదెనుఁగన్ననో, పలుఁదెఱఁగులయి తోఁచుఁ బరికించి చూడఁ; బరిసెను మాటలు వెక్కులందులవి; యేడను వినరామిఁ దెలియరే రిపుసు. ప్రాబాస కట్టడిఁదుదముట్టఁ గనలేక యెవరికెట్టులు దోఁచెనట్లు వ్రాయ, వ్రాసిన వారేనిఁ దమవ్రాల మఱనాఁడు

దెలియ రయ్యోదరట్లు భాస నివికెం నాటిలో నొకటికేన్ బ్రాంతమాటలకుం గట్టడి సెప్పంగ నేరయ్యలావు? గ్రాంథికులకుం గట్టడి గడుసుం గాదే రేని వెన్నుంగొని బాల తోం గ్రోలినవారు. గడుపులోం బాడుటుగునట్టు లుండుం. బాడులు చక్కటి దెలియ రాకున్నం బాడుటుగాక పోవంగాద చుండు. పుట్టుగు నోటను మన మాడు బాస సక్కటి దెలియకయ నేర్వనయ్యె. లాంతుల బాసను నేర్వంగ దాని చక్కటి నెఱుంగుట దోషమగానుండు. బ్రాందెనుంగు వెఱబాస యట్టిది గాన దాని చక్కటి నెఱుంగం గోరుదు రెల్లం. బ్రాందెనుంగు నేరును మాటాడకునికి, మాటాడ నేర్వం గాం గాదు దానిం. దెనుంగుం గబ్బములెల్ల నొక యూరంబుట్టెనె? కయితగాండ్ల రకు నొకయూరి నుడియె? తిక్కడు పెద్దన లొక్క బాసాడిరె? పాఱుచుం జదివినను వాసి యగ పడున; కలయంగం జూచినక్ నన్నయ తిక్కల నుడులను నొక్కంతగాన నగున. తెనుంగు నాటను గల నూళులనెల్ల నుడిగములు సమకూర్చి ప్రోవులు వైచకయు, యీనాటి పెద్దల నుడులను నేర్చి కతయేనిం గమ్మని గివ్వరాదట్టె! నన్నయ, దిక్కంను, వెద్దనంబోని తొలికైతకాండ్రకుం దొలి చదువరులకు వెన్నాన గా నేసు నుడిగములు పొత్తాలు వెంకన, రంగన, సూరన వోలెం జేసిరె? యేనాట నీ కట్టుం గలదె? నుడి కుప్పం గెలగించి నుడులేటి కూర్చి కయితమ్ము సెప్పిరే కమ్మగా నేసు? పెద్దల కబ్బాలు గాల్పింపకాదె వెంకన రంగనలు ప్రోవిడ నోపిరి? బాసను బదికించి బాసనట్టడి గనిరి 'గాక, గట్టడి మున్న చేసి మఱి వ్రాసిరె? ముందెద్ది విద పెద్ద సూడక కడకేం దబ్బిబ్బు సేయ మీపేర్మికిం దగునె? పొత్తాల పుట్టువు నెఱినెఱుక గలరు! మీయట్టి రిట్టు లన నేమి నాం గలదు.

పెద్దలచే విన్నదించుక నేనుం బేర్కొంటి నిచ్చొటం దెలియంగం బడంగ. నీ కమ్మలో నేను గడుంబూన్కి వ్రాని కూర్చితిం బెక్కులు వ్రాంతనుడులు నామోపు నంతకుం బ్రావరువడి వట్టి. ప్రాబాన సదువర్లు మెప్పు వచ్చి పసదన మిత్తురని యాస సేసి దొరంకొన్న పనియని తోంతెంచుంగాని "ప్రానుడి పిఱుం దన తవిలి పోవంగంగాద. యిట ముందరేమయిన నయ్యె; నిటమున్న దొలి చొప్పు సొప్పడద" నుచుం గనుపించి చాటి చెప్పంగ నిట్లు వ్రాసితినయ్య. నాకది సూడంగ మేలనంగ రాద. చచ్చి క్రుళ్లిన డొక్కులా నుడులు ద్రవ్వి పిన్నబిడ్డలవాత వైవంగం జనదు. బూచులని పాఱుదురు వీంగి తలడిల్లి. తొలుత మీరలు సదువరచ్చ గూర్పంగం, జదువుం

తెంపునకు నైచాలు జనగాలు సక్కఁజేయఁగలార యని యాససేసి యుంటను, మీ
పన్ను పన్నగ మెల్లఁ జూపక గుట్టి పవి దవ్వులనగుట, వగఁగూరి నాతోఁపు మిమ్ము
వినిచితిని. దగు నోప [illegible] పరసి నేఁటి యదనును నోసరెసవడు వాకఁడు వాడిగాఁ జేసి,
పాఱులు గాఁపులు నా [illegible] మెల్ల పసను జనువుఁ నేర్వంగ నియ్యకొనుఁడు. నేఁటి పెద్దల
నుడుల తిన్నగాఁ గూ [illegible] వ్రాఁతలు నేర్వఁగ నియ్యకొనుఁడు. నిక్కంపు నాఁడెమ్ము
దెల్పెడే బాసకు; కిత్తనుడి కారములఁ బొరయుదయ్య. యిప్పటి మన యేలికల బాస
గాఁపులు మాలలు సులుకఁగాఁ జదువంగ, నుడువ నెట్లయ్యె? మన బాస వెఱలకున కాద
మనకేలఁ గఱంగొడివె యెట్లయ్యె? నదియుఁ దలపోయఁ, గదురదె నాన మది మీకుఁ?
ప్రాఁదెనుఁగు తగులఁ బడి, క్రొందెనుఁగు మీఁదసాలించ కునికిన చదువు కొఱయయ్యె.
మాట మాటకు గుటక నైవక మీ రేని మాటాడ నేరరిమేటిబాస. మాట మాటకు
మేర మీరితి మేమొకో యని కట్టుఁ బొత్తాలు సూచి వ్రాసెదరు. ఎంత మేటిదియయి
[illegible] నేసస్యోనయ్య? తలఁపులో నాతికేన్, జేతికేన్, రాద. కాసికిఁ దాతేఁగి
మోచి తెచ్చితివేని, మిన్నేటి నీళ్లులేక, మేటివేని, దప్పివోఁ వ్రావంగ నగునె యెల్ల
రకు? మైంపోఁగలయుంపి సెలకుట కగునేమొ. బెఱనాళ్ల చదువులపాడిని మీరు
వాడిగాఁ జేకొన మెయికొనరేనిఁ, దెనుఁగులు ముతకలయి వెనుకఁ జిక్కెదరు. వెఱ
వారు తెలివొందిరి నాఁడెమ్ము మివిరి, మించి పోదురు నుండి డిగ ద్రొబ్బి మనల. నతం
కంతకు వన్నెవాసియుఁ దఱఁగి, రూపఱి, లావేది, మొత్తువడి, క్రుంది, తెనుఁగుఁ బలు
కుల వెలఁగి సిందఱవోయి, లాఁతిబాసల నెల్లు నాఁడెమ్మై క్రేడింపఁ, జింపిఱిగొట్టవు నే
పొంద దింక: నమ్ముఁడు, నమ్ముఁడు, నమ్ముఁడు, నిజము. నాతలఁపు గీడేనిఁ, జెప్పి దూ
ఱుంకు; పెదలు; మీయెదుట రిత్తవక్క. నాయితమ్మునకునై యారివేరమును బూ
నంగ లేనయ్య; బూమియ సెప్పఁ; బాడికినై తగవు; వాలి చుట్టలమె? యొడ్డారమునకు
వాదూనంగ లేద. ముఱికటించు కొనకుండి మోములు మీరు. నెయ్యమ్ము సెదరంగ
నియ్యకుఁడయ్య. నాచెప్పు మాటలు దప్పుగాఁ దడవక, నాఁడెమ్ము సక్కగా నరసి
కొనుఁడు. కడుఁగూర్మి సదువు నెడఁగలరేని మీరలెల్ల వారికి లగ్గు నింపెట్లు గూరునటు
లన చేయుండి పట్టు విడిచి. నాచెప్పఁగల యది సెప్పితయ్య. యీవిట్టులంటి నావలవదు
మీకు; తరుసంటి పలుకంటి వని కసరఁగాదు. తప్పులు గనిపించి దయసేయుఁడయ్య.
కలరూపుఁ దెలిసి యవుఁగాదనుఁడ మీరు. గేలెత్తి మ్రొక్కెదఁ గినియకుఁడయ్య.

యెలమి నాయెడ మీకు నలరెను నయ్యా. వరవృషమును నిచ్చ పసన్నఁగఁగాఁడ; నుడిగము వడవుఁడ. యూదవప్రానకుఁడ. యింకను నాను తెల్లను మీకుఁ! గండయ్య, విండయ్య, కొండయ్య మేల. మనసిచ్చి దయ్యమ్ము నుంచుచును నాన! ఆకుఁన నిగలోనఁ జొక్కిన మోమున సానుల నెలకొల్పి మాను దొరలు సిరి, సేవ, నుడిమొఱుగు సమకూర్చి మంత్రము తెనుఁగుఁ జదువు రచ్చతీర్పరుల నెల్ల. భళిరే! భళి! భళి! భళి! భళిరె భళి! భళిరె!

పర్లాకిమిడినుండి,
యొకవేయుఁ దొమ్మిదినూఱులుఁ
బదమూఁడు నగునేఁట, నాలు
వవు నెల తుదినాఁటనంచిపుచ్చినది.

ఇట్లు, మీయడియరి,
నీడ నేనిడితిఁ గైవ్రాలు
నగు వేంకటరామమూర్తి.

(ఈవ్యాసము సలక్షణాంధ్రభాషపైఁ గత్తిగట్టిపోరుచున్న రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారిచే రచింపఁబడినది. సలక్షణభాష దుర్గ్రాహ్యమని స్థాపించుటకై యాభాషకు మాదిరిగ నీవ్యాసమును పంతులుగారు రచించినట్లు తోఁచుచున్నది. కాని మాఱుమూల పదములను, మాఱుమూల రూపములను, సేకరించి గ్రుచ్చి యెవ్వరికిఁ దెలియకుండుటయే పరమార్థముగా వ్రాయఁబడిన యీ వ్యాసము సుగ్రాహ్యమై, సరసమై, నిరర్గళముగా వ్యవహరింపఁబడుచున్న సలక్షణభాష కుదాహరణముగా సహృదయులగు నాంధ్రభాషాభిజ్ఞులు గ్రహింపరు. ఇట్టి యపూర్వకావ్యరచన శబరవాగనుశాసనులగు రామమూర్తిపంతులుగారికే చెల్లినది గాని యితరుల కలవడుట కష్టము. అచ్చతెనుఁగు కావ్యముల రచించిన మహాకవులకుఁగూడ నలవడియుండలేదు. మఱియుఁ బ్రతిపక్షదూషణవాక్యములు వ్యాసమందచ్చటచ్చట నున్నవి గ్రామ్యవాదరీతి చదువరులకుఁ దెలియుఁగాక యని వానిందొలఁగింపలేదు.)

శ్రీ

ఆంధ్రభాషాసంస్కరణము

ప్రకృతమునం దాంగ్లభాషాభివృద్ధినిఁ జూచి కొంతవఱకు నూతనసంస్కరణములచేత నభివృద్ధినొందింపక పూర్వగ్రంథస్థనిబంధనలచేత సాకల్యముగ నిర్బంధించినచో దేశభాష లభివృద్ధిఁ గాంచఁజాల వని కొందఱుపండితులు దలంచుచున్నారు. మఱికొందఱు ప్రాచీననిబంధనముల నతిక్రమించినచో నపభ్రంశసాంకర్యముచేత దేశభాషల గౌరవము నశించు నని తలంచుచున్నారు. ఇట్టిసందేహమున భాషకు నూతనసంస్కారము లావశ్యకములా ? అనావశ్యకములా ? ఆవశ్యకములైనచో నెంతవఱకు నూతనసంస్కారము చేయవలసియున్నది యనువిషయములు ప్రకృతమున విమర్శనీయములై యున్నవి. ఈ విషయములో నా బుద్ధికోలఁదిఁ గొంత విమర్శించెదను.

వ్యవహారములో నుండెడి ప్రతిభాషయుఁ గాలక్రమమున మారుచుండెడి స్వభావముకలది. కొంతకాలము సంస్కృతభాష వ్యవహారములో నుండె నని కొన్ని కారణములచేత నిశ్చయముగాఁ జెప్పవచ్చును. అది యెట్లనఁగా మహాభాష్యములోఁ బతంజలి శబ్దప్రపంచవిషయమును జూపునపుడు, "మహాన్‌శబ్దస్య ప్రయోగవిషయః, సప్తద్వీపా వసుమతీ, త్రయోలోకాః, చత్వారోవేదాః," అని చెప్పెడి గ్రంథసందర్భముచేత వేదేతిహాసపురాణాది గ్రంథరూపప్రపంచము కంటె సప్తద్వీపవసుమతిని, లోకత్రయమునువేఱుగఁ బ్రదర్శించెను. అది వ్యావహారికభాషను గూర్చి యని యతని యభిప్రాయ మని చెప్పకతీరదు. మఱియు సకలశాస్త్రకర్తలును, శక్తిగ్రాహకమూర్ధన్యముగ వ్యవహారము నంగీకరించిరి. ఈభాష వ్యవహారములో లేకుండినచో వ్యవహారము సంస్కృతభాషలో శక్తిగ్రాహక మని చెప్పుటకవకాశ ముండదు. పాణినిసూత్రములలో "ప్రాచాం" "ఉదీచాం" అను పదములును నీ భాషయొక్క వ్యావహారికతను, స్పష్టపఱుచుచున్నవి. అనేకవ్యాకరణములచేత బోధింపఁబడు సాధుత్వభేదము భాషయొక్క మార్పుచేత లభించినరూపభేదములను సూచించుచున్నది. ఇంతయేల ? ఏకవ్యాకరణము ననుసరించిన పాణినిపతంజలుల కాలములో "త్వత్కపితృకః, త్వకత్పితృకః", అని భిన్నరూపము లున్నట్టు లనుభవ మున్నది. పాణినికాలమునకు వెనుకఁ గొంతశబ్దప్రపంచము మార్పు నొందుటచే దానిని సంస్కరించుటకై వార్త్తిక

ఈయపభ్రంశములు ప్రాకృతభాషలో సాధువులుగ వ్యవహరింపఁ బడినవి. ఇట్టి యపభ్రంశములు ప్రబలుటలో నొక్కొక్క దేశమున నొక్కొక్కవిధమున వ్యాపించినవి. సాధుశబ్దము లన్ని దేశములందు విదితములై యున్నవి. సంస్కృత లదివ అను గ్రంథములలో వాడుకచేయఁబడు శబ్దములను, సర్వదేశములందును శిష్టులచే వాడుకచేయఁబడు శబ్దములను వేరుగాఁదీసి వానికి లక్షణములు చేసినట్లుతోఁచుచున్నది. ఈయంశము "సస్త్యద్వీపావసుమతీ" అను పూర్వోక్తభాష్య గ్రంథమువలన ను, "యద్యపి గావ్యాదయోపి లోకే విదితాః। తథాపి తేన సర్వలోకవిదితాః। ప్రతి దేశం భిన్నత్వా దపశబ్దానాం। లోకశబ్దశ్చాయం సర్వస్మిఁల్లోకే వర్తతే। సంకోచకాభావాత్। అత స్సర్వలోకప్రసిద్ధానాం గవాదీనాం మిత్యర్థః" అను హరివృత్తి గ్రంథమువలనను, స్పష్ట మగుచున్నది. కాలక్రమమున సంస్కృతభాష వ్యవహారములో నష్టమైనది. అపభ్రంశభాషలు దేశభేదముచేత భిన్నభిన్నములైనవి. శిష్టులును, యజ్ఞాదికర్మకాలములం దప్పఁ దదితరకాలములలో నీయపభ్రంశభాషలను వాడుకచేయుచుండిరి. అప్పటి ప్రాజ్ఞులు ప్రచురముగా వ్యాపించిన యాదేశభాషలను సంస్కరించి యాభాషలలోను గ్రంథములను వ్రాయఁదొడంగిరి. అప్పుడు ప్రాకృత గ్రంథము లనేకములు వ్యాపించినవి. ప్రస్తుతము బంగాళా భాషను సంస్కరించి యందు నూతనగ్రంథములు వ్రాయుట యెల్లరకుం దెలిసినవిషయమే. ఇట్లే ప్రాచీన కర్ణాటమనియు నూతనకర్ణాటమనియు విభాగము గలిగినది. ప్రకృత మగునాంధ్రభాష లోను "దేశ్యము" "గ్రామ్యము" అని విభాగించిరి. ఈ విభాగమునకుఁ దాత్పర్య మాలోచింపఁగా నాంధ్రదేశమునం దంతటను వాడుకలోనుండు పదములు దేశ్యములనియుఁ, గొన్నికొన్ని గ్రామములలో మాత్రము వాడుకచేయఁబడు పదములు గ్రామ్యములనియు, గ్రామ్యపదములను గ్రంథములలో వ్యవహరించినచో నాగ్రంథములాంధ్రదేశమునం దంతటను విదితములుకావు గనుక వానిని విడిచి దేశమం దంతటను దెలిసికొనఁదగు దేశ్యపదములను వ్యవహరించుట సకలాంధ్రదేశోపకారమనియుఁ, బ్రాచీనుల యభిప్రాయ మని నిశ్చయింప నవకాశముకలదు. నగరములందును, నగరప్రాంతగ్రామములందును, వాడుకచేయఁబడుభాష దేశ్యమనునట్టి కేతన కిదియే యభిప్రాయ మని చెప్పవచ్చును. ఎట్లనఁగాఁ బట్టణములలో నుండుజనులకుఁ బరస్పరసంబంధము కలిగినట్లు పల్లెలలోనుండువారి కుండదు. పరస్పరసంబంధమున్నప్పుడు భాష యేకీభవించుట కవకాశము గలదు గాన నట్టిభాష దేశవిదిత మని కేతనయూహించినట్లు చెప్పవచ్చు. అట్లు కాని

-చో దేశ్యశబ్దసారస్యమునకు భంగముకలుగును. ప్రస్తుతకాలమునం దాంగ్లభాష ప్రచుర ముగావ్యాపించుటచే నుదేశము లేకీభవించుచున్నవి. దేశములలోఁ బరస్పరసంబంధ ములుప్రబలుచున్నవి. కావునవలన గ్రంథస్థము లగు దేశ్యములకన్న దేశమందంతటను విదితమైన వ్యావహారిక భాషాప్రపంచము హెచ్చెగెసది. ఇంతకుమున్ను గ్రామ్యములని నిరాకరింపఁబడిన శబ్దములలో ననేకశబ్దము ల సకలదేశవిదితములై దేశ్యములని వ్యవ హరింపఁదగియున్నవి. ఇట్టియవస్థలోఁ బూర్వులయుద్దేశముల నాలోచింపక వారు చెప్పినమాటలను యథాశ్రుతముగఁ బరిగ్రహించి ప్రస్తుతము దేశ్యములుగానున్నను, బూర్వులట్లు వ్యవహరింపలే దనుకారణమున వానిని నిరాకరించినచోఁ గాలస్వభావము చేత మారుచుండెడి భాషలోఁ గొంతకాలమున కీభాషాప్రపంచమంతయు, గ్రంథము లలోఁ జేరకుండుటచే నశించి నిరుపయోగమగును. ఇట్టి భాషాప్రపంచమును నిరు పయుక్తముగఁ జేయుటయుచితమా యనునంశము ప్రాజ్ఞు లాలోచింతురుగాక, సంస్కృ తభారతాదిగ్రంథముల నాంధ్రీకరించిన యాదికవులయుద్దేశము నాలోచింపుఁడు. సంస్కృతభాష యందఱకుం దెలియుట కష్టముకాన దానినాంధ్రీకరించినచో భార తాదులలోని విషయము లాంధ్రదేశస్థుల కందఱకును సుగ్రహము లగుననియేకదా ? వారియుద్దేశము. ప్రకృత కాలమునఁ బ్రసిద్ధము లగుశబ్దములను విడిచి పూర్వకాల ప్రసిద్ధము లగుపదములను మాత్రము వాడుక చేయుచుండినచోఁ గొంతకాలమునకు సంస్కృతభాషాగ్రంథములను బోలి యాంధ్రభాషాగ్రంథములును దుర్బోధము లై సర్వసామాన్యముగా నుపయోగింపఁ బడకుండుటచేతఁ గ్రమముగాఁ బూర్వులయుద్దేశ ములు నిష్ఫలము లగును, భాష యభివృద్ధిచెంద నవకాశముండదు. అసంస్కృత ముగా నీవ్యావహారికభాషతో గ్రంథములు వ్రాసినచో నియమములేక భాషాగౌర వము చెడునని శంకింపవచ్చును. కాని వ్యావహారికభాష నారీతిగనే యుపయో గించి నప్పుడే యట్టిదోషము ప్రకృత వ్యావహారికభాషలో సకలదేశ విదితములును, కర్ణసుఖకరములును నగుశబ్దముల నుపయోగించి క్రమముగ సంస్కరణము గావిం చినచో నట్టిదోషమున కవకాశముండదు. ఇట్టి సంస్కరణము సంస్కృతభాషయం దున్ను గానవచ్చుచున్నది. అదెట్లన, "తనుగాత్ర" యనుశబ్దము స్త్రీబోధకమైన ప్పుడు "తనుగాత్రా"యని యుండవలయునని మునిత్రయమతము. కాలక్రమమునఁ గాళిదాసాది మహాకవులు "తపతి తనుగాత్రి మదనః" అని యిట్టులీకారాంతముగాఁ బ్రయోగింప వాని ననుసరించి వామనుఁడు "అంగగాత్ర కంఠేభ్య ఇతి వక్తవ్య"

ష్యని తత్సాధుతాబోధక మగువార్త్తికమును రచించెను. ఇట్లే "సుభ్రు" అను హ్రస్వాంత సంబోధనాంతము మునిత్రయానభిప్రేత మైనను "హాపితః క్వాసి హేసుభ్రు" అనుభట్టిప్రయోగాదుల ననుసరించి ముగ్ధబోధము మొదలగు వ్యాకరణములలోఁ దత్సంస్కార మొనరించిరి. ఇట్లనేక ప్రయోగములు నిటీవల మహాకవులు వ్యవహరింప వాని ననుసరించి సంస్కరణములు జరిగినట్లు తత్తద్గ్రంథపరిశీలనశాలులకు స్పష్టమగును. ఆంధ్రభాషయందును నాయాకాలములందలి నూతనమహాకవిప్రయోగముల ననుసరించి నూతనసంస్కరణములు జరిగినట్లు నిదర్శనములు కలవు. ఇప్పటికిని వ్యాకరణనిబంధనములకు మీరినమహాకవిప్రయోగము లనేకములు కలవు. గ్రామ్యంబు లైనను నార్యులచేఁ బ్రయుక్తము లయినచో గ్రామ్యంబు లని పల్కుచిన్నయసూరి యట్టి ప్రయోగములకు సాధుత్వము నంగీకరించెను. ప్రస్తుతకాలమునందు మహాకవులు రసానుగుణముగ గొన్నిశబ్దములను వ్యవహరించినచో నవియునునార్యప్రయుక్తములై సాధువులు కాకపోవునా? ప్రాచీనకవుల కట్టిస్వాతంత్ర్య మొండుటకును, బ్రకృతకవులకు లేకుండుటకును, గారణ ముండునా? గ్రంథకర్త్తలు కాకుండినను బ్రాజ్ఞులగు నాగరకు లార్యులు కాకుందురా? వారి వ్యవహారము గూడ నేలగ్రామ్యము కాఁగూడదు? కాన నాంధ్రభాషాభివృద్ధియం దుత్సాహముగల మహాకవు లావశ్యకమైన ప్రాచీననిబంధనముల మీఱక యిదివఱకు గ్రంథములలోఁ బ్రయోగములు లేకపోయినను బ్రకృతమందాంధ్రదేశమం దంతటను నాగరకవ్యవహారప్రసిద్ధములును, శ్రవణసుఖకరములును, రసానుగుణములును, నైననూతనప్రయోగములను జేర్చి రసవత్తరములైన కావ్యములు రచించినచోఁ గాలక్రమమున నవియును మహాకవిప్రయోగములై సంస్కరణార్హము లగును. అట్లయిన భాషయభివృద్ధిచెందును. "పురాణమిత్యేవ నసాధుసర్వం నవీనమిత్యేవ నచావ్యవద్య" మ్మనెడి సూక్తిని స్మరింపుఁడు. సామాన్యజ్ఞానముతో గ్రంథములం జెప్పఁబూని కావ్యగుణముల గమనింపక యుచ్ఛృంఖలత నవలంబించి నూతనప్రయోగముల నుపయోగించుచుఁ గోశముల నుండి పదములను సంగ్రహించి యర్థముండినను, లేకపోయినను, రసముండినను లేకపోయినను, భాషను చందస్సులో నిముడ్చుటయే కవితాధర్మమని యెంచి గ్రంథములువ్రాయుటయే కవితకు వైరూప్యమును దెచ్చునుగాని రసపుష్టియుండినచో నితరములేవియును గవితావైరూప్యసంపాదకములు కావు. నూతన శబ్దముల నుపయోగించినచో నప్రయుక్తదోషము వచ్చునని శంకింపఁగూడదు. అప్రయుక్తము లవిదితములై

యర్థోపస్థితివిలంబమును గల్గించిన రసస్ఫూర్తి ప్రతిబంధకము లగుననియే యప్రయుక్తత్వదోష మనువారియభిప్రాయము గాని యవి ప్రత్యవాయహేతువు లని కాదు. నూతనప్రయుక్తములు శీఘ్రార్థోపస్థితిజనకము లైనచో నచట దోషమున కవకాశ ముండదు. కాన గ్రామ్యము లని యిదివఱకు నిరాకరింపఁబడె నను భయమును విడిచి సర్వజనవిదితములును నాగరకవ్యవహృతంబులును, రసానుగుణంబులును నగునూతనశబ్దములను జేర్చి మహాకవులు గ్రంథముల వ్రాయుట ప్రకృతకాలోచితమును, భాషాభివృద్ధికరమును నగును. ఆగ్రంథములు రసికాహ్లాదకరము లగునప్పుడు గ్రాహ్యములు కాకమానవు. ప్రాచీననిబంధనములకన్నిటికి లోఁబడి వ్రాసినను, రసికజనాహ్లాదకములు కానిచో నవి గ్రాహ్యము లని ఘోషించినను, గ్రాహ్యములుకావు. గ్రాహ్యత్వాగ్రాహ్యత్వములకు రసతదభావములే ముఖ్యకారణములు "అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్య" మ్మను ప్రాచీనకావ్యలక్షణమును నిరసించి "వాక్యం రసాత్మకం కావ్య" మ్మనెడికావ్యలక్షణమును బరిష్కరించిన విశ్వనాథపంచాననున కిదియే యభిప్రాయ మని నిశ్చయింపవచ్చును.

— అసభ్యవర్ణనములు.

శృంగారరసప్రధానము లగు ప్రబంధములు కలవు. వ్యంగ్యమర్యాద ననుసరించినంతవఱ కవి సరసములగును. వ్యంగ్యమర్యాద నుల్లంఘించి వాచ్యవృత్తికి సన్నిహితమైనవు డవి వైరస్యమును బుట్టించును. కాలభేదముచేత నొక్కొకయంశము తత్కాలమునం దాహ్లాదకమైనను గాలాంతరమున జుగుప్సాకర మగును. కొన్నికాలములలోఁ గొందఱు ప్రధానపురుషు లతికాముకులై యుండఁ దదనుయాయులు వారిప్రీతికై యౌచిత్యమును విడిచి యాప్రధానపురుషుల యుద్దేశానుకూలముగఁ బ్రవర్తించి వారియుల్లాసానుసారముగ మార్దవమును మించిన శృంగావర్ణనలను జేయుచు వచ్చిరి. క్రమముగా నిదియే కవితాధర్మ మని యెంచి రహస్యమునఁ గులాంగనలు దమభర్తలను గూడునపుడు నేయంశములను ముచ్చటించిన లజ్జను జుగుప్సను బొందుదురో యట్టియంశములను గ్రంథములలో వర్ణింపఁదొడఁగిరి. అట్టియంశములు విటవేశ్యాసంఘములలో సొంపుగనుండును గాని నాగరకులయొక్కయు గులాంగనలయొక్కయు, సంఘములలో జుగుప్సాకరములును, లజ్జాకరములును గాకమానవు. ప్రకృతకాలమున స్త్రీవిద్య క్రమమున నభివృద్ధిఁ గాంచుచున్నది. ఇట్టిసమయమున నాగరకతగలవారి కేయంశములు

వర్ణ్యములగునప్పుడు లజ్జాజుగుప్సాదులు కలుగకయుండునో యట్టివర్ణనలతో నుండుట యుచితము. కాని విటవేశ్యాదిసంఘములలో మాత్రము ముచ్చటింపఁ దగిన వర్ణనములతోఁ గూడియుండుట యుచితముకాదు. ఆలంకారికు లట్టియంశముల నర్థగ్రామ్యములఁగాఁ బరిగణించి నిరాకరించిరి. అర్థగ్రామ్యతయుఁ గాలభేదముచేత మారుచుండును. ఆలంకారికులకాలముకంటెఁ బ్రకృతకాలమున నాగరకతవృద్ధి నొందుచుండుటచే మఱికొన్నిటి నర్థగ్రామ్యములలోఁ జేర్చి గ్రంథములందు నిరాకరించుటవలన నాగరకత యభివృద్ధినొందఁగల దని తలంచెదను.

—అర్ధానుస్వారశకటరేఫములు—

భాషయనఁగా స్వాభిప్రేతార్థమును నితరులకు వ్యక్తపఱుచుటకై యుచ్చారితవర్ణసమూహము కాని వర్ణానురూపకరేఖాసముదయము కాదు. ఈనిర్వచనమును, మహాభాష్యమునందుఁ బతంజలి "యే నోచ్చారితేన సాస్నాదిమానర్థః ప్రతీయతే సశబ్దః" అనుగ్రంథముచే స్పష్టపరిచెను. "ఉచ్చారితఏవశబ్దః ప్రత్యాయకో నానుచ్చారితః" అను భాష్యగ్రంథముగూడ నీనిర్వచనమునె సూచించుచున్నది. పూర్వకాలమునఁ గొన్నిభాషలు లిపిలేక కొంతకాల ముండినవి. మఱికొంతకాలమునకు లిపికల్పింపఁబడినది" యను చరిత్రాభిజ్ఞులవ్యవహారమును నీయంశమునే పోషించుచున్నది. ప్రస్తుతకాలమునఁ గొన్నియారణ్యభాషలకు లిపిలేదనునట్టి యనుభవము పైవిషయమును దృఢపఱుచుచున్నది. ఈనిర్వచనమును బట్టి చూడఁగా నుచ్చారణభేదము లేనిచో లిపిభేదము శబ్దభేదప్రయోజకము కానేరదు. అట్లుకానిచో సంస్కృతాంధ్రద్రావిడాది లిపులచేత ననుమితమగు నొక్కసంస్కృతశబ్దమునకు లిపిభేదముచే భేద ముండవలయును. అట్లు భేద ముండుట యనుభవసిద్ధము కాదు. ప్రకృతకాలమున నర్ధానుస్వారరేఖ యుచ్చారణభేదజ్ఞాపకము కాకుండుటచే నిది యనావశ్యకము. విమర్శింపఁ గొన్నిచోట్ల నీయర్ధానుస్వార మర్థవిశేషప్రతీతికి సహకారియగుచున్నది. పుస్తకము చూచువాని కట్లుపయోగకరమైనను, నొకరుచ్చరించుదానిని వినెడువానికీయర్ధానుస్వారరేఖ యేమియు నుపయోగింపలేదు. "ఉచ్చారితఏవ శబ్దః ప్రత్యాయకో నానుచ్చారితః" అనుభాష్యమున కర్థపర్యాలోచనముచేసినచోఁ బుస్తకమును జూచువానికిని నుచ్చారణము లేనపుడర్థప్రతీతి యుండదు గాన యుచ్చారణములో భేదగ్రాహకము కానియీయర్ధానుస్వారానుమాపక రేఖ యందఱకు నుపయోగ

శూన్య మని చెప్పవచ్చును. ఈయర్ధానుస్వారరేఖ పూర్వాచ్చు ననునాసికగా నుచ్చరించుటలో సాయపడును. దానిని బట్టి యనునాసికగా నుచ్చరింపఁబడిన యచ్చు విశేషార్థప్రతీతిలో సహకారి యగును. అందువలన దీనియుపయోగము స్పష్టమని శంకించిన శంకింపవచ్చును. కాని యట్లుస్పష్టోచ్చారణ ముండినకాలమున నదిసార్థకమైయే యుండెను. అట్టియుచ్చారణము లేనియిక్కాలమం దది నిరర్థక మని చెప్పుటకు సందేహముండదు. అనునాసికపాఠపరిభ్రంశ మాంధ్రభాషలోనేకాక సంస్కృతభాషలోఁగూడ నున్నట్లు కానవచ్చుచున్నది. కనుకనే "చక్రింస్త్రాయస్వ" "హారాంస్తారాన్" "సంస్కృతమ్" మొదలగు లక్ష్యములలోఁ బ్రథమవిహితమైన యనునాసికనువిడిచి యనునాసికాభావపక్షమున విధింపఁబడిన యనుస్వారఘటితరూపములు మాత్రమే కవులచేత వ్యవహరింపఁబడుచున్నవి. అనునాసికపాఠము భ్రష్టమైనట్లు "ప్రతిజ్ఞానునాసిక్యాః పాణినీయాః" అను సిద్ధాంతకౌముదీవ్యాఖ్యానావసరమున లఘుశబ్దేందుశేఖరమున నాగేశోపాధ్యాయునిచే వ్రాయఁబడియున్నది. ఇట్లేయర్థవిశేషప్రత్యాయకమైనను ద్విత్వస్వరపాఠము లౌకికసంస్కృతభాషలో భ్రష్టమైనట్లు సర్వానుభవసిద్ధమైయున్నది. అనునాసికపాఠపరిభ్రంశము లోకమందునేకాక వేదమందుసైతము కానవచ్చుచున్నది. తైత్తిరీయప్రాతిశాఖ్యలోఁ బదునేనవయధ్యాయమున 1, 2 సూత్రములందును, దదితరస్థలంబులందును, బెక్కుచోట్లఁ గనబడుచున్నది. ఇట్లుచ్చారణభ్రంశమగుటచే నుచ్చారణములో భేదము లేనప్పు డర్ధానుస్వారానుమాపకరేఖ శ్రమమాత్రఫలకమని పండితులకు గోచరింపకపోదు. ఇఁకనీయర్ధానుస్వారము శాస్త్రబోధిత మగుటచే దీనిఁబరిత్యజించుట యుచితము కాదని కొందఱు శంకింపవచ్చు. కాని యార్యులచే మూర్ధన్యభాషగా నంగీకరింపఁబడిన సంస్కృతభాషలో వర్ణద్విత్వమును బోధించు పాణిన్యాదిమునివిరచితశాస్త్రములకు "నహి వ్యంజనాత్పరస్యైకస్యానేకస్య వా ఉచ్చారణే విశేషః"అనుమహాభాష్యకారప్రత్యాఖ్యానమువలన నుచ్చారణవిశేషము లేనపు డట్టివర్ణలేఖనము కాని యట్టివర్ణముల బోధించుశాస్త్రముకాని పరిత్యాజ్య మని సూచింపఁబడియున్నందున నట్టిపరిత్యాగము దోషము కాదని సమాధానము చెప్పవచ్చు. ఇఁక నర్ధానుస్వారమువలనఁ గలుగువిశేషార్థనిర్ణయ మెట్లుగలుగు నని యందురేని నానార్థకశబ్దప్రయోగములలో విశేషార్థనిర్ణాయకము లగుప్రకరణాదులచేత గలుగునని గ్రహించునది. ఇట్లే శకటరేఫ మనావశ్యకమని యూహించునది. ఆలోచింప నీశకటరేఫార్ధాను

స్వారములు భాషాచరిత్రమును దెలిసికొనుటకుఁ గొంతసహాకారు లగుచున్నవి. కాని యాయుపయోగము ప్రస్తుతమున నుండెడి యాంధ్రవ్యాకరణాదులవలన సిద్ధించును. అట్లుసిద్ధింపనివిషయములలోఁ బ్రకృతకాలమం దెవరైన విద్వాంసులు శకటరేఫార్ధానుస్వారములవలనఁ దెలియఁదగిన భాషాచరిత్రగ్రంథము నొక దానివ్రాసి మిగిలినవారికీనిరర్థకశ్రమను దగ్గించినచో వారియుపకారము సర్వజన శ్లాఘనీయ మని తలంచెదను.

— సంధి —

ఇఁకను సంధినిగురించి విమర్శించి చూతము "సంహితైకపదే నిత్యా నిత్యా ధాతూపసర్గయోః। నిత్యాసమాసే వాక్యేతు సా వివక్షా మపేక్షతే" యనునభియుక్తోక్తివలన సంధి వాక్యమునం దైచ్ఛికమని లభించుచున్నది. అయినను సంధి లేకుండుట కావ్యదోష మని యాలంకారికులు వక్కాణించిరి. దోషమనఁగా రసభంజకమని వారి నిర్వచనము. ఈనిర్వచనమును బట్టి చూడ రసభంజకము కానిచో విసంధి దోషము కాదని లభించుచున్నది. కనుకనే ఖేదాశ్చర్యాదికము ద్యోత్యముకావలసినచోట విసంధి దోషము కాక గుణమగు ననియు వక్కాణించిరి. కొన్నిచోట్ల విసంధి రసపోషకమగునని యాలంకారికుల ముఖ్యాభిప్రాయమైయున్నప్పు డనియమముగా విసంధిని వాడుకచేసినచో విసంధివలన గలుగు రసపుష్టికిఁ గొన్నిచోట్ల భంగముగలుగును. కనుక నిట్టి వ్యవస్థకై సంధి యావశ్యకము. ఇంతియకాక సంధి ప్రస్తుతవ్యవహారములో నుండఁగా దానిఁబరిత్యజించుట యుచితముకాదు. దీర్ఘవాక్యములలో నూపిరి చాలనప్పుడు విసంధి సహజమగుటచే దానిఁ బరిత్యజించుట శక్యముకాదు. వాక్యాంతమున విసంధి దోషము కాదనెడి వారికి దీర్ఘవాక్యము లుండఁగూడదని యభిప్రాయమని యూహింపవచ్చును. అట్టిదీర్ఘవాక్యములు విలంబముగా నర్థోపస్థాపకము లగుటచే రసస్ఫోరకములును గావు. కావ్యము రసజీవిత మని యెల్లరకుం దెలిసినవిషయమే. వాక్యమధ్యమున నన్నిగ్రంథములందును, కుళకస్థలములలో విసంధి యంగీకరింపఁబడినది. కుళకము షష్ఠ్యంతములలోఁ గవులచేత వాడుకచేయఁబడినది. కాని నన్నయభట్టు వాడుక చేసినట్లు కానరాదు. ఈకుళకము రసానుకూలము కాదు. కుళకము వాక్యరూపవిశేషణగతిలో నుండినచో రసాపకర్షకముకాదు. సమాసములో సంహిత నిత్యమనుటవలన దీర్ఘసమాసము లుండఁగూడదని స్పష్టమగుచున్నది. అట్టిదీర్ఘసమాసములను వాడుకచేసినచోట నూపిరిచాలనప్పుడు విసంధి సహజముగా రాక

మానదు. అది ప్రాచీనులయుద్దేశమునకు విరుద్ధమును, రసభంజకమును గాన దీర్ఘసమాసము లుండుట మంచిది కాదు. మఱియునచ్చులు లేకుండ హల్లుల నుచ్చరించుటలో నెంతకష్టమో హల్లులులేకుండ నచ్చుల నుచ్చరించుటలో నంతకష్టమున్నట్లనుభవసిద్ధమైయున్నది. సంధిలేకుండఁ గొన్ని యజాదిపదముల నొకయూపిరితోఁ బలుకునప్పు డట్టికష్టము సంభవింపక మానదు. పదములను భిన్నభిన్న శ్వాసములతో నుచ్చరించినచో శాబ్దబోధసామగ్రీఘటక మగుసన్నిధిలేకుండుటచే బోధము కలుగకపోవును. సాన్నిధ్యానుసంధానముచేఁ గలుగునదియందు లేనియాసాన్నిధ్యానుసంధానము చేసికొనుటయే క్లేశమని చెప్పవచ్చును. సంధిచేయకుండ నుచ్చరించినచోఁ బదము లసందిగ్ధముగ సాధారణజనులకును గ్రహింపఁదగియుండును గనుక సంధిని విడుచుట యుచితమని కొందఱయభిప్రాయము కాని యది బాగుగా నాలోచింప నప్రశస్తమని స్పష్టమగును. ఎట్లన శక్తిగ్రాహక మూర్ధన్య మగువ్యవహారమువలనఁ బ్రథమమున వాక్యములందే శక్తిగ్రహము గలుగును. పిమ్మట బోద్ధల కావాపోద్వాపములచేఁ బదములందు శక్తిగ్రహము గలుగును. పదశక్తిగ్రాహకము లగునావాపోద్వాపములే పదముల నసందిగ్ధముగ బోధించును. కనుక విసంధి పదములయసందిగ్ధత కసాధారణకారణము కాదు. మఱియును సంధియనేకస్థలములలో శ్లేష కుపజీవ్యమై యున్నది కావున సంధి యనేకోపయోగములు కలదగుటచేతను, సంధివిడుచుటలో లాభము విశేషించి కనుపింపకపోవుటచేతను, సంధిని దృజించుట యుచితము కాదని తలంచెదను.

తాతా-సుబ్బారాయశాస్త్రి.

గ్రామ్యవాదుల భాషాపవాదము.

హరిహరీ! మనగ్రాంథికాంధ్రభాష మరణించినదా? ఎప్పుడు? ఎవ్వరును వినలేదే? ఈయాకస్మికోపద్రవ మేల కలిగినది? ఈనడుమ భాష కస్వస్థతయని కూడ వినలేదే. ఆరోగ్యముగనే యున్నదని యందఱుఁ జెప్పుకొనుచుండిరి కాదా! అందులో నలువది యేఁబది సంవత్సరములనుండి మఱింత నీరోగస్థితిచే విరాజిల్లుచున్నదే! దేహదార్ఢ్యము కలిగి హృదయోల్లాసము కలిగి చకచకలాడుచు నెక్కడఁజూచినఁ దానయై ప్రకాశించుచున్నది కదా! మునుపటి తట్టరాగిడులతో, బుట్టకొప్పులతో వెఱ్ఱిగ సింగారించుకొనుట మాని నూతననాగరకతకర్హములైన యొకటిరెండు భూషణములు మాత్రమే ధరించి ముసిముసి నగవుల మిసమిసలతో బుగ్గగులాబుల బుగబుగలతోఁ గన్నులపండువు సేయుచున్నదే! ప్రస్తుతకాలానుసారముగఁ బ్రస్తుతజనచిత్తరంజకముగఁ బ్రాచీనబడబడాయనూనశబ్దాడంబరములు, సందిగ్ధసంభాషణములు వివిధాభిప్రాయప్రకాశకవచోవైఖరులు నాంతరంగకాఠిన్యము వదలుకొని పువ్వులవలె నవ్వులవలె మృదులములైన లలితములైన ముద్దుముద్దుపలుకులతో—స్పష్టములై స్వచ్ఛములైన దాఁపఱికములేని విడివిడిపలుకులతో నేకాభిప్రాయబోధకము లగు టకుటక్కుమను నూటిపలుకులతో—ననఁటిపండొలిచి చేతఁబెట్టినట్లు కులుకుచుఁ గులుకుచుఁ బలుకుచున్నది కదా! కొందఱను దనచుట్టుఁ గూర్చుండఁబెట్టుకొని వారికిఁ జిత్రచిత్రకల్పనలు గలస్వకపోలకల్పితకథలను—నేదేని పరభాషాకథలను—సరసముగ సమంజసముగ సందర్భముగఁ జెప్పి హృదయరంజన మొనర్చుచున్నదే! మఱియొకచో నాటకరంగములఁ జేరి బంగరుగజ్జెలు గట్టుకొని తాండవమాడుచు ద్రష్టలను గూడఁ దెయితక్కలాడించుచున్నదే! మునుపటి టెక్కు, మునుపటి బిగింపు, మునుపటి "నన్నుముట్టికొనకుఁదనము" విడిచి యాంగ్లేయభాషలో నున్న ప్రకృత్యాదిశాస్త్రములలోని విలువగల పదార్థముల నొడిలో వైచికొని తెచ్చి మనకుఁ గాసంత కాసంతగఁ గోరుముద్దల క్రిందఁ బెట్టి నోరూరఁ జేయుచున్నదే! ఎక్కడఁ జూచినఁ దానయై సభాముఖముల నీతినిగూర్చి, రాజభక్తిని గూర్చి, తన సేవనుగూర్చి సింహఘోషమున నుపన్యసించుచున్నదే! లోకవార్తాబోధనమున జనులకు లౌకికజ్ఞానసంపద నీయఁదలఁచి యిటు బ్రహ్మపురము మొదలు

కొని యటుబొంబాయివఱకు నొక్కటేమ్రోఁతగఁ బ్రతిధ్వనులిచ్చునట్లుగఁ బలుకుచున్నదికదా! తననివాసముకొఱకుఁ బట్టనమనక, పల్లెయనక యవకాశమున్నంతవఱకుఁ గొన్ని స్థలములందు మందిరములను గట్టినదే! కొన్ని చోటులఁ గట్టుచున్నదే — మఱి కొన్ని చోటుల శంకుస్థాపనమునకు యత్నించుచున్నదే! బ్రదుకఁదలఁచి—చిరకాలము బ్రదుకఁదలఁచి—శాశ్వతముగ బ్రదుకఁదలఁచి, బ్రదుకనఁగ నింతపామరత్వమునఁ బ్రాఁకులాడుభాష మరణించిన దని గ్రామ్యవాదులు కఠోరముగఁ బలికిరా! పాపము శాంతించునుగాక !!

శత్రుత్వమున్న యెడల సాధించురీతిని సాధింపవలయును గాని చావువార్తలు వైతురా? నోటి కంకదని, వెగటని, కటువని, కొఱుకఁబడదని, పాషాణమని భాష ననేకవిధముల దుర్భాషలాడినారు. ఈవాగ్దోషము చాలదా? భాషను సేవించి, పూజించి, దానిసాన్నిధ్యముననే నిల్చి, దానికిఁ బామరజనస్పర్శముచే నపవిత్రత గలుగకుండఁ గాపాడుచు, దానికి శక్తివంచనము లేకుండ సర్వోపచారములు సేయుచు, దానికటాక్షమువలననే జీవయాత్ర నడపుకొనుచు, దానికై తమతనువులను బ్రాణముల నర్పింపఁదలఁచి పాటుపడుచుండు పండితోత్తములను బుంఖానుపుంఖముగఁ దిట్టినారు. ఈపండితద్వేషము చాలదా? భాష చచ్చిన దని నోరారఁ బలికినఁ గాని పగ తీఱలేదా ?

పేరు లేని సామాన్యజనుని యథార్థమృతివార్తనే జనులు వెల్లడిసేయుటకిష్టపడరు కదా! మనజాతిలోని భూతభవిష్యద్వర్తమానప్రాణముల కన్నిటికిఁ బ్రాణమైన మనతెనుఁగుభాష చచ్చిన దనునసత్యవార్త వీరెట్లు నోటఁ బలుకుటకు సాహసించిరో! అంతటితో నూరకుండక యీవార్తను గ్రంథస్థము సేయుటకు వీరిగుండె లెట్లుతాళెనో? గ్రామ్యవాదులు విద్యావంతులు బుద్ధిమంతులు గాని నేఱుకారు. వారు బుద్ధిపూర్వకముగ నసత్య మాడువారు కారు. అందులో నిట్టిలోకోపద్రవకరమైన యసత్య మాడుదురా? ఈమాయ యేమో బోధపడకున్నది. భాషలోనే యీయింద్రజాలము నీకనుకట్టు నీద్విముఖత్వము నున్నదేమో? మనకందఱకు జీవకళలను గనఁబఱిచి వారికందఱకుఁ బ్రేతకళలు గనఁబఱచుచున్న దేమో? ఇంకొకచిత్రము! మ. రా. సెట్టి లక్ష్మీనరసింహముగారు, రావుసాహేబు గిడుగురామమూర్తిపంతులుగారు నొక్క యయ్యవారులయొద్ద విద్య నేర్చినవారే కద! ఒక్కతీరుపలు కాడువారేకద! ఒక్కదారిని బోవువారే కద! రామమూర్తిపంతులుగారికనులకు భాష మొద్దువలె నున్నది. లక్ష్మీనరసిం

హాముగారికనులయెదుట మిలమిలలాడుచున్నది. అందుచేతనేకదా! "Every living language is in a state of continuous growth and development, it is only when it becomes dead, that it becomes stationary Telugu is not a dead language." అని శ్రీలక్ష్మీనరసింహముగారు భాషకు జీవపత్త్రికను దయచేసియున్నారు. అన్యోన్యవిరుద్ధముగఁ బల్కునీగ్రామ్యవాదులలో మనకు సూత్రకారు లెవ్వరు? "గ్రీకుమిత్రు, బొప్పసుపా" ఇత్యాద్యలౌకికగ్రంథసంధానధురంధరు లగు లక్ష్మీనరసింహముగారా! వారికంటె వయోవృద్ధులుఁ బ్రాపంచికజ్ఞానవృద్ధులు నగురామమూర్తిపంతులుగారా? వీరిమాటలు నమ్మి భాష కుత్తరక్రియ లారంభింపవలసినదా? వారిమాటలు నమ్మి యుపచారక్రియ లారంభింపవలసినదా? కాని వీ రిట్టి చావు బ్రదు కెఱుఁగని మాటలు మాటలాడుచున్నారేమి? రామమూర్తి పంతులుగా రీదిగువవాక్యములలో భాషామృతిని స్పష్టపఱిచినారు. వారి "A memorandum on modern Telugu" లో "I understand that some of the educated men in the Telugu country are desirous of reforming the modern language and the old grammar and modern vocabulary. This is, in my opinion, unscientific, unnatural and impracticable. This is simply a quixotic method of reforming a language. It is like putting into the skull of a mummy the brains and eyeballs of a living body and hoping to make it think and see". మఱియొకచో నాగ్రంథమందె "The dead language of his poetry which he has substituted Etc.,Etc." మఱియొక చోట "Latin the old literary language of Italy has been dead and unintellegeble to the people (old literary Telugu is now like Latin)." మఱియొకచోట "The Pandit who has no sense of the correct usage of old words naturally commits serious blunders when he attempts to write in a dead languge". గ్రాంథికభాష మృతభాష కాదని మాయభిప్రాయము. ఏలయన గ్రాంథికభాషాపదములనే కొన్నికొన్నిమార్పులతో మనము మాటలం దుపయోగించుకొనుచున్నాము. మాటలలోని యీమార్పులనునవి వ్యాకరణజ్ఞానశూన్యత్వముచేతను, బలుకుబడిలోని తొందరచేతను, నిజమైన యుచ్చారణము తెలియకపోవుటచేతను, మఱికొన్ని యితరకారణములచేతను గలుగుచున్నవి. శబ్దములలోని యీదోషములు మనదోషమువలననే కలిగినవి. ఇట్టిదోషము లుత్తమవచనగ్రంథములలో వర్జింపవలసిన దని యూనివర్సిటీ వారు ద్రావిడభాషాసందర్భమున నిట్లు తీర్మానించియుండిరి. "That slang and

other similar irregular forms of expression which are either the result of violation of accepted rules of grammar or are produced by means of contractions or other modifications due to hurry, indifference and ignorance be declared to be unacceptable in dignified prose composition". ఇట్టి దుష్టరూపములు పదములకుఁ బూర్వోదాహృత కారణములవలన వచ్చియున్నంతమాత్రముచేత నాశబ్దములు పూర్వశబ్దములకంటె భిన్నములని చెప్పఁదగదు. అట్లుచెప్పుట మిక్కిలి యప్రాజ్ఞత. కుష్ఠరోగముచే నొకని కొడలంతయు వికృతరూప మొందియున్నను నాతఁడు మనుష్యుఁడే కాఁడా? నల్లనియాతఁడు శ్వేతరోగముచే వర్ణవ్యత్యాస మొందినంతమాత్రమున నాతఁడు మఱియొక్కఁ డగునా? కాలును దెగఁ గొట్టించుకొనినంతమాత్రమున నరుఁడు క్రొత్తయాతఁ డగునా? వీపుపైఁ బెద్దకంతి నూతనముగఁ గలిగిన నరుఁడు కంతికారణమున మఱియొకమానిసి యగునా? అటులే శబ్దము పైఁ జెప్పిన కారణములచే నడిమినడిమివర్ణములలో వ్యత్యాసదశ గలిగినఁగాని, రూపమునఁ గొంతహ్రాస మొందినఁగాని, లేక కొంతయాధిక్య మొందినఁగాని యదియే శబ్దముకాని వేఱుకానేరదు. కావున సంభాషణములోని శబ్దములన్నియు గ్రాంథికశబ్దములే యని యొప్పికొనక తీరదు. కాని యవి కొందఱు మనుజుల దంతములక్రిందఁ బడి నలఁగినవి; తెగినవి; సాఁగినవి; చప్పఁబడినవి. కానిండు! ఎటులైన నవి గ్రాంథికశబ్దములే. ఇట్టిదుర్దశ నందినయట్టి గ్రాంథికభాషనే మనము సంభాషణములో నుపయోగించుకొనుచున్నాము. ఏదీ? ఒక్క తెలుఁగుపదము— గ్రాంథికభాషలో లేనిది, గ్రామ్యభాషలో నున్నది, మీరు చెప్పఁగలరేమో యోజించుకొనుఁడు. అట్లుండుటకు సాధ్య మెట్లున్నది? కావున సంభాషణములో నుపయోగించుకొనుచున్న భాష గ్రాంథికభాష—చెడిన గ్రాంథికభాష—దురవస్థ నొందిన గ్రాంథికభాష యైయున్నది.

అట్టి గ్రాంథికభాషను సంభాషణములో వాడుక చేసికొనుచు "గ్రాంథికభాష మాటలలో నుపయోగింపఁబడునది కాదు, కావున నది చచ్చిన" దని వాదించుట ప్రాజ్ఞలక్షణమా? అది మననోటఁ బడకపోవుటచేతఁ జచ్చిన దనుట కంటె నోటఁబడుటచేతనే చావునకు సిద్ధమైయున్నదని యనుట యథార్థముగ నుండును గాదా?

బొబ్బిలిపాట బజారులో విని మాయింటిప్రక్కనుండి వారియిండ్లకుఁ బోవు నిద్దఱు జెట్లనుకొనుచుండిరి. "ఇజానగరం రాజు మామోసం చేసాడ్రా. బూసీతో

యాకమై పండంటిబొబ్బిలోరిని పాడుచేస్తాడ్రా." యని యొక్కఁ డనఁగ "బొబ్బిలోరు బొబ్బిలోరంటే నాకు బోదపల్లేదెవ్రా" యని యింకొక్కఁ డనెను. అంత మొదటివాఁడు "రామేణ మంతొాయిని రాఁవుడికి చీత యామాద్దన్నట్టుందిరా! బొబ్బిలోరనఁగ మఱేగత్తే మనపూరెలమోరేరా! శెన్న పట్టమాయన్ని మనపెద్దరాజుగారు దత్తుచేసుకొన్నట్టే బొబ్బిలిరాజుగారు మనరాజుగారి తాతగారినిగంబోర్లా దత్తుచేసుకొన్నారు. ఇది తాతల్నాటి కత" యనిపలికెను. ఈసంభాషణములోని పదములు గ్రాంథికపదములు కావా? పరమమూఢులు సహితము గ్రాంథికభాషాపదములనే యుపయోగపఱుచుకొనుచున్నారు. తప్పుగ నుపయోగపఱుచుకొనుటకు వారిమౌఢ్యమే కారణము. తప్పుగనో యొప్పుగనో పండితులు పామరులు నందఱును గూడ గ్రాంథికభాషాపదములనే యుపయోగించుకొనక తప్పదు. గ్రామ్యభాషలో నతిసులభముగ గ్రంథము వ్రాయసంకల్పించుకొనిన మ. రా. శ్రీ. సెట్టి లక్ష్మీనరసింహముగారు తమ "Greek myths" అనుగ్రంథము రెండవభాగమున 82 వపేజీలో 22పంక్తులలో 29 సంస్కృతపు మాట లుపయోగించిరి."రాజకీయవ్యవహారము, హ్రస్వాంగుఁ" డను మొదలగు సమాసముల సహితమొక్క మాటగనే గణించితిమి. మనమనసులోని గంభీరాభిప్రాయములను వెల్లడింపవలయు నన్న గ్రాంథికభాషకంటె మఱియొక దారి లేదు. ఏల? మాటలాడుకొనుభాషలో ననఁగ—గ్రామ్యభాషలో నేమంతపదజాల మున్నది! ఆహారనిద్రాసంగమ విషయికాభిప్రాయముల వెల్లడించుటకుఁ దగినకొన్నిమాటలేకాని యంతకంటె నెక్కుడు మాట లెక్కడివి? రాజసేవార్థములైన మాటలేవి? సభాసమర్థములైన మాటలేవి! దేవప్రార్థనాది కార్యార్థము లగుమాటలేవి? మతవిషయికము లగుమాటలేవి! నీతిప్రతిపాదకము లగుమాటలేవి! బహిఃప్రాపంచిక బోధకము లగుమాటలేవి! అంతర్ప్రాపంచిక జ్ఞానబోధకము లగుమాటలేవి! "రాజు"నకు గ్రామ్యమున నేమున్నది? "ఏలిక" యని యున్న దందురేమో? కాని "యేలిక" యని మాటలలో వాడుకొనుచుంటిమా? "మంత్రి" కేమున్నది? "మనుష్యు"న కేమున్నది? "ప్రాణము"న కేమున్నది? మనస్సు, దేవుఁడు, ధ్యానము, నీతి, వీధి, పుస్తకము, దయ, దానము, ధర్మము, సత్రము, వ్యవసాయము, (కృషియనునర్థమున) వేదము, పురాణము, ప్రపంచము, నీరము మొదలగు పదములకు గ్రామ్యమున నేమున్నవి? కూటికుడ్డమాటలతో గుడుగుడు గుంచములాడఁ దగిన గ్రామ్య భాషలో వేల

కొలఁది యిట్టి గ్రాంథికభాషాపదములను వాడుకొనుచు గ్రాంథికభాష వాడుకలో లేదని యనుటకు నో రెట్లు వచ్చినదో వింతగనున్నది! గ్రాంథికభాష నంతబహుళముగ నుపయోగించుకొనుచు నది లేకుండిన యెడల నొకని యభిప్రాయ మొకనికి వెల్లడికాకపోవుటచే మనమే చావవలసి యున్నప్పు డది చచ్చె నని పలుకుట భాషయెడలఁ బూర్ణమైన విశ్వాసఘాతుకత సూచించుచున్న దని మాయభిప్రాయము. నిత్యోపయోగములో నున్న భాష చచ్చిన దని చెప్పుటయు సూర్యుఁడు కాంతిహీనుఁ డని చెప్పుటయు నొక్కటియే. భాషచచ్చిన దనుమాట కేవలమసందర్భము. అహేతుకము.

సంస్కృతభాష మృతభాష యని సామాన్యాభిప్రాయమై యున్నది. కాని సంస్కృతభాషాపరిచయము పూర్ణముగ సంపాదించియున్న పాశ్చాత్యులలో మహనీయుఁ డగు (Max Muller) దొరగారు వేఱుగ నభిప్రాయ పడుచున్నారు. వారిమాటలను గ్రిందనుదహరింతును.

"Sanskrit, therefore, as a language spoken by the people at large had ceased to exist in the third century B. C. Yet, such is the marvellous continuity between the past and the present in India, that in spite of repeated social convulsions, religious reforms and foreign invasions, Sanskrit may be said to be still the only language that is spoken over the whole extent of that vast country." అని చెప్పియున్నారు. భరతఖండమునం దంతట నిప్పటి వఱకు సంస్కృత మొక్కటే సంభాషణమున కుపయోగింపఁబడుచున్న భాష యని కంఠోక్తిగఁ జెప్పినారు. సంభాషణార్హమైన భాష చచ్చిన దని గ్రామ్యవాదు లనఁగలరు; కాని గ్రాంథికభాషాపండితుఁ డగు (Max Muller) గా రనుటకు సాహసింతురా? అంతేకాక దాదాపుగ నన్నివిధము లగువ్రాఁతలు నప్పటికి (1892) సంస్కృతముననే వ్రాయఁబడుచున్న వని యిట్లు వారు చెప్పుచున్నారు.

"Though the Buddhist sovereigns published their edicts in the vernaculars, public inscrptions and private official documents are composed in Sanskrit to the present day ········ the literature of India never ceased to be written in Paninean Sanskrit········ Even at the present moment after a century of English rule and English Teaching, I believe that Sanskrit is more widely understood in India than Latin was in Europe at the time of Dante.

Whenever I receive a letter from a learned man in India it is written in Sanskrit. Whenever there is a controversy on questions of law and religion the pamphlets published in India are written in Sanskrit. There are Journals written in Sanskrit which must entirely depend for their support on readers who prefer that classical language to the vulgar dialects. There is the "Pandit" published at Benares containing not only editions of ancient texts but treatises on modern subjects, reviews of books published in England and controversial articles all in Sanskrit.

* * * *

Still more extraordinary is the number of Sanskrit texts issuing from native presses for which there seems to be a large demand, for if we write for copies to be sent to England, We often find that after a year or two, all the copies have been bought up in India itself. That would not be the case with Anglo Saxon texts in England or with Latin texts in Italy. But more than this we are told that the ancient epic poems of Mahabharata and Ramayana are still recited in the Temples for the benefit of visitors." (అడుగునగీఁతలు మావి) ఇట్లు తే (Max Muller) గారు సంస్కృత భాషావ్యాప్తినిగూర్చి మఱికొన్ని యంశములు వ్రాసిరి. సంస్కృతభాషలో 1892 సంవత్సరమువఱకనేక గ్రంథములు ప్రకటింపఁబడుచున్న వనియును, ననేకపత్రికలు ప్రకటింపఁబడుచున్న వనియుఁ, బురాణాదులు సంస్కృతమునఁ బఠింపఁబడుచున్న వనియుఁ, దనకు త్తరములు సంస్కృతమున వచ్చుచున్న వనియు, శాస్త్రవాదములు సంస్కృతమున జరుపఁబడుచున్న వనియు నెన్ని సంస్కృతగ్రంథములైనను గాంగాతీత మగునెడల నింగ్లాండువారికి మిగులకుండ హిందూదేశముననే పాఠకులు కొనుచున్నారనియు, భాషాజ్ఞానము భరతఖండమునం దంతవ్యాపించియున్నదనియు, సంస్కృతభాషను ధారాళముగ మాటలాడ సమర్థులగు పండితులు గలరనియు, నది (Anglo Saxon, Latin) వంటి మృతభాష కాదనియు, నొక్క సంస్కృతభాషయే భరతఖండమునం దంత సంభాషణములో నున్న భాష యని చెప్పవచ్చు ననియు వారు వెల్లడించిరి. అందుచే నొకవిధమున సంస్కృతభాష చావలేదనియే వారియభిప్రాయమైనట్లు స్పష్ట మగుచున్నది. "India - what it teaches" అను వారి గ్రంథములో మూఁడవ యుపన్యాసమును భాషాభిమాను లందఱుఁ జదివి సంతసింపవలసిన దని మా ప్రార్థనము.

సంస్కృతభాషయే మృతభాష కాదని స్పష్టముగఁ గనఁబడుచుండఁగ నిఁక నాంధ్రభాష మృతభాష యని చెప్పనొప్పునా? ఊరెగిరిపోవునట్లు మాటలాడుచున్న యుపన్యాసకర్త మూఁగవాఁడని చెప్పుటకుఁ జెవిటివాఁడైన సాహసించునా? నిరంకుశముగ నాకసమున నెగురుపక్షికి ఱెక్కలు లేవని వాదింప వచ్చునా? సంవత్సరమున కొక్కపిల్లను గనుబిల్లాలు గొడ్రా లని పలుకఁ దగునా? ఉన్నవాఁడు లేనివాఁడని యనవచ్చునా? ఆంధ్రభాషలో సంవత్సరమున కెన్నియో గ్రంథములు పుట్టుచుండఁగా, జిల్లాకు మూఁడేసి నాలుగేసి యాంధ్రపత్త్రికలు ప్రచురింపఁబడుచుండఁగా, నెల కెన్నియో యుపన్యాసము లాంధ్రమున బయలువెడలుచుండఁగా, నుదయమున లేచినదిమొదలు తిరుగఁ బండుకొనువఱకు నాంధ్రభాషలోఁ దఱుచుగ మనము మాటలాడుకొనుచుండఁగా, నిద్రలో--సన్నిపాతరోగావస్థలోఁ గూడ నాంధ్రమునే మన ముచ్చరించుచుండఁగా నాంధ్రభాష చచ్చినదా !! మనకు భాషాభిమానము చచ్చినదిగాని భాషచావలేదే! మనకు భాషాజ్ఞానము చచ్చినది కాని భాషచావలేదే! భాషను వృద్ధిపఱుచుకొను నేర్పు మనకుఁ జచ్చినది కాని భాషచావలేదే! మనసంబంధమైన దేదైనఁ జచ్చియుండును, జావవచ్చును గాని మనభాషమాత్రము చావలేదు; చావదు.

గ్రాంథికభాష మృతభాష యనునంశమే గ్రామ్యవాదులవాదమున కాయువుపట్టు. ఇది నిలువఁబడినఁ గాని వారివాదము నిలువఁబడదు. అది యాయుర్గ్రంథి యన్నమాటయే కాని యాముడి ముట్టుకొనునరికే వీడిపోవుచున్నది. శ్రీశంకరాచార్యులవారు బౌద్ధమతఖండనప్రశంసలో బౌద్ధవాద మిసుకనూయివలె నున్నదని సెలవిచ్చిరని వింటిమి. ప్రయత్నమునఁ బూడ్చ నక్కఱలేకుండఁ దనంతఁ దాను బూడిపోవుచున్నదఁట. గ్రామ్యవాదుల భాషామృతివాదము కూడ నట్లేయున్న దని మాయభిప్రాయము. దీనినిగూర్చి విశేషచర్చ యావశ్యకము కాదు. అయినను వారిరాకడ మఱియొకతీరున నుండునేమో యదియుఁ గూడ యోజింతము.

గ్రామ్యవాదు లిట్లందురని యూహింపుకొందము. "గ్రాంథికభాషలోని శబ్దములే దాదాపుగా సంభాషణములో వాడుకొనుచున్నమాట సత్యమే; కాని గ్రాంథికభాషలోని యనేకశబ్దములను యథారూపములతో వాడుకొనుచుండుట లేదు. క్రియలకు భూతాదికాలములలోను, ప్రథమాదిపురుషములలోను గ్రాంథిక

భాషలోఁ గలుగుమార్పులను వాడుకలో మన ముపయోగించుచుండుటలేదు. ఆమార్పులు శాస్త్రీయమైనవి కావు. వైయాకరణుఁ డిష్టానుసారముగ శాసించినవి. అందుచే నవి సహజమైన గ్రామ్యభాషలో నిలువఁబడలేదు. వేఱురూపములొందినవి. ఇట్టివేఱురూపములు Phonetics అనుశాస్త్రము ననుసరించి కలిగియున్నవి. ఇవి స్వభావసిద్ధము లగురూపములు. "వచ్చుచున్నాఁడు" అనునది గ్రాంథికభాషలో "వచ్చు" క్రియకుఁ బ్రథమైకవచనము. ఇది "Natural laws' వలన వస్తున్నాడుగా మాఱినది. గ్రాంథికభాష చచ్చినదనఁగ శబ్దాంతములందలి యీప్రత్యయాదిరూపములు చచ్చిన వని మాయభిప్రాయము. వాడుకలో లేని హేతువుచే నవి చచ్చె ననుట తప్పులేదు." ఇది గ్రామ్యవాదులవాద మని యనుకొందము. మనము దీనిఁగూర్చి యీయఁదగిన ప్రత్యుత్తర మీక్రింద నుదహరింతుము.

Natural laws వలనఁ గలిగినశాస్త్రీయస్వరూపము లని గ్రామ్యవాదులు చెప్పినవేవో యవి యజ్ఞతాదిదోషములవలనఁ గలిగిన తప్పు లని మేము చెప్పుదుము. "Natural laws" అనుపదము మిగుల స్థూలమైనది. అవి రెండువిధములు. బాహ్యప్రపంచమునకుఁ జేరినవి. ఆంతరప్రపంచమునకుఁ జేరినవి. గ్రహాదుల యాకర్షణశక్తి మొదలగునవి బాహ్యప్రపంచమునకుఁ జేరినవి. స్మరణశక్తి మొదలగునవి యాంతరప్రపంచమునకుఁ జేరినవి. మొదటిదానిని గూర్చి విచారణము మన కిప్పు డక్కఱలేదు. ఆంతరప్రపంచతత్త్వమును బాగుగఁ బరిశీలించినయెడలఁ గేవల మన్యోన్యవిరోధముగల రెండువిధము లగుశక్తులు దానిలో నగపడుచున్నవి. Emotion (హృదయానుభవము) సంబంధ మగుశక్తి యొకటి; Intellect (జ్ఞాన) సంబంధ మగుశక్తి యొక్కటి. మొదటిదానికి సంబంధించిన Natural laws (స్వాభావికశాసనములు) కొన్ని యున్నవి. రెండవదానికి సంబంధించినవి గొన్ని యున్నవి. Emotion తో సంబంధించిన శాసనములు మనుజుని యాముష్మికసుఖమున కెగలాగుచుండును. రూపవతి యగుపరకాంతను జూచినపుడు మనుజునికి దానిపై నపేక్షపుట్టించునది Emotion తో సంబంధించిన శాసనమైయున్నది. పరస్త్రీవాంఛ పాపమనియు నింద్రియనిరోధ మొనర్చినఁగాని యాత్మ కుత్తమగతి కలుగ దనియు బోధించి మనసున కైహికవైరాగ్యమిచ్చునది Intellect తోఁజేరిన శాసన మైయున్నది. మొదటిది మనపూర్వతత్త్వమగుపశుత్వమునకై పడలాగుచుండఁగ రెండవది మనపరతత్త్వ మగుదైవత్వ

మునకు నెగ్గ్రద్రోయుచుండును. రెండునుగూడ స్వాభావికశాసనములే. (Natural laws.) మనుజుఁడు వేశ్యాదాసాధముఁ డగుటయు వేదాంతశిఖామణి యగుటయు Natural laws ప్రకారమే. న్యాయాధిపతి యగుటయు Natural laws ప్రకారమే; వానిచే మరణదండనము నొందుమనుజఘాతుకుఁ డగుటయు Natural laws ప్రకారమే. వితరణపరాయణుఁ డగుటయు Natural laws ప్రకారమే; తస్కరాధముఁ డగుటయు Natural laws ప్రకారమే. పరబ్రహ్మ మగుటయు Natural laws ప్రకారమే; పశుహంత యగుటయు Natural laws ప్రకారమే. కాని వేశ్యాదాసుని జనులు తిట్టుచున్నారు; వేదాంతిని స్తుతించుచున్నారు. త్యాగిని గౌరవించుచున్నారు; తస్కరుని శిక్షించుచున్నారు. న్యాయకర్తను మన్నించుచున్నారు; నరహంతను బూతులు తిట్టుచున్నారు. అటులే Natural laws వలనఁ గలిగినశబ్దములలో నుత్తమము లగువానిని గ్రంథార్హము లని గ్రంథకర్తలు గ్రహించుచున్నారు; కొన్నిటిని నిందార్హము లని పరిత్యజించుచున్నారు. కావున Natural laws వలనఁ గలిగినవనుకారణముచే నన్నిశబ్దములు శాస్త్రీయము లని దోషరహితము లని గ్రాంథికభాషాపరిగ్రహణయోగ్యము లని వాదించు గ్రామ్యవాదులవాదము హాస్యాస్పదము.

దీనికి గ్రామ్యవాదు లిట్లు ప్రత్యుత్తర మిచ్చెద రనుకొందము. "మీరు తెచ్చినసామ్యము దీనికి సరిపోదు. స్వరశాస్త్రసంబంధమగు స్వాభావికశాసనములలోఁ గొన్ని శబ్దములను బాడుచేయునవి కొన్ని బాగుచేయునవి లేవు. శాసనానుసాధ్యముగ శబ్దములలో వచ్చుమార్పు లన్నియు సహజములే. అందుచే నన్నిశబ్దములు గ్రాహ్యములుకాఁదగును." సరే. వీరివాద మసమంజస మయ్యును వాదార్థమై సమంజసమని కొంతసేపంగీకరింతము. Natural laws చే మార్పులు గలుగు సమస్త శబ్దములుఁగూడ గ్రాంథికభాషాపరిగ్రహణయోగ్యములని వీరిసిద్ధాంతము. "చూచినాను" అనునది గ్రాంథికశబ్దము. "చూచాను. చూశినాను; చూశాను; చూచా; చూశా" అనునవి Natural laws ననుసరించి వచ్చినమార్పులు. కావున నివి యన్నియు గ్రంథములలో నుపయోగింపఁదగినవే యగును. కాని గ్రామ్యవాది "చూచాను" అనురూపమునే గ్రంథస్థము చేయుట కంగీకరించును గాని మిగిలినవి నిరాకరించును. ఎందుచేత? మిగిలినవి కేవలము పామరులు మాటలాడు కొనుమాట లగుటచేత వానిని నిరాకరించును. Natural laws యొక్క యము లునకు శబ్దముతోనే కాని పండితపామరభేదముతో నిమిత్తమేమున్నది? "చూ

చాను"అ నురూపముకంటె Natural laws యొక్కపనిచే "చూశాను" అను రూపము మిక్కిలి నిగ్గు. సాఫుకలది. దానికంటె "చూశా" యనురూపము సంక్షేపపుఁగట్టుదిట్టముచే మఱింత ప్రశస్తమైనరూపము. ఇట్లు Natural laws యొక్క చేతులక్రిందఁ గాళ్లక్రిందఁ బడి నలఁగినలఁగి శబ్దము లింకను నలుగుతీరి నున్నఁబడి - గుండ్రఁబడి - నిగనిగలాడి - ప్రశస్తతమములు కానున్నవి కావా? అందుచే గ్రామ్యవాదుల వాదప్రకారము మాదిగవాండ్రలో నధమాధముఁడు మాటలాడుమాటలు మహాప్రశస్తములు. మహాగ్రంథలిపియోగ్యములు. వీరి వింతవాదముచే జాతిప్రపంచము శబ్దప్రపంచముఁగూడఁ దల్లక్రిందైనవి.

కాని గ్రామ్యవాదులు సూక్ష్మబుద్ధి గలవారు. తామియక తెచ్చుకొనిన "Natural laws" ను నమ్ముకొన్న యెడల నిబాధ యున్నదని యెఱిఁగియుండిరో, "Natural laws" అను పెద్దమాటను బంటుతుంబు గడగడలాడునట్లు పైడాబునకై కల్పించి తదనిష్టనివారణార్థము "Upper classes" (ఉత్తమజాతులవా)రుపయోగించు శిష్టగ్రామ్యమే పరిగ్రహణయోగ్య మని బాసకట్టొకటి నిర్ణయించికొనిరి. శబ్దప్రయోగమున శిష్టుల కెంతస్వేచ్ఛయో యశిష్టుల కంతస్వేచ్ఛయే కద! శిష్టులు నశిష్టులు ననుభేదము గ్రామ్యవాదులు చేయఁగలరు గాని Natural laws అట్టిభేదమును జేయునా? పామరులమాటలు కేవలము నింద్యము లని వారు శాసించుటకుఁ బామరులు చేసికొన్న పాప మేమి? అదిగాక వారిమాటలను నిందించుట Natural laws యొక్కపనిని దిరుగఁదోయుట, పాడుచేయుట కాదా? అట్టి యసహజమైనపనికి గ్రామ్యవాదు లేలపూనుకొనవలయును? గ్రామ్యవాదులారా! అధమజాతులవారిమాట లేందునకు నింద్యములయ్యె నని మీ రాలోచించితిరో? మనస్సాక్షిగాఁ జెప్పుఁడు. Natural laws నేచురల్ లాస్ అని యనర్థము లగుమాటలను జెప్పకుఁడు. వాండ్రు కేవలము విద్యావిహీనులు, నాగరికత లేనివారు, సత్సహవాసము లేనివారు, మంచిచెడ్డ లెఱుఁగనివారు కావున వారిమాటలు తప్పు లని—కేవలము తప్పులని—వట్టితప్పులని మీయభిప్రాయము. ఆంతరంగికాభిప్రాయమై యుండును లెండు. దానికేమి? యథార్థముకూడ నదియే. అందుచేతనే "Upper classes" అనునపురూపపుఁగల్పన యొక్కటి మీకుఁ గావలసివచ్చినది. శిష్టులమాటలుమాత్రమే పరిగ్రహణయోగ్యము లని హంసపాదము పెట్టవలసివచ్చినది. అధమజాతులవారికంటె శిష్టులు విద్యాబుద్ధిసత్సహవాసనాగరకతాసదసద్వివేచనములు కొంచెము హెచ్చుగఁ గలవారు. అందుచే

వారికంటె వీరిమాటలలోఁ దప్పులు కొంచెము తక్కువగా నుండును. మిక్కిలి తప్పులున్న యధమజాతిమాటలను వదలి తక్కువతప్పు లున్న శిష్టులమాటలను దీసికొనవలసివచ్చినది. తప్పులు తక్కువ యని మాటవరుస కనుటగాని వీరికి మాత్రము తప్పు లేమంతతక్కువ? బ్రాహ్మణులలోనే, నూటికి తొంబదిమంది కేవల పంచములవలె విద్యాశూన్యులని శ్రీ॥ రా॥ పంతులుగారే సెలవిచ్చియుండఁగ నిట్టివిద్యాహీనులు తప్పులతడకలుగల మాటలాడుదురో వేఱె చెప్పవలయునా? కేవలపంచములకు నిరక్షరకుక్షులైన మెఱుఁగుగ నుందురు కావున వారిమాటలనే గ్రంథార్హములు సేయవలసివచ్చినది. మడికట్టుకొని మఱి తేగలు ఫలాహార మేందునకు? కృష్ణాజనవుసంచిని దాఁచిపెట్టిన జగన్నాథప్రసాదము నే కన్నుల కద్దికొని స్వీకరింపరాదా? తప్పులతడక లనుకారణమున నధమజాతివారి మాటలు వదలుకొన్నప్పుడు స్వచ్ఛమై-పవిత్రమై-పూజనీయ మైనగ్రాంథికభాష లోని పదములనే యంగీకరింపక, యాగాలితాలు కాని మతిలేని మాధ్యమికమార్గ మొందునకు?

మేము Natural laws ను నిందించువారము కాము; కాని, వానివలనఁ గలుగురూపము లన్నియు మంచి వని చెప్పఁగలవారము కాము. మంచిరూపములు మాత్రమే పరిగ్రహింపఁదగును. అట్లు పూర్వవ్యాకరణవేత్తలు, పూర్వగ్రాంథికులు పరిగ్రహించియేయున్నారు. వారు Natural laws నెఱుఁగనివారు కారు. కాని Phonetics అని స్వాభావికశాసనము లని బెదరుపుట్టుమాటలు వారు మనవారివలె మాత్రము పైకనలేదు. కాని కవిత్రయప్రయోగములకు భిన్నము లగుప్రయోగము లుండఁగూడ దని చల్లఁగ నిమ్మళముగ నొక్కశాసనమును వారు చేసినారు. దీనిని బట్టియే వారిస్వాభావికశాసనజ్ఞానమును మీరు తెలిసికొనవచ్చును. స్వాభావికశాసనములపని నదేపనిగ హద్దులేకుండ వెట్టికొట్టుగఁ బోనిచ్చినయెడల భాష ధ్వంసమై పోవు ననియు నొకనిమాట యొకనికిఁ దెలియకుండఁ దలలు పగులఁగొట్టికొని జనులు సంపుమరణముల నొందుదు రనియు వారిట్టియమూల్యమగుశాసనమును జేసిరి. ఈశాసనమునకు మాత్రము వారు కారణము చెప్పలేదు. ప్రాతస్స్నానము చేయవలసిన దని చెప్పినపెద్దలు దానికిఁ గారణమును జెప్పిరా? అటులే దీనికిఁ గూడ వారు కారణమును జెప్పలేదు. అందుచే వారియభిప్రాయమును మన మెఱుఁగలేక వారుభాషాభివృద్ధి నెఱుఁగనివా రని—స్వాభావికశాసనజ్ఞానశూన్యు లని—వారిని మనము నోటికిరాని

మాటలాడుచున్నాము. యథార్థముగ భాషాభివృద్ధి నెఱుఁగనివారము మనము. స్వాభావికశాసనజ్ఞానశూన్యులము మనము. మనకుఁ దగినబిరుదములను మన ముంచుకొనవలసినదే కాని యనర్హుల నెత్తిఁ గట్టనేల?

స్వాభావికశాసనములఁ బట్టి కలిగినప్రత్యయాదిరూపములలో నుష్ఠుగ నున్న వేవో శబ్దశాస్త్రజ్ఞులు గ్రంథకర్తలు నిదివఱకే పరిగ్రహించిరి కావున మిగి లిన యన్నిరూపములు నింద్యములు—అనఁగ వట్టితప్పు—లని స్పష్టము. తప్పు లను—దప్పు లని యెఱిఁగియుండి గ్రంథస్థములు సేయుమను గ్రామ్యవాదుల వాదము మఱింత తప్పు.

ప్రత్యయాంతములలో దాదాపుగఁ బూర్వవిభక్తిప్రత్యయము లన్నియు నిప్పు డెట్టిమార్పును లేకుండ వాడుకొనుచున్నాము. క్రియల కుండుపూర్వప్ర త్యయాదులలోఁ గొన్ని మాత్రము మాటలలో వాడుక చేయుట లేదు. ఏల? బుద్ధి లేక—ఔచిత్యము లేక—కొందఱకు విద్య లేక—స్పష్టముగఁ బలుకుట కోపిక లేక— సంగ్రహముగఁ బలుకు నపేక్షచేత—తొందరచేత—నింక ననేకకారణములచేత నట్లు వాడుక చేయుట లేదు. "చూచినాను, వచ్చినాను" అనురూపములు "చూశా, వచ్చా"యనురూపములకంటె నాబ్రాహ్మణపంచమపర్యంత మెక్కని కైనఁ దక్కువగఁ దెలియునెడల నప్పుడు పూర్వప్రత్యయరూపములు చచ్చిన వనుఁడు. అంతవఱ కనఁగూడదు. ఆప్రత్యయరూపములు సత్యములు. "అసత్య మాడితి వేమిరా" యని యొకనిని మనమడుగ "నిప్పుడు సత్యము వాడుకలోనే లేదండి"యని వాఁడు ప్రత్యుత్తరమిచ్చెననుకొందము. అంతమాత్రముచే సత్యము చచ్చిన దని చెప్పుట తప్పు. సత్యము చెప్పు మని శాసించువేదమును దిద్దు మని చెప్పుట వెఱ్ఱి. అదిగాక జను లిప్పటికిని సభలయం దుపన్యాసము లిచ్చునపుడు గాని, విద్యావంతులతో సంభాషించునపుడు గాని యింటియొద్ద మాటలాడినట్లు మాటలాడక గ్రాంథికప్రత్యయరూపములను గమనించుచునే యున్నారు. "Even we, in this literary age and at a distance of thousand years from those early fathers of languages, do not speak at home as we speak in public"—Max Muller. కొంచెము జాగ్రత్తతో మాటలాడునెడల భాషాల్పపరిచ యముగలవాఁడైనను—తుదకు—విభక్తిచంద్రికలోఁ గ్రియలఁ గూర్చినపదిపత్త్రము లుచదివిన రెండవతరగతి (Form) పిల్లవాఁడైనను—చచ్చిన వని చెప్పఁబడిన పూర్వ ప్రత్యయరూపములు తప్పకుండ మాటలాడఁగలఁడు. అంతవఱ కెందునకు? ఆంధ్ర

భాష నాలుమాసములు నేర్చికొనిన యాంగ్లేయుఁడు శుద్ధగ్రాంధిక భాషను సులభముగ మాటలాడఁగలఁడు. అట్టివ్వు డనేకులు మాటలాడుచున్నారు. ఈ నడుమ పాఠశాలాపరీక్షాధికారియగు నొకయాంగ్లేయుఁడు గ్రామ్యభాషకంటెఁ దనకు గ్రాంధికభాష సులభతరముగఁ దెలియునని చెప్పినట్లు వినియుంటిమి. చచ్చిన ప్రత్యయము లిన్నిజీవకళలు కనఁబఱచునా ?

ప్రతిదేశమందుఁ బ్రతిజాతియందుఁగూడ వ్యావహారికభాషకును గ్రాంధిక భాషకును భేదమున్నది. వ్యావహారిక భాషలో వ్యాకరణనియమము లంతగాఁ బరిగణింపఁబడవు. శబ్దముల యుచ్చారణము లంతసుస్పష్టముగ నుండవు. ఇట్టిలోపములు విద్యవచ్చినవాఁడు విద్యరానివాఁడుఁ గూడఁ జేయును. గ్రాంధికభాష యీ లోపములకు లోనుగాక పరిశుద్ధముగ నుండును. గ్రాంధిక భాషాప్రయోగములు వ్యావహారికభాషలో నరులందఱుఁ గూడ నుపయోగింపకున్నను, గ్రాంధిక ప్రయోగములు చచ్చె నని చెప్పుట కెంతమాత్ర మవకాశము లేదు. వ్యావహారిక భాషకు గ్రాంధికభాషకు విశేషభేద మున్న దని Wyld దొరగా రిట్లు చెప్పుచున్నారు. "The differences betwen written and spoken English are deeper than those produced merely by a pronunciation which has far outstripped its symboilcal expression and includes also differences of style, of idioms, of choice of words and grammatical forms. (ఇందులోని యడుగు గీఁత మేము గీచితిమి.)

కావున గ్రాంధికభాషలోని క్రియాప్రత్యయములు మనమందఱము నాగరకభాషలో నుపయోగింపకున్న ను నవి చచ్చె నని చెప్పుట తప్పు ! గ్రాంధికభాషలో మాటలాడుపండితు లనేకులున్నారు. అంతవఱ కెందుకు ? క్రైస్తవ మతబోధకాలమున స్వచ్ఛమగు నాంధ్రభాషలో మాటలాడుమాలవాండ్ర నేకులున్నారు. అది యొకవిశేషము కాదు.

కావున గ్రాంధికభాషలోనిశబ్దములు చావలేదు. ప్రత్యయములు చావ లేదు. గ్రాంధిక భాష మృతభాష కాదు. Natural laws వలనఁ గలిగిన ప్రత్యయ రూపములలో శుద్ధములైనవే గ్రాంధికప్రత్యయరూపములు. "వచ్చు + చుఁ + ఉన్న + వాఁడు."— "వచ్చుచునున్న వాఁడు" మొదటిరూపము. ఇది పిదప "వచ్చుచున్నవాఁడు" అయ్యెను. తరువాత "వచ్చుచున్నాఁడు" అయ్యెను. ఈ రెండురూపములుఁ బరిశుద్ధము లగురూపము లనివ్యాకరణవేత్తలు పరి

గ్రహించిరి. ఈరూపములు Natural laws వలన సిద్ధించినవే. ఇంతమట్టుకే పూర్వులు పరిగ్రహించిరి. Natural laws మఱికొన్నిరూపములు "వస్తున్నాఁడు, వస్తుండాడు, వొస్తున్నాఁడు, వొస్తుండాడు, వస్తుడు, వొస్తుడు" అనునవి కలిగించినవి. ఇవి కేవలము నియమశూన్యములుగ గ్రహించి వీనిని గ్రాంథికులు పరిత్యజించిరి. "వారు పరిగ్రహించినదెల్లఁ బూజ్యము ; వారు పరిత్యజించినదెల్ల నింద్యము నని యెచ్చటనున్నది; వారిమాట మాకేమిశాసనమా?" యని గ్రామ్యవాదులు నియమశూన్యులు కావున ననవచ్చును. ఎవనికిఁ దోఁచినట్లు వాఁడు చేయవచ్చు నని వారిసిద్ధాంతము. అట్లయగునెడలఁ బ్రపంచమంతయు నొక్క దినములోఁ బ్రళయదశకు రాఁగలదు. ఇందునుగూర్చి వారికిఁ బూర్ణప్రమాణవాది యగు Wyld దొరగారిట్లు చెప్పుచున్నారు. "A preliminary question meets us. Whence are the laws of style derived? To whom or what are we to refer on difficult or disputed points? Most rhetoricians ancient and modern have answered that."

పానుగంటి - లక్ష్మీనరసింహారావు.

కిరోసీను నూనె.

(Kerosine Oil)

మనము దీపములకై యుపయోగించు కిరోసినునూనె సహజతైలములలో నొకటి. గానుగులయందాడుటచే దీయఁబడు ప్రత్తినూనె నువ్వులునూనె మొదలగు తైలములవలెఁ గాక పురుషప్రయత్నము లేకయే నైజభావమున ద్రవ స్థితిని లభించు తైలములు సహజతైలములు. ఈయవి భూగర్భమందు సెలయేళ్ల వలెఁ బ్రవహించుచు నచ్చటచ్చట నూటలువెల్వడి బావులుగను జెలువులుగ నేర్పడును. వీనినుండి యుదకముతోఁడున ట్లీతైలమును ద్రోడఁబడును. సహజముగ దొరకుసీనూనె ప్రథమమున మన మనుదినమును వాడుకొనునూనెవలె శుద్ధముగా నుండదు. దీనియందంగారవాయువు లమితముగా నుండుటచే స్వల్పమగు వేడిమికి నిప్పంటుకొనుటయేకాక మండునపుడు విశేషముగా ధూమము వెల్వడు చుండును. కావున నిది నిత్యగృహకృత్యముల కంతగా నుపయోగముకాదు. కాని యుష్ణముమాత్రమే కావలసిన తైలయంత్రములయందుమాత్ర మెక్కుడుపయోగింపఁబడుచున్నది. ఈతైల ముష్ణదగ్నియందు 60, 70, డిగ్రీల యుష్ణమునకే నిప్పంటుకొనును. ఇట్టి యీ యపరిశుద్ధతైలమును మూఁతవేయఁబడిన పాత్రలయందు వెచ్చగించి యావిరిరూపమునకు మార్చి తిరిగి యీయావిరిని శీతలముచే ద్రవస్థితికిఁదెచ్చి లోని యంగారవాయువులఁ బాఱఁదోలుటచేఁ బరిశుద్ధము చేయుదురు. ఈశుద్ధతైలమే మన మనుదిన ముపయోగించుకొను కిరోసినుచమురు. ఇది సామాన్యోదకమువలెఁ బలుచగను స్వచ్ఛముగను నుండి యంగార వాయువు లేమిచే 110 డిగ్రీలవఱకు నిప్పంటుకొనును. మండునప్పుడుకూడ ధూమ మంతవిస్తారముగ నుండదు. కావున నిది యెక్కుడు భద్రము నుపయోగము నైయున్నది. ఇంతకంటెఁ బరిశుద్ధమైన దనఁగా నంగారవాయు వింకను స్వల్పముగ నుండుతైలమును 'పెట్రోల్' అందురు. అది మండునపుడు పొగ యనునదియె యుండదు. 150, 160 డిగ్రీలవఱకును నిప్పంటుకొనదు. ఇది మండునపుడమితోష్ణము వెల్వడును. ఈచమురు బండ్లయందును, నాకాశవిమానముల యందును వాడఁబడు. మోటరులందును మేలగు తైలయంత్రములయందు నుపయోగింపఁబడును.

ఇంక దీనియుత్పత్తిఁగూర్చి వివరింతము. సామాన్యముగ నరణ్యములందును, మన్నుపుఁబ్రదేశములందును, అనఁగా వృక్షము లమితముగా నుండి సూర్యకిరణములు చొరని ప్రదేశములయం దుండుసీటిదొరువులు వాడుకలో నుండక కొంతకాల మట్లే నిలిచి యుండిన నందలిసీటి యుపరిభాగమున నూనెవలెఁ జిక్కు పదార్థము కొంత తేలియుండు ననుట యెల్లరకుఁ దెలిసినవిషయమే. ఈప్రదేశములందుండు వృక్షసముదాయమందలి చమురు క్రిందదొరువులలోఁబడెడు నాకులు క్రుళ్లుటచే సీటిలోఁగలసి, యుదకముకంటెఁ జమురు తేలికయగుటచే సీటిపైఁ దేలియుండును. ఇట్టి పెక్కుదొరువుల నుండుచము రంతయు సీటితోఁగూడ ననంతరమేకారణముననైనఁ గలుగువఱదలకుఁ గొట్టుకొని పోఁబడి తుదకంతయు నేనదీముఖముననో యీవఱదలవలనఁ గొనిపోఁబడు మన్నుమొదలైన వానితోఁ గలసి నిక్షేపింపఁబడును. మనము సీటిలోఁ గొంచెము చమురువేసి బాగుఁ గలపినయెడల యీనూనె చిన్నిచిన్ని భాగములుగ విభజింపఁబడి బుద్బుదములుగ నుంటయుఁ దిరిగి యట్లే కొంతకాల ముంచఁబడిన నూనె యంతయుఁ దిరిగి కూడుటయు సంభవించుచున్నదికదా? అట్లే యీవఱద ప్రవాహకల్లోలమున కీచము రల్పభాగములుగ విభాజ్యమై మెత్తనిమన్నుతోఁ గూడియుండును. ఇట్టిమేళనము తేఁబడిన మట్టియొక్క యతిశయమువలనఁ గాని, లేక భూచలనమువలనఁ గాని, మెఱకయగును; గాని యాచమురుయొక్క ప్రత్యల్పభాగము మధ్యను మెత్తని యామంటియొక్కయణువు నిలిచియుండుటచే నీచముకు తిరిగికూడుకొనుటకువీలు లేనిస్థితియం దుండును. ఈమేళనము మెఱక యగుటకుఁ బూర్వమే యనఁగా నీటిలో నున్నతఱినే వెనుక నేర్పడు నిక్షేపములచేఁ గప్పఁబడి యుండును. అందుచే మృణ్మయతైలఫలక మేర్పడును. ఇంకఁ గొంతకాలమునకుఁ బైనుండునిక్షేపముల బరువుచేతను భూగర్భమం దుండు నమితశక్తివల్లను క్రిందిఫలకములయందు నెఱియ లేర్పడును.

ఈశక్తివలననే క్రిందిఫలకములయందలి తైలములు గూడ నొత్తఁబడి యంతకుఁబూర్వము విడిగానుండు తైలాణువు లన్నియుఁ గూడి యాఫలకములందలి నెఱియలద్వారమున గూడఁబాఱి కాలువలవలె భూగర్భమునఁ బ్రవహించుచుండును. ఈప్రవాహపుబలిమిచేతను, నింకఁ జుట్టుప్రక్కలనున్న నీటి యొత్తిడి వలనను, అమితశక్తినిగ్రహించి తఱిమైనచో నదనగుపట్లు నూటలుగ వెల్వడుచుండును. వానినే యుపయోగించుకొని బావులును జెలువులును ద్రవ్వుదురు. ఈ

'కిరోసినునూనె బావులు బర్మాయందు విశేషముగఁ గలవు. ఉత్తరహిందూస్థానమునఁ బంజాబునఁ బశ్చిమోత్తరపరగణాలయందును గూడఁగలవు. అమెరికాలోని సంయుక్తరాష్ట్రములయందలి బావులు తైలప్రమాణమునఁ గడుఁబెద్దవి. మనహిందూదేశమున భూగర్భశాస్త్ర మింకను బాల్యావస్థయం దున్నది. కృషి చేయవలసిన భాగము లింకను జాలఁ గలవు. ఎక్కుడుశ్రద్ధతోఁ బరిశీలించిన ముందిఁక నెన్నిసహజతైలములు లభించుస్థలములు కనిపెట్టఁబడి హిందూదేశభాగ్యమున కంకురము లేర్పడనున్నవో!

తల్లాప్రగడ పానకాలరావు బి. ఏ.

తొండమాన్ వంశావళి.

నుదురుపాటి వేంకనార్యవిరచితము.

(ఈ తొండమాన్ వంశావళి పుదుకోటరాజుల వంశావతారమును వర్ణించుచున్నది. పుదుకోటరాజులకు నేటికిని "దొండమాన్" అనుబిరుదు గలదు. గ్రంథకర్త యాంధ్రభాషార్ణవాద్యనేకగ్రంథముల రచించి కీర్తిని వహించిన నుదురుపాటి వేంకటకవి. ఈకవిరచించిన గ్రంథములలో నాంధ్రభాషార్ణవము మాత్రమచ్చుపడియున్నది. ముద్రితములు కాకయున్న మల్లపురాణమును ఈ కవికుమారుఁడు మనుమఁడును రచించిన గ్రంథములును దక్షిణదేశమున సంగ్రహింపఁబడి పరిషత్పుస్తకభాండారమునం దున్నవి. ఈకవి వెలనాటిబ్రాహ్మణుఁడు. రఘునాథతొండమాన్ కడ నాస్థానకవిగా నుండెను. ఆయనవంశమువా రిప్పటికిని బుదుకోటలో నున్నారు.

ఈ వంశావళిని బ్రస్తుతపు నుదురుపాటివారిబంధువు లగు హరిసేతు రామయ్యగారు పరిషత్తునకొసంగిన స్వహస్తలిఖితమగు కాకితపుఁబ్రతి ననుసరించి ముద్రించితిమి. ప్రత్యంతరము చిక్కలేదు.)

శ్రీబృహదంబికాయైనమః.

సీసమాలిక.

శ్రీజానకీదరస్మితనిదానీకృతభాషణుం డాశ్రితపోషణుండు
ప్రస్తరాయితమానిపంకజలోచనోజ్జీవనుం డాజన్మపావనుండు
శర్వరీచరగర్వనిర్వాపణోగ్రసాయకుం డఖిలార్థదాయకుండు
వార్షికాంభోధరవర్ణనీయకదివ్యవిగ్రహుం డతులితానుగ్రహుండు
స్థిరగుణసాంద్రుండు శ్రీరామచంద్రుండు సంతతకరుణారసార్ద్రదృష్టి
సర్వసర్వంసహాచక్రపాలనశక్తి వరకవిభవ్యకావ్యానురక్తి
పుత్రపౌత్రసమృద్ధి పుణ్యైకకృతబుద్ధి రవిసమదీప్తి దీర్ఘాయురాప్తి
నిచ్చలు దయచేయ హెచ్చుచు నానాఁట విదియచందురురీతి వెలసి తౌర
కాంచనాచలధీర కవిజనమందార దానధౌరేయ విద్వద్విధేయ
కోటికులాంభోధికువలయినీజార రణరంగధీర వీరాధివీర

రఘునాథభూపాల రమణీయగుణశీల భవదన్వయంబును బ్రస్తుతింప
నాహ్లాదము జనించె నమలత వర్ణింతు విరహిణీజనమానభేదకుష్య
దసమాస్త్రకరసరోజాకృష్టపుండ్రేక్షుకోదండనిర్ముక్తకుసుమవిశిఖ
బృందనిష్యందమరందధారాపూరమాధురీమద్వచస్సాధురీతి
వీనులవిందుగా వినుము పరాకులేక రమె యొకించుక సేపు క్రమముగాను
నాఖండలుఁడు భవదన్వయమునకును గర్తయై చెలఁగు నాఖచరనాథుఁ
డమరావతిని సుధర్మాంతరాళంబున గరుడగంధర్వకిన్నరులు నిల్వ
సకలదైవతపతు ల్సముఖంబునని కొల్వ నచ్చరల్ సేరి నాట్యంబు లాడ
శూరదీక్షితవరు ల్కోరికలను వేడఁ బేరోలగంబుండి సారివెడలి
పృథివీస్థలికిఁ జేరి వేడుక ల్చరింప వలరాజుదంతో చెంగలువబంతో
పన్నీటివాఁకో క్రొంబసిఁడిహర్మ్యసలాకో మరువంపుమొలకో కార్మెఱుఁగుతళుకో
చిలుకలకొలికో నాఁ జెలఁగుమానవకన్య సజ్జనమాన్య సౌజన్యధన్యఁ
బరికించి మారుండు చెఱకువిల్లును వంచి యటు నిటుపొంచి కోయంచు మించి
విరితూపులఁగదించి వేయునంతఁ జలించి యాత్మలోన భ్రమించి యాసమించి
తరుణి రప్పించి గాంధర్వంబున వరించి రతిఁ దనియించి గౌరవము నుంచి
లాలించి తేలించి పాలించి మేలించి కొన్నిదినంబులు గూడియుండఁ
దనయులు పెక్కం డ్రుదయమొంది రందఱు జలధిగంభీరులు సమరశూరు
లతిబలసంపన్ను లమితప్రసన్నులు దానచింతామణు ల్తరణిఘృణులు
వారిలో నొక్కండు వారిధివేష్టితక్ష్మాచక్రమునకు రాజై చెలంగెఁ
దత్సంతతి ధరిత్రిఁ దనరంగ నందునఁ దిరుమభూమీంద్రుండు గరిమ నొంది
యహితగోత్రమ్ముల నచ్చటచ్చటఁ గొట్టి విశ్వబుధావన విశ్రుతిఁ గనె
నతనిపుత్త్రుఁడు నమనావనీశుఁడు వైరిపురశిక్షఁ దగి దివ్యభూతిఁ గాంచె
రాజశేఖరుఁడన రాజ్యంబుఁ బాలించె నతనిసుతుఁడు పచ్చయాఖ్యఘనుఁడు
రాజహంసాళిగర్వముల నెల్లనడంచి స్వర్ణస్ఫురద్దానశక్తిమీఱి
కవిసంఘములఁ జూచి కామితార్థము లిచ్చెఁ దత్తనూజుం డగు తండకనృప
రత్నంబు తేజోవిరాజమానుండయి సకలజనంబుకోరికల నొసఁగ
భూపకిరీటాగ్రముల వెలుంగుచునుండె నతనిగర్భంబునం దవతరించి
యమనాచలాధిపుం డమితసారమ[illegible]ంది కల్యాణరూపవిఖ్యాతిఁ గాంచి
భూభృద్వతంసమై పొలుపొందెఁ దత్తనూభవుఁడగు తిరుమనృపాలచంద్రుఁ

దరిగర్వభేదనం బలరించి కువలయరక్షకుం డనఁగను బ్రబలసాగె
సర్వజ్ఞమౌళినా సత్కీర్తిని వహించెఁ దత్కుమారుండుగాఁ దనరునమన
శౌరి చక్రాబ్జాంకశయుఁడుగా విలసిల్లి సకలరక్షోపకారకతఁ జెలఁగి
లక్ష్మీకటాక్షలీలాలక్షితుండయ్యె నతనికి జనియించినట్టి పచ్చ
నరపాలసింహుండు గురుతరశౌర్యాంబు కుంభినివరతతి క్రొవ్వడంచి
సతతమహావనీసామ్రాజ్యమును జెందెఁ దత్సూతి నమనగోత్రారమణుఁడు
పరవాహినీభూరితరవారు లానుచు సద్విభాసిఘృణతాశయత మెలఁగె
నతనికిఁ బట్టియైనట్టి పచ్చమహీశుఁ డను ల్యుగకరుఁడు నీఁ డనఁగఁ బొల్చి
మండలాధిపుఁ డన మహిమచేఁ జెన్నొందెఁ దద్గర్భశుక్తిముక్తాఫలంబు
కింకిణిభూపతి కీర్తిచేఁ జెన్నొందె శుచివృత్తిమూర్తినా క్షోణి నెగడెఁ
దద్గర్భజలధిమందారభూజంబగు తండకన్నృపతి చిత్రమగుచర్యఁ
గలికాలశక్తి లేక సుమనశ్శోభితమై ఒళ్యములవలెను ఫలము నొసగె
నతనికిఁ గల్గె ధర్మాయత్తచిత్తుఁడై యరికర్ణశల్యమున్నతి నుడఁచి
తిరుమభూపకిరీటి ధరణీస్థలిని మీఱె నతనిసూనుండు పద్మాప్తుఁడగుచు
దానసంతోషితదీనాళియై పచ్చధరణీపకుంజరం బనుమఁ గాంచె
నతనికిఁ బొడమె రాయప్రభుతిలకంబు చందనం బనుచును గొంద అనఁగఁ
నగ్నిశిఖాకార మనుచుఁ గొందఱు వల్క శారదాకృతిగ నెంచఁగను గొంద
ఱఖిలలలాటరేఖామగతి వెలసి క్షోణీతలం బేలుచున్నయపుడు
శ్రీరంగరాయధాత్రీశుమత్తగజంబు విడివడి దిక్కులువెదలి కడఁగి
కోటలు పడఁగ్రుమ్మి పేటలువడఁజిమ్మి పురములను జెఱిచి తరులు విఱిచి
సకలదేశంబుల సంచరించుచురాఁగ ధరణీపతులు సూచి తల్లడిల్ల
నాటలవలెఁ బట్టి యామత్తగజమును శ్రీరంగరాయలఁ జేరిమొసఁగ
నాతండు మదిమెచ్చి యయ్యారె నీవంటిశూరోత్తముని నేను జూడలేదు
నీదెరా శౌర్యంబు నీదెరా ధైర్యంబు నీదె వాఁడిమిహస్తు నీదెపట్టు
మన్నీల వజీల నెన్నికవట్టినఁ గోట్లసంఖ్యలు నారిఁ గొనిపనేమి
నాపేరు చెల్లించు నరవరేణ్యుని గాన నీవె యోధవటంచు నెమ్మితోడ
బెండెందలంబును గండపెండారంబుఁ బంచెవన్నెల వేటుపావడలును
భూచక్రగొడుగును బొడ్డుగంటహాయంబు నేనుఁగుమీఁదట నిడినభేరి
ధవళశంఖంబును దార్క్ష్య కేసరిమత్స్య హనుమత్స్వరూపమహాధ్వజములు

సంగీతమేళంబు జలబజంత్రీలును వనజమిత్రామిత్రవాద్యములును సాంబ్రాణిధూపవాసనఁగొను నెఱిగివి పన్నిటిసోన ధూమ్రమాంపుఁదిత్తి సురుమాయిజల్లుల తురగోత్తమంబును మకరబజ్జీలు నల్వన్నెగొడుగు కత్తిఁ బచ్చపూల్కుల్కిలకలితురాయి ముత్యాలకుచ్చు పెన్మ్రోఁతఢక్క సింహాలలాటంబుఁ జేర్చినపల్లకి బంగారునిగళంబు పాదసరము వెండిహర్వులఁ బవల్వెలుఁగు దీవట్లును జౌడోలు వెట్టినసముదగజము నుభయవింజామర లున్నత్రశాత్రవనారీమఃసీమయనాట్యశాల జంటబట్లును బ్రౌఢసత్కవికృతి మొదల్ తగుతనబిరుదు లన్నియు(1)నొసంగి రాయరాహుత్తని రాయమన్నెఁడని రాయవజ్రీఁడని రాయ లనుచుఁ బ్రేమతోడుతఁ గొన్ని పేరులు దయచేసి మఱిమఱి యతని సచ్చరిత మెచ్చి యీదొర కేబిరుదెక్కుపెన్బిరుదంబు చెల్లు నీకు నటంచు నెల వొసంగ రాజప్రసాదవిభ్రాజమానుండయి జయభేరి మొఱయఁగ సాగివచ్చి స్వపురంబునను జేరి సామంతనృపతులు నిచ్చలు గొలువంగ హెచ్చుచుండె నతనికి శంభుకటాక్షవీక్షణమున నాత్మజుం డయ్యె సత్యవ్రతుండు రఘునాథనృపతిలలాముఁ డేమనవచ్చు నతనిసత్కథ విచిత్రతర మెన్న నమన, పచ్చె, పెరమనామధేయంబులతమ్ములు ముగ్వురుఁ దను భజింపఁ బుణ్యజనంబులఁ బ్రోవఁగా మదిఁగోరి చక్రసంరక్షణశక్తి మీఱి సార్థవిశ్వామిత్రసవనస్థలిఁ గదల్చి సారస్వతరసంబు మీఱఁ బొల్చి పూర్ణశౌర్యాకృతిస్ఫురితత్వముననుండ నతనిగుణంబుల నాలకించి తంజాపురీధరాధ్యక్షుండైతగునట్టి విజయరాఘవమహీవిభుఁడు మెచ్చి ప్రియమునఁ బిలిపించి బిగికౌఁగిటఁ గదించి సరిబేటిగావించి గరిమనుంచి కొలువుండు మంచని పలుకరించినయంత నేమనునోయని హెచ్చరికగ ననువైనదళమును నలదళంబునకును దగునట్టిసరదారుఁ దనకు లేమిఁ దెలియఁ జేసినయంతఁ గలగల యనినవ్వి తద్భావ మెల్లఁ జిత్తమునఁ దెలిసి పదివేలయూళ్లున్న బంట్రౌతు బంట్రౌతె పదిపల్లె లున్నను బ్రభువు ప్రభువె యడిదంబువట్టి కొల్చెడివారమే గాని కొలుచుటవలనఁ దక్కువల్లు లేవు కొలుచువారలకుఁ దక్కువయేమి యనిలోనఁ దనదొరవిడిచి పాఱునది యొకటి మమ్ము మాపౌఁజును మర్యాదల నెఱింగి కొలిపింపఁగల రేని గొలుతుమనిన

(1) లందగ.

నాలాగె నడపింప నచ్చటఁ గొలువుండి స్వామికార్యమున విశ్వాసమొప్ప
వేఁటల గడుసుపోట్లాటలయందును భూదారశార్దూలములను ద్రుంప
శ్రీరామమాడను జేర్చినపతకంబుఁ బెదరామబాణమన్పేరికత్తి
దివ్యాంబరంబులు దివ్యభూషణములు జవనహయంబులు సమదకరులు
పట్టాధికారిమైనట్టి పుత్త్రునిచేత బహుమతిగానిచ్చి పంపఁ దీసి
యారీతిఁ గొన్నినాళ్లచట వాసముచేసి వైష్ణవస్వీకారవార్తఁ జేసి
యతనికొల్వును ద్రోసి యవలపాళెముదీసి తనసీమదొరతనంబునను చేయఁ
బెద్దసేతుపతి యీసుద్దులన్నియు విని వస్తువాహనములవారి దెచ్చి
యిచ్చి స్నేహముచేసి యిదియేల యని తనకుపకారిగావచ్చి యుండుమనిన
నట్లకానిమ్మని యతని నెంచకయుండు పాళెగాండ్రను గొట్టి భంగపఱచి
చెంతనే తంటలుసేయుచునున్నట్టి తేవమార్లను బట్టి కావలినిడి
విశ్వాసతవము సేసి నెమ్మది పుట్టించి యీయూరఁ గొన్నినాళ్లటులనుండ
నొకనాఁడు వేడుక నుబుసుపోకకు బైటి చదురునఁ గొలువుండు సమయమునను
సమదభద్రగజంబు సంకెలల్వీడ్చుక విడివడి యతఁడుండు వీధిరాఁగ
ననుజఁ డౌనమసధరాధీశు వీక్షింప నతఁడు బుద్ధియటంచు నవుడ లేచి
జముదాడిపరుఁజిచ్చి సరసకు నెదురెక్కి యదలింప మదగజం బట్టెతూఱఁ
దొలఁగక యొకమొనఁ దొండముకడఁజూపఁ జఱుకున నదిగొని చుట్టియెత్త
నద్దువైచి బిగింప శ్వాసము విడలేక ధరణికిఁ బడఁద్రోసి గిఱికొనంగ (1)
ఘుజఘుజిక్కనిపోట్లఁ గనుగవ ద్రిప్పియుఁ (2) గొమ్ములు ఫరఁ బూడి దుమ్ము రేఁచ
నమరఁగఁ బరుఁజిచ్చి చిమటావఱకునంట జముదాడి నిగురునఁ జాఁచినంత
మదము జల్లునఁ దీసి యొదిరి ఘీ మనికూసి పాటి హాజారము సేరఁజూచి
యన్నకు మ్రొక్కి యత్యంతభక్తిని నిల్వ నానందభరితుఁడై యాతఁడొప్ప
నావలఁ గొన్నినాళ్ళచ్చట వసియింపఁ బాండ్యసింహాసనపట్టభద్రుఁ
డలరంగఁ గృష్ణముద్దులవీరనరపతి దక్షిణసీమ సాధ్యంబుగాక
నాగలాపురమును నగరికోటను దీయఁ దమచేతఁగాక చింతను వహించి
పలుమాఱు దళపతుల్పాళెముల్ దిగియుండి డాబాలునడపి బేడానఁ దూఱి
లగ్గలువట్టుచో నుగ్గునుగ్గైనారు మఱిసురంగముతోడి చొరవసేయ

(1) గిరిబడంగ.

(2) పొట్లకనుగలితిప్పింప.

మందుసిద్దెలు పూడ్చి మాఁడుపసాగిన వీటుగుడువడి వెలి కుటికినారు
ఊడెముల్వైచుచో నొకవేళ దాగిన బలుపిరంగులు వైచి పాటినారు
కార్యంబుగా దిది కమరుదాఁకి జనంబు చుటుకు సేయునె యిది మరలనాప
నెవ్వరిఁ బంపుదు నేమిసేతు నటంచు సామాజికులతో యోజనలు సేయ
నింతయోజనసేయ నేటికి రఘునాథరాయహంపేరుని ర మ్మటంచుఁ
బిలిపించి యిచ్చటఁ గొలువుంచుకొంటిమా కలనికి మనకు నక్కటలు లేవు
గిరివరధైర్యుండు కేసరిశౌర్యుండు సమరదిలీపుఁ డుజ్జ్వలప్రతాపుఁ
డలఘుం డమేయుఁ డత్యంతబాహుబలాఢ్యుఁ డసమానగుణశాలి యదియుఁగాక
పద్దు పంతము పాడి పౌరుషంబును బుద్ధి నిలుకడ కడఁక లన్నియును గలవు
పదిమైమకార్యాలఁ బనికి వచ్చినవాఁడు పోలముగాఁ బోఁటుకుఁ బోటువెట్టు
విటిగినమూఁకలఁ బురికొల్పఁగనునేర్చు నతనిఁ గొల్చినవార లంతకన్న
నాఁకొన్నసింగంబు లలుగులబోనులు బెబ్బులిగంకులుఁ బిడుగుచివర
లగ్గిమూటలు తెక్కలల్లార్చు పాములు వసులప్రాంతటులు దబ్బనపుఁజటులు
కణుదుర్లకొట్టలు గాలపునంజుళ్లు చిగురుకజ్జాయీలు చెప్పరాదు
వారిగుణంబు లావసుధాధిపుఁడు తక్క నాప్రజఁ గొలిపింప నలవి యగునె
యని వారు వల్కిన నప్పుడ పిలిపింపఁ దిరిచినాపలికోట కరుగుదేట
దళపతి మంత్రి ప్రధానవర్గంబును దనకెదురై కొంత దవ్వురాఁగ
వారితో నేలినస్వామి బేటికిఁ బోవ నాశ్చర్యచిత్తుఁడై యతఁడు నూచి
సామాజికోక్తి నిశ్చయ మని మది మెచ్చి తాంబూలజాంబూనదాంబరమణి
భూషణావళితోడఁ బుత్త్రపౌత్త్రాదిసంతతి వరుసగఁ బ్రభుత్వంబు సేయ
నాటులతులరాజ్య మప్పుడ దయచేసి యది నీకుఁ గాణాచి యనుచుఁ బలికి
పదిరెండువేలతుపాకుల వేయింటికిని గయిజీతమందుననగంబు
కాతు లటంచని లావణంబులు వెట్టి బొక్కసంబున వేతెరొక్క మిచ్చి
యధికసంప్రీతిచే నాదరించుచు వచ్చి క్రమముగాఁ గార్యభాగములఁ దెలుప
రణభేరికాధణంధణధణధ్వనులు పర్వతగుహావళిఁ బ్రతిధ్వనులసీన
వాతూలసంచరత్కేతనపటలికాపటపటత్పటలు దిక్ప్రతతి నిండ
కంఖాణరింఖావిసృంఖలసంఘాతిధరణీరజంబు లంబరముగప్ప
భటసముత్కటపదోద్భవమహాహార్ధతికిని ఫణిఫణామణులు కంపమునుజెంద
దక్షిణసీమకు దళమును నడపించి ముందుగా నాగలాపురముఁదాఁకి

గొప్పఫిరంగులగుండ్లకు వెలినిల్చి కోటమర్మంబు గన్గొనఁగఁ జొట్టి
యెప్పటిఫౌజుగా దిది యేమొ విం తని యచ్చటిమూఁకల కళుకుతోడను
దళములఁబంచి నట్టువలకునుబంచి దురముసేయుంగ నుత్తగుప్రసంగ
నేకరంజకముగా నెసఁగుఫిరంగుల గడగడగడగడగడలును
గుండుగ్రోవుల గుభగుభగుభగుభగుభల్ బెడిదంపు తేకలాల్ బెడబెడలును
జబురుజంగుల జరజరజరజరజరల్ మెనుతుపాకుల ఫెళఫెళఫెళలును
జక్రాల గిరగిరల్ శరముల బిసబిసల్ చుఱుకైన బాణాల చురచురలును
చిచ్చువానల చిటచిటచిటల్ కత్తుల చకచకల్ చివ్వల టకటకలును
గదనశూరుల కహకహకహ లేకమై భూనభోంతరము కప్పుకొని రాఁగ
ముమ్మరమ్ముగ నొక్కమూలపోటుచు బెట్టి యామూలకోట వారందరాని
యట్టి బెడాలున నవలిప్రక్కలనుండి జముదాడిఁ సగర్తి సమరఁ బూడ్చి
నిచ్చెన లొట్టకు నిలిపి గొల్లు మాటంచు సురతాణిల్గ్గను జూపినాత
నేమలుపాచాట నెండ్రకాయలమూట విచ్చినదారి వేర్వేఱఁ శాటి
బైరిడేగలఁ గన్న బకము తానని యెన్నఁ దన్నుకి పడ కీలి తడఁప్రసాలి
యడిదము ల్దిగవైచి యంబరమ్ములు పీచి కావుకా వని కూసి కలను బాసి
శరణాగతికిఁ జొచ్చి చరణమ్ములను గ్రుచ్చిపట్టిన దయవచ్చి ప్రాణమిచ్చి
యచట తాణెము కొండ ఊమరఁ గాజులఁబెట్టి తక్కుపాళెములపైఁ దాఁకముట్టి
వన్నియమోహమున వన్నియఁ దొరఁగించి ప్రాలియత్తేవుఁబిపొంగిగాంచి
శిన్నణంజాత్తేప్రఁ జాతచే నొప్పించి యట్టప్పనాయనిఁ గొట్టి చించి
కట్టబొమ్మప్పను గర్వంబు సడలించి వరకామినాని దోర్బలము గ్రుంచి
ఘుంటమనాయని సింగిప కొట్టుపలించి తుబచ్చినాయనిఁ బోలఁగఁ బాచి
చిల్లరపాళ్యాల నెల్లను భర్జించి చేసనశౌర్యంబుఁ జెప్ప నేల
పాళెమువచ్చినవార్త లూఁకొనుదాఁక భేరీనినాదంబు విన్నదాఁకఁ
గాదన్నఫౌజును గనులారఁ గనుదాఁక నిలుచుటగాక మున్నిలువలేక
యఖిలనృపాలకు లళికి కప్పముగట్ట జయమునఁ దిరిగెడు సమయమునను
దమపైనఁ దాఁకునో తాఁకఁడో యని యంచు మణపారెపాళ్యాలమట్టు వినుము
బూచినాయఁడిఁ కెందుఁబోద మంచును గుండె లక్కినాయఁడు కొండలెక్కసాగెఁ
జామినాయఁడు బొక్కసంబు లావలఁ జేర్చెఁ గమ్మినాయఁడు జాతకంబుఁజూచె
ముద్దన్న సుతులకు బుద్ధుల నెఱిఁగించె లింగన్న జపముసేయంగఁ దొడఁగె

నాళబురంతయు నవుడు చారులు వల్కఁ జెఱునవ్వొకింత దఱలి వచ్చి
తద్ద త్తమ త్తమాతంగఘోటకరత్న భూషణా లేలికముందు వెట్టి
స్వామిభృత్యన్యాయసరణిని దెల్పుచు నదియెల్లఁ దా నిచ్చినదియుఁగాక
తనబిరుదములఁ గొనుమని దయచేసి సీమకుఁ బొమ్మని సెలవొసంగ
బృహదంబికాదయా వీక్షణమ్మునుగాంచి నవసాలపుర మనునగరుఁ గట్టి
శాశ్వతసామ్రాజ్యశక్తిసంపన్నుఁడై బహుపుత్త్రలాభంబు నడసి యుండఁ
గదనవీరావేశుఁ బెదరాయధాత్రీశు విజయప్రకృతి ముద్దువిజయనృపతి
ధీరగుణాధారుఁ దిరుమలహంవీరు రవిసమప్రభుఁ జిన్నరాయవిభునిఁ
జదువుల సాముల సకలసంపదలను దనకు సమానులం జేసి నెనర్చి
విజయగుణాఢ్యులై వెలయుచువా రుండఁ గ్రమ్మరఁ ద్రిశిరఃపురమ్ముఁ జేరి
దానైక నిస్తంద్రు దళవాయి నరసేంద్రుఁ గలనికి సాక్షిగా నిలువఁబనిచి
కేరళదేశంబు సారి బయల్దేఱి కంభము గూడలూర్ కైకొట్ట్రాళంబు
మొదలైనసంస్థానములను జయించుచుఁ గంచుపిరంగులు గజఘటలును
గావలసినవెల్లఁ గైవసం బొనరించి యేలికసామికి నిచ్చి పంచి
మైసూరుదళముల మాన్కొని సరదల గడులెల్ల నగరికిఁ గట్టి యిచ్చి
తంజాపురీంద్రుని దళము తల్లడమందఁ దిరుకాట్టుపళ్లిఁ దీసి దొరకునిచ్చి
తొరుయూరురెడ్డిని దుమ్ముమన్నుగఁ గొట్టి యరియాపురమువారి నడవి కనిచి
యొడయారుపాళెము నొకగడెలోఁ దీసి వాలికొండపురిఁ గైవసము సేసి
మఱియు నానలనుండు మన్నెల కెల్లను మనమున నొకభీతి దనర సల్పి
ప్రభువును మెప్పించి బహుమతులను గాంచి తనపురంబును జేరి ఘనత నుండ
బైరి కొంగలపైనఁ దూలుచోఁ బిట్టలు కిచకిచయని పోదల్ కినియుదారిఁ
బండార మనువాఁడుఁ బల్లికొండంపును సింగప్పులియు మఱి చిన్నదొరలు
వెలుపున డాఁగుచో వెలువఁగఁ దగ దని బాళోజిపంతులపైని దూఱి
రెండువేలుగుఱ్ఱంబు లుండియుఁ బరువారఁ బట్టుకోటను లగ్గవెట్టి దుముకి
తత్సతీవేణి మాత్రము కేలఁగైకొని గుఱుతుగా సీమకుఁ గొంచువచ్చి
తంజాపురీంద్రుని దత్తఱింపఁగఁ జేయ నాతఁడు మదినొచ్చి యాగ్రహమునఁ
బెద్దసేతుపతికిఁ బిమ్మటఁ బట్టాన నడవిమానిసి యొక్కఁ డాని యుండ
వానితో స్నేహించి వగపు లెల్లను దెల్పి నాలుగువేలగుఱ్ఱాలఁ గూర్చి
కలనుసేయు మటంచుఁ బలుమాఱు వల్కినఁ దనకుఁగా బుద్ధొకింతయును లేని

కాల్బల మొకలక్షఁ గాకులవలెఁ గూర్చి తంజావురీంద్రు మద్దత్తు ఫౌజుఁ
గూడుక తిరుమయంకోటకు నరుదెంచి యదె భద్రమనుచుఁ దానట్టె యాని
పెద్దసేతుపతికి బిడ్డ మైతగునట్టి హిందురాయ్రను నని కేగు మనినఁ
బొదనున్న బెబ్బులి నదలింపఁ బోవుట గారా దనిన వాఁడు గనలి చూడ
నాఫౌజుఁ దోడ్కొని యాశూరవన్యాంపు బోరన సంద్రము ల్పొంగినట్లు
పేరెయూర్ లోపలఁ బెద్దపాళెము డించి ముందుగా నూడెము ల్పొంపుపఱిచి
కవినాటి చెఱువాని కడయక్కుడిం దాఁక మఱవలపూన్చి ముమ్మరము సేయ
వేగరుల్ ఫౌజదే వెడలె ననఁగను నెవ్వారి దని కను లెట్టఁజేయఁ
బసిఁడికాఁకర కాయ పనిహర్వ్యపోఁగులజోళ్లు తొమ్మున్రవేలు తోళ్లచెవులుఁ
బొట్టెలుకొమ్ములపోలిక మెలిదసు జంపుగాఁ బెరుఁగు మీసాలకట్టుఁ
గొండెలు మూయించి కొనలు గుమ్మడ్లాఁక జాలుగానిడిన రుమాలసొగసు
బల్లకట్టెలనుంచి యొళ్లు మోఁకాళ్లపైఁ బడఁగఁ గైసేయు మప్పట్లకళ్లు
గుఱుతు లటంచని వెఱచుచుఁ బలికిన మరవఫౌజు లటంచు మదినిఁ దెలిసి
కలకల మని నవ్వి కడుదుమీసము దువ్వి కేల దిండును దట్టి కేక వైచి
వాసిగా వెన్నకుఁ బంట్లువచ్చినవార్త కానీ యటంచు నాగ్రహము సేసి
యాఁకలికై సింగ మడవిఁ శారాడంగఁ బెట్టయేనుఁగులు గన్పట్టినట్లు
విందురాఁ గూరకై వేఁటకైరావఁ దలంప నంటింటఁ గుందేళ్లు వచ్చినట్లు
వచ్చినా రని కిన్క హెచ్చఁ బల్కుచునుండ నాలోనఁ బోట్లాట లనుచుఁ బొంగి
జీరాలఁ దగళాలఁ జిలుతాలనుఁ వైచి బెడిదంపుబేడిల సడుముగట్టి
డాపునవాఁడినిడ్డ సురెలురెండిడి నలకేలను బదంగు వహిఁగఁ బూని
డాకేలఁ దళుకుఁ గేడపుబిళ్ళనెక్కించి సింగాణితరకస మంగుగఁ గొని
తాజికచ్చిహారబ్బి తేజీలపైనెక్కి ఫౌజుఁ దోడ్కొనివచ్చి శౌరు నిలుచు
వుత్తురిలనుం గని పోరికి మీరేల పొండని పల్కినఁ బోమటంచుఁ
గొంచ గువ్వలను ద్రొక్కుచునీయఁగా నవ పికిలీల గురుజులఁ బీఁచమణఁచుఁ
గావున నీఫౌజు కలనినిగొట్టిన మఱివెన్క నీఫౌజు పఱవఁగాదు
పచ్చిగోఁడలనుండి ప్రతిదినంబు నరళ్ల ఖండాలఁగొనమె యట్లుండ నేమి
యనుచు మిక్కిలి వేఁడ నైనఁగానిమ్మని ఫౌజుఁ బొట్లముగ నేర్పడఁగ నడఁచి
ప్రళయవేళావిజృంభమ్మహాంబోధరగంభీరనిర్ఘోషకఠినభూరి
భేరీవిరావనిర్భిన్నపద్మభవాండభాండతండంబుగా బయలువెడలి

. కవినాడిచెఱువల్లుకడనుండి మెల్లఁగ నెలగోలుజగడం బొకింత నడుమ
నొకటిరెండగుచు నట్లుండి పద్దైదయి వెన్కనూఱయి యంత వేలసాంఖ్య
ఫెళఫెళఫెళఫెళఫెళఫెళఫెళ యనినాదు నాదాలకనాల్గుగెడలుఁ
బలుతెలంగుల పిరంగులు జజాయులుఁ దుపాకులు సరగోవులుఁ గలసివాఁగఁ
గలసియొక్కమ్మడిఁ గాలమేఘంబులు కుప్పలువడ జాళ్ళు గురిసినట్టు
లుచితకాయలఁ జేటనుంచి చల్లినరీతి గచ్చుగెల్లులు గాజె గార్చినట్టు
గుండులు వెల్వడి తండోపతండమై ప్రక్కలఁ బిక్కల బంక్తి రొండ్లఁ
గళ్ళముల శిరములఁ గనులను జనులను గాళ్లను గీళ్లను వ్రేళ్ల నోళ్ళ
పెళ్లన విఱుచుచుఁ గొలగాఁ బదివాఱువేలవంతునఁ దాఁకి తూలఁజేయ
నిలుచున్నమానిసి నిలుచున్నయట్లాఁగెఁ దగ్గియున్నభటుండు తగ్గినట్ల
త్రొమ్ము కెత్తుతుపాకి త్రొమ్ము కెత్తినయట్ల దించుతుపాకుల దించునట్ల
బుఱ్ఱమందును జేతఁ బోయుచునున్నట్ల చెవినిరంజకమును జిలుకునట్ల
గట్టనకై సలాకను దీయుచున్నట్ల త్రాటినిప్పునని గుర్ తట్టినట్ల
బిగువుగుండ్లను గోఁకి పెట్టియాడ్చిన యట్ల గొప్పైనచోఁజెక్కి కొఱుకునట్ల
యెదుటి ప్రక్కలనుండు నెలగోలుమూఁకల నేకముహూర్తాన నించుకంత
కనిపించి పొగ క్రమ్మ గాఢాంధకారమై దిక్కు విదిక్కులుఁ దెలియకున్నఁ
గరులపై కరుగు సింగముల వితానఁ గాఁజులఁజూచినంత జన్నమని తూఱుఁ
జావడమ్ములరీతి సన్నమీాలనుగొనఁ బాదలికలిడు లకుముకులదారి
ధేధేయటంచని తేజీలదాఁటించి కోయనియార్చి కైకొన్న బేడు
మాల్ పిరంగులచూసి మార్తురఁగనిడాసి కలను సేయఁగఁ గూసి ఘాత సేసి
ఖంగు కఠిల్ పెఠిల్ ఘుఃఖలు ఘుల్లు ఖుజుక్కు రన జంటజీరాల నంటినుంట
భగ్గుభగ్గుననగ్గిఁ బడిమిణుంగుఱుగమి మింటికినెగయుచు మెఱయనులికి
దగళాలపై కప్పు తెగిదూదులెగయుచు శరదభ్రములచాయసనఁగవినరి
చిలుతాలు లాలువచిప్పలు చిద్రుపలై కుప్పలువడఁగఁ జేకొద్దిఁ గొట్టి
తలదప్పఁ గేడెము నిలుప మండీలుండి తొడలురెండును దెగిపడఁగ మొత్తఁ
గాళ్లకు వ్రేయంగ గమకించి యదితప్పఁ దలవీడ ధారశుద్ధముగ వైచి
చినిగినచిలుతాలు తునిగినయడిదముల్ విచ్చుచేదస్తులు విఱుగును రెలు
పగిలిన కేడెముల్ నుగిలినపేటీలు గుట్టలవలెను గన్పట్టఁ బెట్టి
మీాసముల్ వడివేసి దూసితీర్చినయట్ల భుజమప్పళింపఁ గేల్ మూసినట్లు

వెడకేకకై నోరు వెడలుపించినయట్ల కటకటిచే నాకు గఱచినట్ల
తరకనకట్టలఁ బెఱుకుచునున్నట్ల బిగువుపిఁగాణులఁ దిగియునట్ల
అసి సాఁచుకొని చూచి హయము మీటినయట్ల డాపసురెకుఁగేల్ డాఁచినట్ల
బరిచీలనెగనత్తి నైవఁబూనినయట్ల పరహతికై యూర్పుపట్టినట్ల
యొకప్రక్క ముందు వేఱొకప్రక్క యందలి గిరివడినట్లఁగ పొరలుకరులఁ
గరులపైహరులును హరులపైదొరలును దొరలపైసురపుంతరులవిరులు
నన్యస్థలంబున నాఘాల మానేత్ర మాగ్రీవ మావత్స మానితంబ
మాగుల్భముగఁ గానవైయున్న ఖాడంబు లితరస్థలంబున నేకక్ర
దృక్కర స్తనపద దేహభాగములుగ హబిసీపఠాణి సయ్యాన్న రాణి
సిలెదార్ల జమెదార్లఁ జేకొద్దిఁ బెగఁగాచ్చి వధ్యులెవ్వారని పొఁజూడ
నై జీత మొకవంకఁ గనిపింపఁ గావునఁ గలచిగొల్లుసకుఁ దొంగులను ద్రొక్క
భాహజారిరాణ్ణాకరా తేజల గుప్పునవైవ నెగ్గుఁబడి సాటా
టొకటొకమనిచివ్వ టొక టొకమనిదాఁగి వంచఁ యకమె యాప్రక్క ప్రాల
ధరణిపైఁబడువారి గొరిసెలద్రొక్కించి యాతల్ నష్టమె యనలఁ జేరి
పులకరింతైన సేఁకులవలెఁ జవ్వలవంచి కమ్ముక యూగువారిఁ జూచి
యొఱలఁ గత్తులు వైచి తరకసల్కొద్దిని గట్టల బిగువు సింగాండ్లఁ జెంది
పలపల వచ్చినఁ భాఱెడునంతలో సొకైన గుఱ్ఱాల సూకి సుదెలఁ
బండుగు వేటలఁ బందెపుఁ బెఱుకులు వడదోసపిండెల వలెను వైచి
దాయాది పాల్వంచు దారినిఁ గూరకై తఱిగినరీతి బద్దలుగఁ జేయ
నుదుటున నొకఁడొక్కఁడెదిరి చివ్వనుబూని కవిసి సూర్యాపి సూర్యకాంతమట్టు
లేచెంత వచ్చిన నేచెంతఁగాచిన నదలించి చివ్వను బదరియెత్తు
దట్టిగుఱ్ఱము నడికట్టులోఁ బడమీటి మార్చికొట్టిన భూప్రమాణ మెఱఁగి
తొలఁగించి వాగున దూసి డావంకరా హయమును ద్రిప్పి హస్తాభరణము
విష్ణుచక్రమ్మును విస్సందు రామబాణ మ్మలిమత్తును నఱకువరున
నొరయక నఱకుచు నఱకు దప్పినఁ బోటుఁ బోటు దప్పిన మీటు మీటు దప్ప
నుసి యుసి దప్పిన విసరు విసరుదప్ప మఱియొక్కగమన మేమఱక నడుప
సాదన మెఱనడి సాహసంబును జూచి యింద్రదేవ్రఁడు మది నింపుపుట్టి
యీలాగు ననిసేయ నెవ్వారితర మని బహుమతు లిచ్చినవహి దలిర్ప
ఛత్రచామర కేతుసామజాందోళికాతురగదుందుభులను దాంపొసంగ

మంచివాఁ డితఁ డని మదిమెచ్చినట్లాగె నింద్రపట్టము వాని కిచ్చిపంప
నన్వర్థసంజ్ఞఁడై యాతండు విలసిల్లెఁ దమకీనలుకదారి తరలిపాటి
గాలికన్నను మంచి కాళ్ల వేగము మించి మఱుఁగుఁదావులఁ జూచి మరలనాచి
దైవాలఁ బ్రార్థించి తప్పఁగా మదినెంచి తప్పట్రోవలఁ బట్టి దగను దొట్టి
యడవులలోఁబడి యంఘ్రులు దడఁబడి పుట్టలపైనెక్కి పూరిమెక్కి
పొదలఁదూరెడువాని పదములఁ బట్టీడ్చి దూరానవైచి తాఁ దూఱుకొనుచుఁ
దానున్నచోటికి మాసిసివేసెరా గుంపుసేయకుమంచుఁ గూఁతలిడుచు
జీనువపెట్టలఁ జెరతనే కనుఁగొని యటవఁ బేఱుఁ దలఁచి యవలఁ జనుచుఁ
బైఁడికంటెయు బల్లి పలికినఁ దెలియక గుఱియేమొ కీడని యెంచికొనుచు
సీచివ్వ యేవన కేకలు పెడన సరిసరి యంచని సరసుకొనుచుఁ
బెద్దకూఁతునకింటఁ బెండ్లి గొచ్చెనెల నెఱవేఁయుండిన విఱుగననుచు
నిఱువంటిదొరకోలు పేర్మిఁగారాద లు చని పొందలదూషించికొనుచు
దొరపైని దప్పేమి సరదాకు లనుచైన వాఁ డొక్కఁ పనియుఁ గావలయు ననియు
సరదాల్గు మిష్టిల్లు చనుఁడంచు వక్కాకు లిచ్చి యీయాకూఁత లేలయనుచుఁ
నవ్వమీఁదట నేను జేబు సేర్చెడువేళ నెను కొంటితుమ్మను వింటినంచుఁ
బాళ్యానకునునేను బైనమైనడుచుచో నొంటిబాఁపఁడు రాఁగఁ గింటనునుచు
నేను బెంచిన వేఁపి నిఁబవక పలుమాఱు నెడనుచుండి కుడికి నేగె ననుచు
నాచార్లనుచు వచ్చి యటువబాఁపం డేమొ చెవిఁ జెప్పినందునఁ జెడితినంచు
నమవనయొక్కప్రొద్దుగుచరా దనియొఱంగి పట్టితి నేను నాఫల మటంచు
నెందుకు వేర్వేఱ నెంచేదు మనబైసి యోపట్టుదెలియరా యరు లటంచు
మరవమరాటీలు విఱిగిరా బహుప్రజ లడవులఁ గొండల నంతఁదాఁపు
దొరకదు ఘాక ముందరఁ బోడ మన్నట్లు కైజీతములు ముందుగానె విఱుగ
మురవమరాటీల కరయ రా సాకబాట గ్రహచారదోష మేకముగఁ దాఁకఁ
పేదవానికిఁ బుట్టు బిడ్డలకై వడి నప్పచ్చి యప్పచ్చి యనెడువారు
ననిసేయుపని చక్కనాయెనే యనుదారి నాయనే యంచని కూయువారుఁ
దన్ని విడిచి రంచుఁ దగవు దెల్పెడి రీతిఁ దన్నితన్ని యటంచుఁ దాఱువారు
వైరిపాణికృపాణి బలుచుఱు కనురీతిఁ శాణిపాణి యటంచుఁ బాఱువారు
మాబ్రతుకేఁకఁ దాఱుమాఱాయె ననుమాడ్కి మారేయటంచని మరలువారు
నధిపుఁ డిచ్చినరూక యనిని నిల్వకపాఱ నప్పునఁబడినట్టు లప్పునఁబడి

తడిచేతఁ దమమేను గడగడ వడఁకఁగాఁ దరిఁ జేరికొని నిజోద్యత్ప్రతాప
శిఖిశిఖాపటలంబు సెగఁ గాఁచికొనుచును వలసినయట్టి దిక్కులను గూర్చి
విఱుగుటఁ గనులారఁ బరికించి జయభేరి మొఱయంగ నగరికి మరలివచ్చి
మజ్జనకాది(1)ధీమజ్జనవిరచితబిరుదప్రబంధము ల్వినుచు మెచ్చి
యఖిలవస్తువుల వాంఛాతీతముగ నిచ్చి యానందభరితుఁడై యాతఁ డొప్పె
నతనిపుత్త్రులలోన నత్యంతగుణశాలి నిజమహఃకిరణాళి విజితహేళి
తిరుమలప్రభుమౌళి ధృతవైరిరాణ్మౌళి సకలదిగ్విజయంబు సాలఁగాంచి
శేషభోగాప్తి విశేషమే మనుచు నశేషభోగాప్తి సుస్థితి వహించెఁ
దత్తపం బెట్టిదో తద్భాగ్యమెట్టిదో యతనికి శ్రీవిజయరఘునాథ
ధాత్రీశ్వరుండు పుత్త్రాగ్రణియై మీఱె యాదివిష్ణుండైన యల్లకృష్ణు
నిఖిలసంతతవితీర్ణీయదోర్యుగమట్ల రాజగోపాల తిర్మలనృపాలు
రనుజులునై భృత్యులట్ల సేవను జేయ భవ్యసామ్రాజ్యవైభవముగాంచి
శౌర్యంబును బ్రతిజ్ఞ శాస్త్రపాండిత్యంబు భక్తిరక్షణమును బరఁగఁ బూని
పదివేలగుఱ్ఱపుఁబౌజుఁ దోడుకవచ్చు నానందరాయుని ననిని గెల్చి
పదియాఱువేల వార్వపుమూఁకతో వచ్చు చందఖానుని గొట్టి జయము గాంచి
లక్షలకోట్లదళంబులతో వచ్చు నల్లపత్తేసింగు నలతుభోజిఁ
గొనియాడునట్లుగాఁ గొత్తలలో నాఁగి బిరుదువజ్రీఁడనుపేరుఁ జెంది
రెండవపాఛా యితం డన నుతికెక్కి నలనిజాముగుడారు గరుసు దాఁక
నవపత్తు ధణధణంధణధణయని మ్రోయ బేటియై కొన్ని పోట్లాటలందు
నాదౌర మెప్పించి హంపీర్లు వజ్రీలు సరదార్లు మొరసు మన్నెఱిక మొన్నఁ
దమతండ్రి తాతముత్తాత లార్జించిన బిరుదు లన్నింటిని మెఱయఁజేసి
పాండ్యసింహాసనపట్టభద్రులు తమప్రాణపదం బని ప్రస్తుతింప
నామిహీరాచలం బాపటీరనగంబు సత్కీర్తికన్యక సంచరింప
నినుఁ బుత్త్రిగాఁ గని నీమురువు నీహరువు నీరీతి నీఖ్యాతి నీమనీతి
నీరూపు నీవైపు నీయేపు నీయోర్పు నీముద్దు నీపద్దు నీమహద్దు
వీక్షించి యంబుధివేష్టితావని యువరాజ్యపట్టం బొనరంగఁ గట్టి
యలరుచునుండఁగ నట్టి యావనరీతి హాయని మదిఁ గోరి హాసుదేఱి
యంబరోద్ఘుష్టరభవ్యతరదుర్గగోరోజ స్వారామసుమశోభితాళికబరి

(1) కవిజనకుఁడగు సీతారామయ్య.

శ్రీకర సుగుణరత్నాకర మేఖల యజ్ఞాకరవిహారి హంసయాన
సంతత నాదేయజలముగ్రశువు లొప్ప మానితసస్యరోమాంచ యగుచు
క్షోణీవరారోహ శోభనాంగి నటంచు వద్దఁ జేరిన భుజపాళిఁ జేర్చి
త్వద్రతిసుఖమొంది తర్వాత యాచమఖానుని గడెలోనఁ గలనఁ దఱిమి
విజయలక్ష్మి వరించి వేడుకగానుండ నావలఁ బుత్త్రేచ్ఛ ననఘకులజ
కాంతలఁ గొందఱఁ గల్యాణ మొనరించి యందఱుఁ బుత్త్రభాగ్యంబుఁ జెంద
వారిలో నగ్రజు బాలవిజయరఘునాథేంద్రు రమ్యగుణమ్ముఁ జూచి
నీవు పొంగుటకేమి నిఖిలజనంబులు హృదయాబ్జముననను సమ్మదముపూను
నాజన్మముగ భవదాత్మజచరితంబు వినవలె వినిపింతు వేడ్కతోడ
క్ష్మాపతుల్ దనుఁగని కాపురుషు చనునోడి ననుకరించె ననంగనట్టు లనుచు
నాదిరాజయశంబు లన్ని లోఁగొనురీతి వాలాయమున నుగ్గుఁబాలుఁ గ్రోలి
యుర్విభరింపంగ నురగరాట్త్వముఁ జెంది చెలువుమీఱఁగఁ బొట్టచేతనడచి
తనకెక్కిరికిని సాటియనఁగఁ జూచెద రమ్ము పృథివి కన్నట్లు జాబిల్లిఁ బిలిచి
సంతతద్విజసంఘసంయుక్తిఁ బాదమున న్వలె మెల్లమెల్ల పల్వరుస మెఱసి
బాల్యంబునను నిట్లు ప్రబలుచురా నింక విదియచందురుమాడ్కి వెలయు ననుచు
వంశావళి యొనర్చి భవదీయసంతతి యాచంద్రమస్తార కాబ్జమిత్త్ర
కులపర్వతంబుగా వెలయంగఁ జేసితి మత్కృతాశీర్వాదమహిమవలన
జలనిధివలయితసకలమహీతలపరివృఢసుమకుటపటలఘటిత
గుణయుతమణిగణఘృణిసముదయవిలసితపదయుగసరసిజుఁడ వగుము

గీ. కోటికులదీప! కామినీకుసుమచాప!, యమితసచ్ఛౌర్య! రాయపదాంకధుర్య!
ఆర్యజనగేయ! తొండమానాభిధేయ, రాయరఘునాథనృపచంద్ర! రణమృ
గేంద్ర! ధరణివర్ధిల్లు మాచంద్రతారకముగ.

సమాప్తము.

హిందువుల బీజగణితము.

కొన్ని నెలల క్రింద నీపత్త్రికయందు హిందువుల గణితశాస్త్రమును గురించి విచారించుచుఁ బ్రసక్తానుప్రసక్తముగ బీజగణితవిషయము మనయార్యులజ్ఞానభాగమును దిఙ్మాత్రముగఁ బ్రదర్శించితిని. విస్తరభీతిచే ననేకవిషయములను సవిస్తారముగ నిరూపించలేదు. ప్రస్తుత మీవ్యాసమున శూన్యషడ్విధనిరూపణము (The operations as applied to zero), కరణీప్రకరణము (The irrational quantities), ఏకవర్ణసమీకరణము (The Simple equation), అనేకవర్ణసమీకరణము (The Simultaneous equations), అవ్యక్తవర్గ సమీకరణము (The quadratic equation), కుట్టకవ్యవహారము (The indeterminate equations) వీనికరణసూత్రములను, ఉదాహరణములను క్రమముగ విశదీకరించెదను. ఇచ్చటి శ్లోకములన్నియును భాస్కరాచార్యుల బీజగణితములోనివి. అందఱికి నర్వాచీను లగుటచే వీరన్నివిషయములను వ్రాసియున్నారు.

శూన్యపరికర్మములు.

శ్లో॥ ఖయోగే వియోగే ధనర్ణం తథైవ ।
చ్యుతం శూన్యత స్తద్విపర్యాస మేతి ॥

ధనఋణసంఖ్యలతో శూన్యమును జేర్చినఁ గాని, వానినుండి శూన్యమును దీసినఁ గాని, యాసంఖ్యలు మార్పులేకయే యుండును. శూన్యమునుండి ధనఋణసంఖ్యలఁ దీసినమాత్ర మవి ఋణధనము లగును. అనగా $a + 0 = a$ అనియు, $0-(\pm a)=\mp a$ అనియు నర్థము.

శ్లో॥ వధాదౌ వియత్ ఖస్య, ఖం ఖేన ఘాతే,
ఖహారో భవేత్ ఖేన భక్తశ్చ రాశిః ॥

శూన్యమును ఏసంఖ్యతోనైన గుణించినను, శూన్యముతో నేసంఖ్యనైన గుణించినను శూన్య మగును. ఏరాశినైన శూన్యముతో భాగించిన నది "ఖహార" మగును. ఇచ్చట "ఖహార" మన శూన్యముతో భాగింపఁబడిన రాశియని యర్థము. ఈ "ఖహార"మును దెలియఁజేయు సంకేతాక్షరము లెవ్వియు మనవార లుపయోగించినటులఁ దెలియలేదు. రాశియు, విభజనసంకేతమును, శూన్యాంకమును జేర్చి వ్రాయుచుండినటులఁ దెలియుచున్నది. అనగా $a \div 0 =$

3÷0 అని మాత్రమే వ్రాయుచుండిరి. దీనిభావమును మాత్రము భాస్కరా చార్యుఁడు స్పష్టముగ నీరీతిని దెలుపుచున్నాఁడు.

శ్లో॥ అస్మిన్ వికారః ఖహరేనరాశా వపిప్రవిష్టే ష్వపి నిస్సృతేషు। బహుష్వపిస్యా ల్లయసృష్టికాలేఽనంతేఽచ్యుతే భూతగణేషు యద్వత్ ॥

ప్రళయకాలమునఁ బరమాత్మునియం దెన్ని భూతగణములు ప్రవేశించినను, సృష్టికాలమున నాతనినుండి యెన్ని భూతగణములు వెలువడిన నాతనియందు వికారములు తోఁపనిరీతిగ శూన్యాంకముచే విభజింపఁబడిన రాశితో నెన్ని రాసులఁ జేర్చినను, దానినుండి యెన్ని రాసులఁ దీసినను వికారము లెవ్వియుఁ గలుగవు. ఇటుల వికారములులేని రాశి యనంత (infinity) మనఁబడును. శ్లోకములోని «అనంతే" అనుపదము పరమాత్ముని పరముగాను "ఖహర"రాశిపరముగాను నున్నది.

[నాకు లభించిన పుస్తకములోఁ గొన్ని చోటుల మూలవ్యాఖ్యానంబులకు భేదము తెలియక ముద్రించి యుండుటచే నీశ్లోకమును వ్యాఖ్యానగత వాక్యమని భ్రమించి పూర్వవ్యాసమునఁ బొరపాటుగా వ్యాఖ్యాతలకు మాత్రము "ఖహర"రాశి స్వరూపము తెలిసియుండినదని వ్రాసితిని. ఈవిషయమును జదువరులు గమనింపఁ బ్రార్థితులు.]

కరణీవ్యవహారము.

కరణీసంకలనవ్యవకలనము లొకేసూత్రమున నిట్లు నిరూపింపఁబడి యున్నవి.

శ్లో॥ యోగం కరణ్యో ర్మహతీం ప్రకల్ప్య ఘాతస్యమూలం ద్విగుణం లఘుంచ। యోగాన్తరే రూపవదేతయోః స్తః ॥

కరణీయోగవిధానము:— కరణీసంఖ్యల యోగముతో నాసంఖ్యల గుణనమూల ద్విగుణమును జేర్చవలయు.

కరణ్యంతరవిధానము:— కరణీసంఖ్యల యోగమునుండి యాసంఖ్యల గుణనమూలద్విగుణముఁ దీయవలయు. అనఁగా

$\sqrt{8}+\sqrt{2}$ అను గణితములోఁ గరణీసంఖ్యలు 8, 2. వీని యోగము = 10; వీనిగుణనమూల ద్విగుణము$=2\sqrt{8\times 2}=8$.

కావున $\sqrt{8}$, $\sqrt{2}$ కరణుల యోగము$=\sqrt{10+8}=\sqrt{18}$ ఈరీతినే యంతరము $\sqrt{8}-\sqrt{2}=\sqrt{10-8}=\sqrt{2}$ అని సూత్రఫలితార్థము. ఇదియే ఆధునిక విధానమున

$$\sqrt{8}\pm\sqrt{2}=\sqrt{(\sqrt{8}\pm\sqrt{2})^2}$$
$$=\sqrt{8+2\pm2\sqrt{8\times2}}$$
$$=\sqrt{10\pm8}=\sqrt{18}\text{ or }\sqrt{2}.$$

కరణీవర్గమున మూలవిధానము.

శ్లో॥ వర్గే కరణ్యాయదివా కరణ్యో స్తుల్యాని రూపాణ్యథవాబహూనాం।
విశోధయేద్రూపకృతేః పదేన శేషస్యరూపాణి యుతోనితాని।
పృథక్తదర్థే కరణీద్వయంస్యా న్మూలే,...

రెండు మూఁడు మొదలగు కిరణుల వర్గమున కరణీసంఖ్యలును రూపసంఖ్యలును (integers) గలవు. ఈవిధ మగుగణితముల మూలవిధానమునఁ గరణీసంఖ్యలకు సమమగు రూపసంఖ్యలను వర్గాంతర్గతరూపసంఖ్యవర్గమునుండి శోధించి, యవశిష్టసంఖ్యయొక్క మూలముతో వర్గాంతర్గతరూపసంఖ్యను జేర్చియు, నిమూలమునుండి వర్గాంతర్గతరూపసంఖ్యను దీసియు ద్వేధీకరించిన నాగణితమూలము లగును.

అనఁగా $\sqrt{24}+5$ అను గణితమునకు మూలవిధానమున రూపసంఖ్య వర్గము$=5^2=25$

దీనినుండి కరణీసంఖ్యకు సమమయిన రూపమును శోధించినయెడల

$$25-24=1$$

అవశిష్టము $=1$
మూలము $=\sqrt{1}=1$

ఈమూలముతో వర్గాంతర్గతరూపమును జేర్చిన $1+5$ అగును.

ఈమూలమునకును వర్గాంతర్గతరూపమునకు నంతరము $5-1$ అగును.

వీనిని ద్వేధీకరించిన $\frac{1+5}{2}$, $\frac{5-1}{2}$ లేక 3, 2 అగును.

ఇవియే మూలకరణులు.

అనఁగా $\sqrt{24}+5$ అను గణితమూలము $\sqrt{3}+\sqrt{2}$ అనుట. ఈవిధానమాధునికగణితములో నీక్రిందిసూత్రముల ననుసరించినది.

(1) $(\sqrt{x}+\sqrt{y})^2=x+y+\sqrt{4xy}$.

(2) $(x\times y)^2-4xy=(x-y)^2$.

ఇచ్చట $x+y$ అనురూపమును, $4xy$ అనుకరణియును మనకుఁ దెలియును. అందుచే రెండవసూత్రమునుండి $x-y$ తెలియును. కావున x, y ప్రత్యేకముగాఁ గనుఁగొన నగును.

ఏకవర్ణ సమీకరణము:—కరణసూత్రము.

శ్లో. యావత్తావ త్కల్ప్య మవ్యక్తరాశే ర్మానం తస్మిన్ కుర్వతో ద్దిష్ట
మేవ। తుల్యౌపక్షౌ సాధనీయౌ ప్రయత్నాత్ త్యక్త్వా క్షిప్త్వా వాపి
సంగుణ్య భక్త్వా। ఏకావ్యక్తం శోధయే దన్యపక్షాత్ రూపాణ్య
న్య స్యేతరస్మాచ్చపక్షాత్। శేషావ్యక్తే నోద్ధరే ద్రూపశేషం వ్యక్తం
మానం జాయతే ఽవ్యక్తరాశేః

అవ్యక్తరాశికి (the unknown quantity) 'యావత్తావత్' కల్పించి (assuming it to be x) ప్రశ్నలో నుద్దేశించిన వన్నియు నీయావత్తావత్తున కారోపింపవలయు. ఇటుల నిరుపక్షములకును తుల్యత్వముఁ గల్పించిన పిదప సంకలన, వ్యవకలన, గుణక, భాగాదులచే నొకపక్షమున నవ్యక్తమును, మఱియొక పక్షమున రూపమును శోధించవలయును(Eleminating the unknown quantity from one side of the equation and the known quantity from the other). తదనంతరము అవ్యక్తశేషముచే నవశిష్టరూపము నుద్ధరించిన నవ్యక్తమానము లభించును. ఆధునికగణితముననిదియే విధానము.

ఉదాహరణము:— శ్లో. కః పంచగుణితో రాశి స్త్రయోదశవిభాజితః।
యల్లబ్ధం రాశినాయుక్తం త్రింశజ్జాతంవదాశుతమ్॥

ఒకరాశిని 5 తో గుణించి, 13 తో భాగించిన లబ్ధము నారాశితోఁ జేర్చిన 30 అగును. ఆరాశిసంఖ్యను గనుఁగొనునది.

అనఁగా $x+\frac{5x}{13}=30$ అయిన, x అనునవ్యక్తరాశిసంఖ్యను గనుఁగొనుట.

అనేకవర్ణసమీకరణమున పక్షములనుండి సమవర్ణములను శోధించి, యేకవర్ణసమీకరణమున వలెఁ గ్రమముగ వర్ణమానములను గనుఁగొనవలయును. ఇందున కుదాహరణములలో నీక్రిందిపద్య మొకటి.

శ్లో. మాణిక్యాష్టక మింద్రనీలదశకం ముక్తాఫలానాంశతం
యత్తేకంఠవిభూషణే సమధనం క్రీతం త్వదర్థే మయా।
తద్రత్నత్రయమౌల్యసంయుతిమితిః త్ర్యూనం శతార్ధంప్రియే
మౌల్యం బ్రూహి పృథక్ యదీహ గణితే కల్యాసి కల్యాణినీ.

(ఈప్రశ్నము భర్త భార్యను గుఱించి చెప్పురీతిగ నున్నది.) నీకంఠభూషణమునందు 8 మాణిక్యములు, 10 ఇంద్రనీలశిలలు, 100 ముక్తాఫల

ములు నొకేవెలకుఁ దీయఁ బడినవి. ఒకమాణిక్యము, ఒకఇంద్రనీలము, ఒకముక్తికమును జేరి 47 రూప్యములయినవి. నీకు గణితమున సామర్థ్య ముండెనేని ప్రతిరత్నముయొక్క వెలను గనుఁగొనుము.

[ఇతఃపూర్వపుసంచికలో నవ్యక్తరాసులు యావత్తావత్, కాలక, నీలక, ఇత్యాదిపదములఁ బూర్వాక్షరములచేఁ దెలియఁబఱుపఁబడునని చెప్పియుంటిమి]

ఈప్రశ్నమును గణితసంకేతములతోఁ దెలిపిన నీమాదిరి యగును.

ప్రతిమాణిక్య క్రయము = యావత్తావత్ (యా)

,, ఇంద్రనీల ,, = కాలకము (కా)

,, ముక్తాఫల ,, = నీలకము (నీ)

అయిన,

యా 8 = కా 10 = నీ 100...(ఒకకల్పము)

యా 1 కా 1 నీ 1 = 47 రూప్యములు... (మఱియొకటి) ఆధునికగణిత సంకేతాక్షరములతో నివియే

$$8x = 10y = 100z$$

$$x + y + z = 47$$

అనియు నగును.

(ఈ ప్రశ్నములయందు సమీకరణసంకేతము (=) ఆధునికగణితములోనిది. ప్రాచీనులు "సమ" అనుపదమునే వ్రాయుచుండినటులఁ దెలియుచున్నది.)

<u>అవ్యక్తవర్గసమీకరణమున సూత్రము.</u>

శ్లో. అవ్యక్తవర్గాది యదావశేషం పక్షౌ తదేష్టేననిహత్య కించిత్
క్షేప్యం తయో ర్యేన పదప్రదస్స్యా దవ్యక్తపక్షస్యపదేన భూయః।
వ్యక్తస్యపక్షస్య సమక్రియైవ మవ్యక్తమానం ఖలులభ్యతే తత్
ఋణం ధనం తచ్చవిధాయసాధ్య మవ్యక్తమానం ద్వివిధం క్వచిత్స్యాత్॥

అవ్యక్తవర్గాదు లుండుపక్షము మూలప్రద మగునట్లు(in order that the side contianing the terms x^2, x may be a perfect square) ఆపక్షము నేసంఖ్యతోనైన గుణించి దానిమూలమును గనుఁగొనవలయు, వ్యక్తపక్షమునకు నీ సంస్కారములనే చేయవలయు. ఇట్లుచేసిన నవ్యక్తమానము లభించును.

ఇట్లు లభించిన యవ్యక్తమానము కొన్నిచోటుల ఋణము, ధనము, అని ద్వివిధముగ నుండును. ఇచ్చటఁ బ్రాచీనులు సాధారణముగ ధనమానము

నే(positive root) స్వీకరించు చుండిరి. ఋణమూల ముండునది కూడ వారలకుఁ దెలియదు. భాస్కరాచార్యుఁడే దీనిని గనుఁగొనెనని పాశ్చాత్యగణితజ్ఞు లొకరు వ్రాయుచున్నారు.

ఉదాహరణము. —

శ్లో. చక్రక్రౌంచాకులితసలిలే క్వాపి దృష్టంతడాగే
తోయాదూర్ధ్వం కమలకలికాగ్రం వితస్తి ప్రమాణమ్।
మందం మందం చలిత మనిలే నాహతం హ స్తయుగ్మే
తస్మి న్మగ్నం గణక గణయ క్షిప్ర మంబుప్రమాణమ్॥

ఒకతటాకమునఁ దామరసపుష్పము నీటిపై జేనెఁడు ప్రమాణమున నుండెను. గాలిచే చలితమయి మెల్లగ నది రెండుమూరల దూరమున మునిగెను. తటాకమున నీటిప్రమాణ మెంత ?

శ్లో॥ కోరాశి ర్ద్విశతీక్షుణ్ణో రాశివర్గయుతో హతః।
ద్వాభ్యాం తేనోనితో రాశివర్గవర్గోఽయుతం భవేత్।
రూపోనం వదతం రాశిం వేత్సి బీజక్రియాం యది॥

ఒకరాశిని 200 తో గుణించి, దీనిని రాశివర్గముతోఁ జేర్చిన ఫలద్విగుణమును రాశివర్గవర్గమునుండి దీసిన నయుతముకంటె నొకటితక్కువయునగును. ఆరాశిసంఖ్య యెంత?

అనఁగా నాధునిక సంకేతములో	ప్రాచీనసంకేతములో
$x^4-2x^2-400x=9999$	యావవ 1 యావ 2̇ యా 400̇ = రూ 9999
	పక్షద్వయమునకు
Adding $4x^2+1$ to both	యావ 4 రూ 1 ని జేర్చి.
$x^4+2x^2+1=4x^2+400x+10000$	యావవ 1 యావ 2 రూ 1 = యావ 4 యా 400 రూ 10000.
Extracting the root	మూలమునుకనుఁగొని,
$x^2+1=2x+100$	యావ 1 రూ 1 = యా 2 రూ 100
Removing $2x$ to this side	పక్షమునుండి యా 2 ను మార్చి,
$x^2-2x+1=100$	యావ 1 యా 2̇ రూ 1 = రూ 100
Extracting the root	మూలమునుకనుఁగొని,
$x-1=10$	యా 1 రూ 1̇ = రూ 10
$\therefore x=11$	అనఁగా యా 1 = రూ 11.

(యావ = యావద్వర్గము, యావవ=యావద్వర్గవర్గము, రూ=రూపము, యాన 2 ఋణయావద్వర్గములు రెండు, అని చదువవలయును).

కుట్టకవ్యవహారము.—

ఇచ్చట ననేకవిధకుట్టకములును వానికరణసూత్రములును విశదముగాఁ జర్చింపఁబడియున్నవి. వాని నన్నిఁటిని నిరూపించుట యనావశ్యకము. రెండు మూఁడువిధముల నుదహరించి వానియుపలబ్ధి పద్ధతిని విశదీకరించి యీవ్యాసమును ముగించువాఁడను.

శ్లో॥ కోరాశి ర్ద్విగుణో రాశివర్గైః షడ్భిః సమన్వితః।
మూలదో జాయతే బీజగణితజ్ఞ వదాశు తమ్ ॥

ఒకరాశిని ద్విగుణించి, యారాశివర్గషట్కముతోఁ జేర్చిన మొత్తము మూలప్రద (a perfect square) మగు నారాశిసంఖ్య యెంత?

అనఁగా నాధునిక సంకేతములో	ప్రాచీనసంకేతములో
$2x+6x^2=y^2$	యా 2 యావ 6 = కావ
Multiplying by 6 & adding 1 to both sides	ఇరుపక్షముల నాఱింటితో గుణించి యొకటిచేర్చిన
$36x^2+12x+1=6y^2+1$	యావ 36 యా 12 రూ 1 = కావ 6 రూ 1
Extracting the square root	మూలము
$6x+1=\sqrt{6y^2+1}$	యా 6 రూ 1 = కావ 6 రూ 1 యొక్క మూలము
Ascribing the values to y so that $6y^2+1$ is a square we get the value of x.	ఇచ్చట "కావ6రూ1" మూలప్రద మగునట్లు "కాలక" మితి సంఖ్యలను కనుఁగొనిన "యావత్" సంఖ్య తెలియును.
Now when $y=2$; $x=\frac{2}{3}$ is one of the solutions.	కాలకమితి 2 అయిన యావత్ $\frac{2}{3}$

(పూర్వమువలె "కావ" = కాలకవర్గము అని పైప్రశ్నములోఁ జదువవలయు.)

అవ్యక్తభావితముకూడ ప్రశ్నలోనుండినఁ గరణసూత్రము (భావితము= Product of two or more unknown quantities of different natures),

శ్లో. భావితం పక్షతోభీష్టాత్ త్యక్త్వా వర్ణానరూపకౌ ।
అన్యతో, భావితాంకేన తతః పక్షౌ విభజ్యచ ।
వర్ణాంకాహతిరూపైక్యం భక్త్వేష్టేనేష్టతత్ఫలే ।
ఏతాభ్యాం సంయుతావూనౌ కర్తవ్యౌ స్వేచ్ఛయాచ తౌ ।
వర్ణాంకౌ వర్ణయోర్జ్ఞానే జ్ఞాతవ్యే తే విపర్యయాత్ ॥

ఒకప్రశ్నములో భావితముండిన నాభావితము నొకపక్షమునను, రూపముతోడ వర్ణములను (The unknown quantites with the absolute term) మఱియొకపక్షమునను నూర్చవలయును. భావితాంకముచే నిరుపక్షములను భాగించవలయును. వర్ణాంకగుణనమును (The product of the coefficients of the unknown quantities) రూపముతోఁ జేర్చి, యిష్టానుసారము రెండు భాగములుగ విభజించి (Splitting it into any two factors) వీనిని వర్ణాంకములతోఁ జేర్చిన మొత్తములు వ్యత్యస్తముగా వర్ణాంకమానములగును. (ఉదాహారణముచే నీసూత్రముస్పష్టమగును)

ఉదాహరణము.

శ్లో. చతుస్త్రిగుణయో రాశ్యోః సంయుతి ర్ద్వియుతా తయోః ।
రాశిఘాతేన తుల్యాన్యా తౌ రాశీ వేత్సిచే ద్వద ॥

(అర్థము స్పష్టము)

అనఁగా $4x + 3y + 2 = xy$.

ఇచ్చట భావితము (xy) ఒక పక్షమునను వర్ణరూపాదులు మఱియొక్కపక్షమునను బ్రశ్నములోనే యున్నవి.

భావితాంకము (1) తో పక్షములను విభజించి,

$$4x + 3y + 2 = xy.$$

వర్ణాంకగుణనము $4 \times 3 = 12$, రూపముతోఁ జేర్చిన, $12+2 = 14$ అగును.

దీని నిష్టానుసారముగ విభజించిన,

2,7

వీనిని వర్ణాంకములతోఁ జేర్చిన

2+4=6,7+3=10

ఇచ్చట x వర్ణాంకముతోఁ జేర్చిన ఫలము=6

y వర్ణాంకముతోఁ జేర్చిన ఫలము = 10

వ్యత్యాసముచే x, y వర్ణములమానము 10, 6 అగును.

ఆధునికగణితమున నీయంశము మఱియొకవిధమున నిరూపింపఁబడును.

Solve for integral values $4x+3y+2=xy$.

Now $4x+3y+2=xy$

$\therefore\ 4x-xy=-2-3y.$

or $x(y-4)=2+3y$

$$\therefore x = \frac{2+3y}{y-4} = 3+\frac{14}{y-4}$$

Here $3+\frac{14}{y-4}$ must be an integer.

$\therefore y-4=\pm 14, \pm 1, \pm 2, \pm 7$

$\therefore x$ can be determined

ఈవిధమున భిన్నములు (fractional values)దుర్లభములు. ప్రాచీనపద్ధతిలో భిన్నములు కూడ సులభములు.

కుట్టకవ్యవహారమునఁ బ్రతిప్రశ్నమును బహుచమత్కారముతోఁ గల్పింపఁబడియున్నది. ఒక్కొక్కటియు నొకజాతిని దెలియఁబఱచును. చదువరులు స్వయముగ నీవిషయములఁ బరిశీలింపవచ్చును.

మనయార్యు లన్నిగణితశాస్త్రములలో బీజశాస్త్రమును బలపఱచినందున నీవిషయమై ప్రత్యేకముగ వ్రాయవలసి వచ్చినది.

తిరుపతి. కపిస్థళం - కృష్ణమాచార్యులు.

విజ్ఞానచంద్రికాగ్రంథమాల.

ఆంధ్రులపౌరుషము! ఆంధ్రులసామ్రాజ్యము!! ఆంధ్రులబుద్ధివైభవము!!

ఆంధ్రులచరిత్రము.

రెండవభాగము.

ఇందు క్రీ.శ.1100నుండి 13[illegible]0 వరకుఁగల ఆంధ్రదేశచరిత్ర వర్ణింపఁబడినది.

పురాణములు, కావ్యములు, శాసనములు, విదేశీయులవ్రాతలు, మొదలగువాని నన్నిటిని శోధించి వెలుఁగుచోడులు, నాగవంశోద్భవులైన మహారాజులు, కాకతీయచక్రవర్తులు, పల్నాటివీరులు, కమ్మవారు, రెడ్లు, వెలమలు మొదలగువారి చరిత్రలు, ఈ యుద్గ్రంథమునందు క్రోడీకరింపఁబడినవి.

రామానుజుఁడు, బసవేశ్వరుఁడు, నన్నెచోడ కవిశిఖామణి, ఖడ్గతిక్కన, కవితిక్కన, గణపతిదేవచక్రవర్తి, ప్రతాపరుద్రమహారాజు, మహారాణి రుద్రమదేవి, మొదలగువారల పవిత్రజీవితములు శ్రద్ధతో వ్రాయఁబడినవి.

ఆయాకాలములందలి సాంఘిక, రాజకీయస్థితులు చక్కఁగ వివరింపఁబడినవి. ప్రదేశములయొక్కయు, కట్టడములయొక్కయు, పటములు కలవు.

సాహసమునందును, పాండిత్యాతిశయమునందును రాష్ట్రపాలనయందును ఆంధ్రులు హిందూదేశములోని యితరదేశములవారికి తీసిపోవువారు కారని యీగ్రంథము సప్రమాణముగా సిద్ధాంతీకరించుచున్నది.

ఇట్టిగ్రంథము తెలుఁగులోఁగాని మఱియే యన్యభాషలోఁగాని యెవ్వరు రచించియుండలేదు.

విఖ్యాత లేఖకులగు శ్రీయుత చిలుకూరి వీరభద్రరావు పంతులుగారిచే రచింపఁబడినది. 400 పేజీలుగలిగి మంచికాగితములమీఁద చిన్న యక్షరములతో ముద్రింపఁబడి చక్కనిక్యాలికోబైండుచేయఁబడిన యీయమూల్యగ్రంథము మాచందాదారులకు పోస్టేజీతో రు 1-0-0 లకును, చందాదారులు కానివారలకు పోస్టేజీగాక రు 1-8-0 లకును ఇయ్యఁబడును.

విజ్ఞానచంద్రికా బుక్కుడిపో యందు సంస్కృతాంధ్రగ్రంథము లనేకములు దొరకును. వలయువారికి క్యాటలాగులు పంపఁబడును.

చిరునామా:—

ఆ. లక్ష్మీపతి, బి. ఏ. ఎం. బి. సి. ఎం.

మేనేజరు.—విజ్ఞానచంద్రిక,

చింతాద్రిపేట.—మద్రాసు.

ప్రకటన

ఆంధ్రసాహిత్య పరిషత్తు, చెన్నపురి.

ప్రతిష్ఠాపకులు:—

శ్రీపిఠాపురము రాజాగారగు శ్రీరాజారావు కుమార వేంకటమహీపతి సూర్యారావు బహద్దరుగారు.

శ్రీవేంకటగిరిరాజాగారగు మహారాజా సర్ - వెలుగోటి శ్రీరాజగోపాల కృష్ణయాచేంద్రబహద్దరుగారు, కె. సి. ఐ. ఇ., పంచహాజారీమన్సబ్దార్.

అగ్రాసనాధిపతి:—

శ్రీవేంకటగిరి రాజాగారు.

కార్యనిర్వాహక సభాధ్యక్షుడు.

మ-రా-రా-శ్రీ జయంతి రామయ్యపంతులుగారు. బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

మ-రా-రా-శ్రీ పురాణం నాగభూషణంపంతులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

,, ఆచంట లక్ష్మీపతిగారు, బి. ఏ., ఎం. బి., సి. ఎమ్.,

,, దివాన్ బహద్దర్ నెమలి పట్టాభిరామారావు పంతులుగారు బి. ఏ.,

కోశాధ్యక్షులు (ట్రష్టీలు)

స్వయం.

దివాన్ బహదూర్ కంచి కృష్ణస్వామిరావుగారు, సి. ఐ. ఇ.,

,, ఆనరబిల్ రావుబహదూర్ పిట్టి త్యాగరాయశెట్టిగారు, బి. ఏ.

దున నీవిమ.

కార్యస్థానము.

2,7 హారిస్ రోడ్డు, పుదుపేట.

చందానిర్ణయము.

పరిషదుద్దేశము:—ఆంధ్రశబ్దములకు సలక్ష్యవ్యుత్పత్తికముగ నిఘంటువు రచించుట, తెలుగుభాష కితరభాషలతోఁగల సంబంధమును దెలుపుచు భాషాతత్త్వమును నిరూపించులక్షణమును రచించుట, ఆంధ్రదేశపూర్వవృత్తాంతమును ప్రమాణపూర్వకముగా నిరూపించుట, పారిభాషికపదముల నిర్ణయించుట, నూతనగ్రంథరచనకు సాహాయ్యమొనర్చుట, భాషావిషయములఁజర్చించుటకుఁ బత్రికనొకదానినిఁ బ్రకటించుట, సమగ్రమగు పుస్తకభాండాగారము నేర్పఱచుట, ఇత్యాదివిధముల నాంధ్రభాషావాఙ్మయాభివృద్ధికై యత్నించుట, పరిషత్తుయొక్క యుద్దేశము.

1. ఉద్ధారకులకు	రు.	5000.
2. పోషకులకు	,,	1000.
3. యావజ్జీవసభ్యులకు	,,	100.
4. సాధారణసభ్యులకు సంవత్సరమునకు	,,	6.

పరిషత్సభ్యులు పత్రికకు వేఱుగాఁ జందా నియ్యనక్కఱలేదు.

సభ్యులు కాఁగోరువారు కార్యదర్శులకు వ్రాసి పరిషన్నిబంధనలఁ దెప్పించుకొనవచ్చును.

ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల.

నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఇందు చక్కని క్యాలికో బైండుగల నవలలు రెండుమాసముల కొక్కటిగా వెలువడును. ఈ నవలలు చరిత్రబోధకములును మనోహరకథాకల్పితములునై చదువరుల హృదయముల నాకర్షించుచుండును. ఈనవలలనుగూర్చియు, ప్రస్తుతకాలమున [illegible] నవలలయొక్క [illegible]మునుగూర్చియు, ననేక లోకాభిప్రాయములు నిచ్చియున్నారు. [illegible] నవలలు ప్రచురింపబడు[illegible]. ఇందు శాశ్వతచందాదారులుగా చేరువారికి [illegible] క్యాలికో బైండు [illegible] నవలలు [illegible] 100 పేజీలకు రు. 0—6—0 [illegible] [illegible] 100 పేజీలకు రు. 0—8—0 [illegible].

[illegible] వెలకు [illegible].

[illegible] చేరువారు 0—2—0 [illegible].

ఈ గ్రంథమాలయందు వెలువడిన నవలలు.

	చందాదారులకు	ఇతరులకు
1. [illegible] 231 పేజీలు	0—12—0	1—0—0
2. [illegible] 300 పేజీలు	1—0—0	1—8—0
3. [illegible] 166 పేజీలు	0—10—0	0—14—0
4. [illegible] 256 పేజీలు	1—0—0	1—5—0
5. [illegible] 320 పేజీలు	1—0—0	1—8—0
6. [illegible] 240 పేజీలు	1—0—0	1—8—0
7. [illegible] 280 పేజీలు	1—0—0	1—8—0
8. [illegible] 260 పేజీలు	1—0—0	1—5—0
9. [illegible] 247 పేజీలు	1—0—0	1—5—0
10. మనోరమ 255 పేజీలు	1—0—0	1—5—0

అనుబంధ గ్రంథములు.

1. రాధారాణి 0—4—0
2. [illegible] 0—3—0
3. [illegible] 0—2—0
4. [illegible] 0—4—0
5. దుర్గేశనందిని విమర్శనము 0—3—0
6. మాలతి
7. ప్రభావతి
8. సాధన
9. కమలాకాంతుడు
10. [illegible]
11. [illegible]
12. [illegible]
13. పరిమళ
14. అమృతపులినము
15. సీతావనవాసము
16. లలిత
17. [illegible]

వెలయువారు:—

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము
నిడదవోలు, కృష్ణాజిల్లా.